PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 27 | విజయవాడ, బుధవారం 27 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 27 August 2025 | Rs

కాశ్మీర్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు

- కొండచరియలు కూలి ఆరుగురు 'వైష్ణోదేవి' యాత్రికులు మృతి,
- దోడా జిల్లాలో క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు బలి
- రంగంలోకి దిగిన సైన్యం

7

వినాయక చవితి సందర్భంగా పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

ప్రజాశక్తి శుభాకాంక్షలు

నేడు సెలవు

బుధవారం మా కార్యాలయానికి సెలవు, కావున గురువారం పత్రిక వెలువడదు, పునర్దర్శనం శుక్రవారం

\- చీఫ్ జనరల్ మేనేజర్

వివాదం రేపిన 70 : 30 ఫార్ములా!

- రాష్ట్రానికి యూరియా కట్ చేసిన కంపెనీలు • అమ్మకాలపై డీలర్ల విముఖత

- స్థానిక నేతల నియంత్రణలోకి మార్క్‌ఫెడ్ నిల్వలు
- బహిరంగ మార్కెట్‌లో కనిపించని ఎరువు – తీవ్రమైన సమస్య
- అత్యధిక జిల్లాల్లో భారీ లోటు
- ఆందోళనలో రైతాంగం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి– అమరావతి

రైతుల యూరియా కష్టాలను పరిష్కరించాల్సిన రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో మరిన్ని సమస్యలను సృష్టిస్తోంది. సబ్సిడీ భారాన్ని తగ్గించుకునేదాంట్లో భాగంగా యూరియా కేటాయింపులను తగ్గించిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి అవసరమైన యూరియాను సాధించే బదులు, ఇక్కడికి వచ్చిన ఎరువులో అత్యధిక వంతు తానే తీసుకొని రైతులకు పంపిణీ చేయ నిశ్చయించడంతో కొత్త సమస్య ముందుకొచ్చింది. కేంద్రం నుంచి ఎపికి దిగుమతవుతున్న యూరియాలో 70 శాతం మార్క్‌ఫెడ్‌కు, తతిమ్మా 30 శాతం ప్రైవేటు డీలర్లకు అంది. ప్రభుత్వ ఈ చర్యను ఎరువుల కంపెనీలు, డీలర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా యూరియా కొరత తలెత్తిన సమయంలో సర్కార్ తన వాటా పెంచడంతో కంపెనీలు రాష్ట్రానికి యూరియాను దాదాపు బంద్ చేశాయి. తాము యూరియా వ్యాపారం చేయబోమని డీలర్లు మొరాయిస్తున్నారు. దాంతో మార్కెట్‌లో అమాంతం యూరియా కనిపించని విపత్కర పరిస్థితి నెలకొంది. ఈ పరిణామంతో యూరియా కొరత మరింత తీవ్రమై రైతుల్లో ఆందోళన అధికమైంది.

గందరగోళం

యూరియా కొరతను ఎలాగోలా మేనేజ్ చేయాలన్న హడావుడిలో ఎపి ప్రభుత్వం ఎరువుల పంపిణీపై తనకు కలిగిన అధికారాన్ని ఉపయోగించింది. అరకొరగా ఎపికి వస్తున్న యూరియాలో 70 శాతాన్ని మార్క్‌ఫెడ్‌కు స్వాధీనం చేసి, తతిమ్మా 30 శాతాన్ని ప్రైవేట్ డీలర్లకు వాటా వేసింది. రాష్ట్రంలో ఎక్కడికి రైల్వే రేక్‌లొచ్చినా మార్క్‌ఫెడ్, వ్యవసాయాధికారులు 70 శాతాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. కాగా ఎరువుల కంపెనీలు యూరియా డిమాండ్‌ను క్యాష్ చేసుకోవడం తెలిసిందే. యూరియా కావాలంటే రైతుకు అవసరం లేకపోయినా బయో ఫెర్టిలైజర్స్, నానో, ఇతర ప్రొడక్ట్స్‌ను బలవంతంగా అంటగట్టి ఆయాచిత లాభాలు పోగేసుకోవడం నేర్చాయి. డీలర్లకు అటువంటి షరతులపైనే మిగతా 7లో

ఎస్‌ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చిత్రంలో సిఎస్ కె విజయానంద్, ఎస్‌ఎల్‌బిసి ఛైర్మన్ నితీష్ రంజన్, కేంద్ర ఆర్థిక విభాగం, ఆర్‌బిఐ, నాబార్డు, సిడ్బీ, ఎగ్జిమ్ బ్యాంక్, ఇతర బ్యాంకుల ప్రతినిధులు

మహిళా దినోత్సవానికి లక్షమంది పారిశ్రామికవేత్తలు

ఎస్‌ఎల్‌బిసిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ విధానంలో భాగంగా లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సిఎం మాట్లాడారు. వచ్చే మార్చి 8వ తేదీ (మహిళా దినోత్సవం) నాటికి లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఉపాధి కోసం రాష్ట్రంలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించామని, ఇప్పటికే అమరావతిలో ఆ సంస్థ ప్రధాన కేంద్రం పనిచేయడం ప్రారంభమైందని వివరించారు. దీనికి బ్యాంకర్ల సహకారం ఉండాలని కోరారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణలకు సహకారం అందించే దిశగా ఆలోచన చేయాలని కోరారు. బ్యాంకర్ల సమావేశాలు అర్థవంతంగా ఉండాలని, రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఇప్పటికే రైతులకు రుణాలు ఇచ్చిఉండాలని, సీజన్ చివర్లో ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగమూ ఉండదని పేర్కొన్నారు. తక్కువ వడ్డీతో రుణాలు, తక్కువ మొత్తంతో అప్పులు తీర్చేలా వెసులుబాటు కలిగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా చేపడుతున్నామని, పెద్దఎత్తున లాజిస్టిక్స్ ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, రవాణా సౌకర్యాలకు సంబంధించి భారీ ప్రాజెక్టులు చేపట్ట బోతున్నామని పేర్కొన్నారు. దుగరాజపట్నం పోర్టు కూడా రాబోతోందన్నారు. లాజిస్టిక్ వ్యయం సింగిల్ డిజిట్‌కు తగ్గేలా సదుపాయాలు రావాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల కల్పనలో పిపిపి పద్ధతిలో పెద్దఎత్తున ప్రాజెక్టులు చేపట్టబోతున్నామని, అవసరమైతే వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఇస్తామని చెప్పారు. దీనికి బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

రాష్ట్ర రాజధాని అమరావతిలో బ్యాంకులు తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలని, అన్నీ కలిసి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. క్వాంటం వ్యాలీ సేవలనూ వినియోగించుకోవాలన్నారు. ఆర్థిక లావాదేవీలకు భద్రత కీలకంగా మిగతా 7లో

నేటి నుంచి మరింతగా ట్రంప్ బాదుడు

- అమలులోకి అదనపు సుంకాలు
- 50 శాతానికి చేరనున్న వడ్డింపు
- అదుపు చేయడంలో మోడీ సర్కారు విఫలం

న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన 25శాతం అదనపు సుంకాలు ఇప్పటికే అమలులో ఉండగా, తాజాగా మరో 25శాతం బాదుడు అమలులోకి రానుంది. దీంతో భారత్‌పై భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు 50శాతానికి చేరనున్నాయి. ఈ మేరకు అమెరికా నుండి భారత్‌కు నోటీసులు అందాయి. అమెరికా కాలమానం ప్రకారం ఆగస్టు 27వ తేదీ ప్రారంభమయ్యే అర్థరాత్రి 12.01 గంటల (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 9.30 – 10 గంటల ప్రాంతంలో) నుండి ఈ అదనపు సుంకాలను వసూలు చేయనున్నట్లు ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఆ సమయం నుండి అమెరికా లోకి ప్రవేశించే భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు విధించనున్నట్లు యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సిబిపి) ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో వెల్లడించింది. దీంతో ట్రంప్ దూకుడు చర్యలను అడ్డుకోవడంలో మోడీ సర్కారు విఫలమైందన్న అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది. ట్రంప్ తొలుత విధించిన 25 శాతం సుంకాలే భారీగా ఉండగా.. మరో 25 శాతం పెంచడంతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధిక సుంకాలతో టెక్స్‌టైల్స్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, తోలు వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. అధిక సుంకాల నుంచి ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం వంటి రంగాలు మినహాయించబడ్డాయి. అధిక టారిఫ్‌ల వల్ల జిడిపిపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఇది ఉద్యోగాల కల్పనను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని.. ముఖ్యంగా ఎగుమతి హబ్‌లలోఉద్యోగ రేట్ మిగతా 7లో

రంగం	సుంకం రేటు (%)
దుస్తులు	63.9
రత్నాలు, ఆభరణాలు	52.1
ఆర్గానిక్ రసాయనాలు	54.0
కార్పెట్లు	52.9
తోలు, పాదరక్షలు	50.0
రొయ్యలు	60
స్టీల్, అల్యూమినియం	51.7
మెషనరీ	51.3
ఫర్నీచర్	52.3

వృత్తిదారుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

- విశాల ఐక్యతే సమస్యలకు పరిష్కార మార్గం
- వృత్తిదారుల సంక్షేమ చట్టం చేయాలి
- ఎపి గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర మహాసభలో వి శ్రీనివాసరావు

5

ఎపి గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

బార్లకు దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రాష్ట్రంలో బార్ లైసెన్సుల దరఖాస్తుల స్వీకరణకు గడువును ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ పొడిగించినట్లు ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు. తొలుత ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ గడువు నిర్ణయించగా, వినాయక చవితి, బ్యాంకు సెలవుల దృష్ట్యా గడువును పొడిగించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బార్‌ల కేటాయింపునకు లాటరీని ఈ నెల 30వ తేదీ ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నిరంతర వర్షాలు, వరదల కారణంగా దరఖాస్తుల సమర్పణలో ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని గడవును పెంచాలని విజ్ఞప్తులు రావడంతో షెడ్యూల్‌ను సవరించినట్లు తెలిపారు. పొడిగించిన గడువును విస్తృతంగా ప్రచారం చేసి బార్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు.

ఉత్తరాంధ్రలో ఏకధాటిగా భారీ వర్షాలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- అల్పపీడనం మరింత బలపడే అవకాశం

7

ప్రకాశం బ్యారేజికి తగ్గిన వరద

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలకు వరద ప్రవాహం మంగళవారం మరింత తగ్గింది. ప్రకాశం బ్యారేజికి ఎగువ నుంచి 1.45 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి దిగువకు 2.57 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు 1.60 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 1.28 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 1.15 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి వచ్చే ప్రవాహంతో పాటు ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి వచ్చే వరదనీటితో కలిపి ప్రకాశం బ్యారేజికి 1.45 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది.

విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి

- అనంతపురంలో ఒకరు.. శ్రీసత్యసాయి జిల్లాలో మరొకరు

ప్రజాశక్తి- తనకల్లు,పుట్లూరు

ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో విద్యుదాఘాతంతో ఇద్దరు మరణించారు. వినాయక మండపం పనులు చేస్తుండగా అనంతపురం జిల్లాలో ఒకరు, విద్యుత్తు తీగలు మరమ్మతులు చేస్తుండగా శ్రీ సత్యసాయి జిల్లాలో మరొకరు మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... అనంతపురం జిల్లా పుట్లూరు మండలం పరిధిలో కోమటికుంట్ల గ్రామానికి చెందిన పసుపులేటి రాజేష్ (18) గ్రామంలోని వినాయక మండపానికి డెకరేషన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఆయనను హుటాహుటిన తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు పరీక్షించిన వైద్యులు ధ్రువీకరించారు. తాడిపత్రిలోని ఓ ప్రయివేటు కళాశాలలో రాజేష్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండల కేంద్రం ఎస్‌సి కాలనీకి చెందిన చందు (31) విద్యుత్ శాఖలో దినసరి కార్మికుడిగా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం ఉస్తిలిపల్లి గ్రామంలో 11కెవి విద్యుత్ తీగల మరమ్మతుల నిమిత్తం స్తంభం ఎక్కారు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా కావడంతో స్తంభంపైనే మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు, వికలాంగురాలైన తల్లి ఉన్నారు. మృతుని కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున రూ.ఐదు లక్షల పరిహారం ఇస్తామని ఎడి ఓబులేసు, ఎఇ శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టిసిలో ఉద్యోగోన్నతులకు గ్రీన్ సిగ్నల్

- కార్మిక సంఘాలు హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు మంగళవారం ఉద్యోగుల ఉద్యోగోన్నతుల ఫైలుపై సిఎం చంద్రబాబు సంతకం చేశారు. ఆర్‌టిసిలో ఉద్యోగోన్నతుల వల్ల సుమారు 3 వేల మందికి లబ్ధి చేకూరుతుందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఈ ఉద్యోగోన్నతులు అసిస్టెంట్ మెకానిక్‌లు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ ఉద్యోగుల నుంచి అసిస్టెంట్ మేనేజరు వరకు ఉండనున్నాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్‌ఎంయు), ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు), ఎపిపిటిడి కార్మిక పరిషత్ వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశాయి.

సిఐడి మాజీ చీఫ్ సునీల్ కుమార్ సస్పెన్షన్ గడువు పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐడి మాజీ చీఫ్ సునీల్‌కుమార్ సస్పెన్షన్ గడువును ప్రభుత్వం 2026 ఫిబ్రవరి 24 వరకు పెంచింది. ఈ మేరకు మంగళవారం జిఓ ఆర్‌టి నెంబరు 1569ను విడుదల చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారనే అభియోగాలు నిరూపణ కావడంతో ఆయనను ప్రభుత్వం ఇప్పటికే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. గతంలో ఆయనపై విధించిన సస్పెన్షన్ గడువు రెండు రోజుల్లో ముగియనుండటంతో రివ్యూ కమిటీ సమీక్ష చేసింది. అలాగే అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంపై ఎసిబి విచారణ కొనసాగుతోంది. మరోవైపు శాసనసభ డిప్యూటీ స్పీకరు రఘురామ కృష్ణరాజును వేధించిన కేసులోనూ పోలీసుల దర్యాప్తు కీలక దశలో ఉన్న నేపథ్యంలో సస్పెన్షన్‌ను ఎత్తివేస్తే సాక్ష్యాధారాలు, దర్యాప్తును ప్రభావం చేస్తారని రివ్యూ కమిటీ నివేదించింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని డిజిపిని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.

బిడ్డ కోసమే ఆ అమ్మ ఆరాటం!

జీవన పోరాటంలో అమాయకపు చిరునవ్వు కూడా ఒక ఆశాకిరణమే!
బందరు రోడ్డులో తన బిడ్డను చూసుకుంటూ వినాయక పూజా సామగ్రిని అమ్ముకుంటున్న పేద మహిళ.

బయలెల్లినాడే మట్టి గణేశుడు

విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో తయారు చేసిన మట్టి గణేశుని ప్రతిమను చూపుతున్న విద్యార్థిని

- టివి రమణ

జిందాల్‌కే ఐరన్ ఓర్

- ప్రభుత్వరంగ సంస్థలకు మోకాలడ్డు!
- గత అనుభవం నుంచి పాఠం నేర్చుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సరిహద్దులోని ఐరన్‌ఓర్ మరోమారు ప్రయివేటుకు అప్పజెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపింది. జెఎస్‌డబ్ల్యు సంస్థకు చెందిన సౌత్ వెస్ట్ మైనింగు సంస్థకు 3,317.50 ఎకరాల విస్తీర్ణంలోని అటవీ భూమిలో ఐరన్ ఓర్ ఖనిజాన్వేషణకు అనుమతులిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంస్థ జిందాల్‌కు సంబంధించినది. గత అనుభవం నుంచి ప్రభుత్వం పాఠం నేర్చుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎపిఎండిసికి ఈ ప్రాంతంలో ఇది వరకే అనుమతులిచ్చినప్పటికీ అనేక అడ్డంకులు కల్పిస్తూ కట్టడి చేస్తూ వచ్చారన్న విమర్శలు ఉన్నాయి. కంపోజిట్ లైసెన్సు గడువు ముగిసిన సమయంలో ఇక తవ్వకాలు చేపట్టలేమని ఆ సంస్థ దరఖాస్తు పెట్టుకోవడంతో లైసెన్సును ఇ-యాక్షన్‌లో ప్రయివేటు సంస్థ అయిన సౌత్ వెస్ట్ మైనింగ్ సంస్థకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ సంస్థ తవ్వకాలు జరిపి ఖనిజాలు గుర్తించేందుకు వీలుగా కంపోజిట్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. ఈ సంస్థ ఖనిజ అన్వేషణలో గుర్తించిన ప్రాంతాల్లో తవ్వకాలకు తర్వాత అనుమతులు ఇవ్వనుంది. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో జెఎస్‌డబ్ల్యు సంస్థ ముందుకొచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ సంస్థ వెనక్కి వెలుతున్న ప్రచారం జరిగింది. టిడిపి ముఖ్య నేతలు మాత్రం తప్పకుండా ఇక్కడే ఏర్పాటవుతుందని మహానాడులోనూ ప్రకటించారు. ఆ సంస్థకు సంబంధించిన కంపెనీకే ఇప్పుడు ఐరన్ ఓర్ లీజ్‌ను ప్రభుత్వం ఇచ్చింది.

మూడు ప్రభుత్వరంగ సంస్థలను కాదని...

ఇనుప ఖనిజ తవ్వకాలు, ముడి ఇనుము తయారు చేయడానికి ముందుకొచ్చిన ప్రభుత్వరంగ సంస్థలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తూ వచ్చిందన్న విమర్శలు ఉన్నాయి. అనంతపురం జిల్లా నేమకల్లు ప్రాంతంలో ఉక్కు గుళ్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు మూడు ప్రభుత్వరంగ సంస్థలు ముందుకొచ్చాయి. ఇందులో తవ్వకాలు జరిపేందుకు ఎపిఎండిసి ఉండగా, ఉక్కుగుళ్ల తయారీ కోసమని కుదురేముఖ్ సంస్థ, ఇందులో తయారైన ఉక్కుగుళ్లను రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ ఉక్కు)కు సగమిచ్చే విధంగా మూడు సంస్థల మధ్య 2012 జూన్‌లో త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఆ తర్వాత కుదురేముఖ్ ఇక్కడికి వచ్చి నేమకల్లులో 2012లోనే శంకుస్థాపన చేసింది. ఆ సంస్థకు ఇనుప ఖనిజం కేటాయింపుల్లో తీరని జాప్యం జరుగుతూ వచ్చింది. ఆ త్రైపాక్షిక ఒప్పందం ఏమైందనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు.

ప్రయివేటుకిస్తే లూటీయే?

ప్రయివేటు సంస్థలకు ఇస్తే ఏ రకంగా లూటీ జరుగుతుందన్నది చెప్పడానికి చక్కటి ఉదాహరణ ఓబుళాపురం ఇనుప ఖనిజమే. ఇక్కడ 2007 నుంచి 2009 మధ్యలో 29 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఇతర దేశాలకు తరలిపోయింది. సుమారు రూ.10 వేల కోట్లకుపైగా ప్రజాధనం ఒకరికి చేరిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇంత జరిగినా ప్రభుత్వం తిరిగి ప్రయివేటు సంస్థలకే ఇనుప ఖనిజాన్ని అప్పగించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు రాష్ట్ర స్థాయి కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీకి ఛైర్మన్‌గా విద్యాశాఖ మంత్రి, వైస్ ఛైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, కన్వీనర్‌గా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, సభ్యులుగా ఎపి ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్, ఆర్‌ఐఇ మైసూర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లి గాంధీని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీ రాష్ట్ర అవార్డులు-2025 కోసం జిల్లా విద్యాశాఖాధికారులు పంపిన జాబితాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి జాబితాను రూపొందిస్తుందన్నారు. కేటగిరీల వారీ అవార్డుల సంఖ్యను బట్టి ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తుందని పేర్కొన్నారు.

అవార్డు గ్రహీతల ఎంపికకు కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సాహిత్య అవార్డుల గ్రహీతలను ఎంపిక చేసేందుకు కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు యువజన, పర్యాటక, సాంస్కృతికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 29న గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఎంపిక చేసిన అవార్డు గ్రహీతలకు ఈ కార్యక్రమంలో రూ.25 వేల నగదు, జ్ఞాపిక, శాలువాను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అవార్డు గ్రహీతలను ఎంపిక చేసేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎపి స్టేట్ క్రియేటివిటి, కల్చర్ కమిషన్ ఛైర్మన్ పి తేజస్వి సభ్యులుగా, సిఇఒ ఆర్ మల్లిఖార్జునరావును కమిటీ కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

స్కూలుకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటి ఐరన్ దిమ్మలపై నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

స్కూలుకు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే!

ప్రజాశక్తి- ఎస్.కోట (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం మూలబొడ్డవర పంచాయతీ శివారు గ్రామాలైన గాదిలోవ వద్ద వాగు నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఆ వాగు దాటాల్సి వస్తోంది. ప్రమాదమైనప్పటికీ తప్పని పరిస్థితుల్లో వాగుపై వేసిన ఇనుప రాడ్డులపై భయం భయంగా అడుగులు వేస్తూ వాగు దాటి పాఠశాలకు వెళ్తున్నారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల ముందు నాయకులు హామీ ఇవ్వడం, గద్దెనెక్కాక విస్మరించడం షరామామూలైంది. దీంతో, గిరిజనులకు అవస్థలు తప్పలేదు. పిల్లలు స్కూలుకు వెళ్లేందుకు వీలుగా వాగుపై తాడు సహాయాన్ని ఏర్పాటు చేయాలని, వర్షాల నేపథ్యంలో మారుమూల ప్రాంతాల పిల్లలకు సెలవు ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జె.గౌరీష్ కోరారు.

అధికారులకు వినతిపత్రాన్ని అందిస్తున్న అంగన్వాడీ నాయకులు

అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లింపునకు మార్గదర్శకాలు

- ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లించేందుకు ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో కార్మికశాఖ సహకారంతో మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గుంటూరులోని ఐసిడిఎస్ డైరెక్టరేట్ కార్యాలయంలో మూడు అంగన్వాడీ యూనియన్లతో సంయుక్త సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు అమలు చేస్తున్న పోషణ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేసేనవి, బాల సంజీవని యాప్‌లో చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇన్, అవుట్ ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేసినట్లు చెప్పారు. నెలరోజుల్లో 5 జిబి డేటాతో కొత్త ఫోన్లను ఇస్తామని హామీ ఇచ్చారు. హెల్పర్స్ ప్రమోషన్లకు మార్గదర్శకాలు రూపొందించి వారం రోజుల్లో విడుదల చేస్తామన్నారు. వేసవి సెలవులు నెలరోజులు ఇవ్వడానికి అంగీకరించారు. ఇండక్షన్ స్టవ్‌కు విద్యుత్ ఛార్జీ నెలకు రూ.500 చెల్లించేందుకు, 1,810 మినీ వర్కర్స్‌కు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి అప్‌గ్రేడ్ చేయాలని, ఇతర పలు డిమాండ్లను ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, నాయకులు సుప్రజ, చంద్రావతి, శిబ, రమాదేవి, శ్రీదేవి, ఎవిఎన్ కుమారి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) నాయకులు జె లలితమ్మ, శారమ్మ, ప్రభావతి, ఎపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) నాయకులు ఆర్ జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎగసి పడుతున్న అలలు

ఉప్పాడలో సముద్రం అల్లకల్లోలం

- కెరటాలకు బీచ్ రోడ్డు ధ్వంసం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో సముద్రంలో కెరటాలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. ఉప్పాడ శివారు రంగంపేట సమీపంలో బీచ్ రోడ్డుపైకి కెరటాలు దూసుకొస్తున్నాయి.

రాకాసి అలలు రోడ్డుపైకి ఎగసిపడటంతో అటుగా వెళ్లే వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. అలల తాకిడికి బీచ్‌రోడ్డు ధ్వంసమైంది. రంగంపేట, పల్లిపేట మత్స్యకార కాలనీలోకి సముద్రపు నీరు చేరుకుంటుంది. అలలు మరింత ఉధృతమైతే గ్రామంలోకి పూర్తిగా సముద్రపు నీరు వచ్చే ప్రమాదం ఉందని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. గత అల్పపీడనం సమయంలో తాత్కాలికంగా అధికారులు నీటి మళ్లింపు చర్యలు చేపట్టి చేతులు దులిపేసుకున్నారని, ప్రస్తుతం మళ్లీ గ్రామంలోకి సముద్రపు నీరు వస్తుందని తెలిపారు.

ఇకపై కాస్మోటిక్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లోని విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలకు బదులు కిట్లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నగదు చెల్లింపునకు బదులు కాస్మోటిక్ కిట్లు ప్రతి రెండు నెలలకు ఒక పర్యాయం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కిట్లలో హెయిర్ ఆయిల్, టూత్ పేస్ట్, పౌడర్, షాంపు, దుస్తుల సబ్బులు, శానిటరీ న్యాప్‌కిన్లు ఉంటాయన్నారు. సౌందర్య సాధనాల సేకరణకు ఆన్‌లైన్ టెండరింగ్ ప్రక్రియ ప్రభుత్వ ఇ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ ద్వారా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు.

శ్రీచైతన్య కాలేజ్ హాస్టల్లో దారుణం

- విద్యార్థికి ఇస్త్రీ పెట్టెతో వాతలు పెట్టిన సహ విద్యార్థులు
- డిఇఒ, డిఐ పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని శ్రీచైతన్య కాలేజ్ హాస్టల్‌లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. పదోతరగతి విద్యార్థిపై మరో ఇద్దరు విద్యార్థులు ఐరన్ బాక్స్‌తో కాల్చి వాతలు పెట్టారు. పది రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థిని చిత్రహింసలు పెట్టిన హాస్టల్ గదిని డిఇఒ వాసుదేవరావు, డిఐ దిలీప్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. సంఘటనపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు. అనంతరం మీడియాతో డిఇఒ మాట్లాడుతూ... అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి గుర్రం విన్సెంట్ ప్రసాద్ రాజమహేంద్రవరంలోని శ్రీచైతన్య కాలేజీలో పదవ తరగతి చదువుతున్నారు. హాస్టల్లో ఉన్న ఒక సిసి కెమెరాను ఇద్దరు విద్యార్థులు తీసివేయడాన్ని గమనించిన ప్రసాద్ ఈ విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పారు. దీంతో ఆగ్రహించిన ఆ ఇద్దరు విద్యార్థులు ప్రసాద్‌పై పాశవికంగా ప్రవర్తించారు. ఐరన్ బాక్స్‌తో పొట్ట భాగం, చేతులపై వాతలు పెట్టారు. చంపేస్తామని బెదిరించడంతో ఈ విషయాన్ని ప్రసాద్ ఎవ్వరికీ చెప్పలేదు. వేడీ నీళ్లు మీదపడ్డాయని యాజమాన్యానికి చెప్పడంతో వారు అయింట్‌మెంట్ ఇచ్చారు. మూడు రోజుల క్రితం విద్యార్థి తల్లిదండ్రులు హాస్టల్‌కు వచ్చారు. కుమారుడి కడుపుపై వాతలు తేలి పుండ్లు పడి ఉండడాన్ని గమనించారు. తల్లిదండ్రులు గట్టిగా నిలదీయడంతో జరిగిన విషయాన్ని చెప్పారు. ప్రస్తుతం రాజోలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఎపిడిసికి నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి డ్రోన్ కార్పొరేషన్‌కు డైరెక్టర్ల బోర్డును పునరుద్ధరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మౌలిక సదుపాయాలు, పెట్టుబడులశాఖ కార్యదర్శి యువరాజ్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మౌలిక సదుపాయాలు, పెట్టుబడులశాఖ కార్యదర్శి, ఆ శాఖ అదనపు/సంయుక్త కార్యదర్శి, ఆర్థిక శాఖ అదనపు/సంయుక్త కార్యదర్శి, హోంశాఖ అదనపు/సంయుక్త కార్యదర్శి, ఎపి డ్రోన్ కార్పొరేషన్ సిఇఒ, ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్లతో బోర్డును పునరుద్ధరిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎలాంటి విఘ్నాలు లేకుండా కార్యక్రమాలు

- గవర్నరు, సిఎం ప్రభృతుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కుటుంబ ప్రగతికి, లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా కార్యక్రమాలు జరగాలని గవర్నరు అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మాజీ సిఎం వైఎస్ జగన్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. వినాయకచవితి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ, సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ కళాశాలలకు భవనాలు నిర్మించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో భవనాలు లేకుండా , శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఇంటర్‌మీడియట్ విద్యా కమిషనరు కృతికశుక్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలకు త్వరిత గతిన భవనాలు నిర్మించాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లా ఎర్నగూడెం జూనియర్ కాలేజీ మూడు రూములు ఉన్న రేకుల షెడ్డులో నడుస్తోందని కమిషనరు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా షెడ్లు సరిపోక చెట్ల కింద క్లాసులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ వివరించారు. ఏలూరు జిల్లా నారాయణపురం జూనియర్ కాలేజీ శిథిలావస్థ స్థితిలో ఉందని వెంటనే భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ చేయాలని, ఎమ్మెల్సీల కమిటీ సిఫారసు మేరకు ఇచ్చిన జీఓ ప్రకారం 12 నెలల జీతాలు చెల్లించాలని, కాంట్రాక్టు అధ్యాపకులకు స్పౌస్, మ్యూచువల్, రిక్వెస్ట్ బదిలీలకు అవకాశం ఇవ్వాలని ఆయన కమిషనరును కోరారు. గత సంవత్సరంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై ఉభయ గోదావరి జిల్లాలో ఎన్నికల కోడ్ కారణంగా అవార్డు తీసుకోని వారికి ఈ ఏడాది సెప్టెంబరు5 టీచర్స్‌డే సందర్భంగా కొత్తగా ఇచ్చే అవార్డుతో కలిపి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ అర్చనా మజుందార్

బాధిత మహిళలకు అండగా ఉండాలి

- జాతీయ మహిళా కమిషన్ సభ్యులు అర్చనా మజుందార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వివిధ రకాల సమస్యలతో సతమతమయ్యే బాధిత మహిళలకు అధికార యంత్రాంగం అండగా నిలవాలని, తగిన విధంగా తోడ్పాటు అందించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్ పేర్కొన్నారు. వారు అందించే వినతులు, పోలీసు కేసుల విషయంలో చొరవ చూపాలని, పరిపాలనాపరమైన, న్యాయపరమైన సేవలను స్నేహపూర్వక వాతావరణంలో అందించాలని సూచించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో భరణం వచ్చేలా, స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 'జన సునవాయి' పేరుతో విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధిత మహిళలు అందించిన పలు ఫిర్యాదులను ఆమె పరిశీలించి, పై విధంగా స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, సభ్యులు జయశ్రీ, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, సిపి శంఖబ్రత బాగ్చీ, జెసి మయూర్ అశోక్ పాల్గొన్నారు. తొలుత బాధితుల సమస్యలను అర్చనా మజుందార్ విన్నారు. కేసు పూర్వాపరాలను, తాజా స్థితి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మహిళలు 54 వినతులను ఆమెకు అందజేశారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు కృషి

- మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు అధికారులు కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో ఉన్నతాధికారులతో వివిధ అంశాలపై మంగళవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సృజనాత్మకత, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణల ఆధారంగా ప్రజారోగ్యాన్ని కొత్తపుంతలు తొక్కించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, సామాన్యులు పలు సమస్యలను దృష్టికి తెచ్చినప్పుడు వాటిని అధికారులు పరిశీలించి తగు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ విషయంలో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యారోగ్యశాఖలో చేపట్టిన సాధారణ బదిలీల తీరు, ఫలితాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 7,200కు పైగా వైద్యులు, పాలనా సిబ్బందిని బదిలీ చేయగా, వారిలో నిర్ణీత గడువులో 99 శాతం బదిలీ అయిన ప్రాంతాల్లో బాధ్యతలు స్వీకరించినట్లు మంత్రికి అధికారులు వివరించారు. వివిధ విభాగాల వారీ అవసరమైన ఖాళీలను ప్రణాళికా బద్ధంగా భర్తీ చేయాలని ఆదేశించారు. ఆయుష్, మందుల నియంత్రణ, ఆహార పదార్థాల కల్తీ నిరోధక విభాగాల్లో భారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంలో జిల్లాల్లో అధికారులు స్పందించిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను ఆస్పత్రుల్లో ప్రవేశపెడితే రిపోర్టులు వెంటనే రోగులకు పంపేందుకు మార్గం సులవవుతుందని తెలిపారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, 10 విభాగాల అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సి జాబితాలో బేడ బుడగ జంగాలను చేర్చాలి

- కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బేడ బుడగ జంగం వారు 1956 నుంచే షెడ్యూల్డ్ కులం జాబితాలో ఉన్నారని, వారిని గెజిట్‌లో తొలగించడం అన్యాయమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి పేర్కొన్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వనం నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాల్యాద్రి మాట్లాడుతూ.. బేడ బుడగ జంగం వారిని గెజిట్‌లో చేర్చేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, వైసిపి అధినేత జగన్ కేంద్రంలోని బిజెపిపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో ఎపి ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, జాంబవసేవా కమిటీ అధ్యక్షులు మట్టా వరప్రసాద్, దళిత నాయకులు గద్దల ఆదాం, చిట్టిబాబు, ప్రభాత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం-బనకచర్లతో రాయలసీమకు ప్రయోజనం లేదు

- ముఖ్యమంత్రికి ఆలోచనాపరుల వేదిక లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా నదీ జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న ప్రాజెక్టుల స్థితిగతులపై సిఎం చంద్రబాబుకు ఆలోచనాపరుల వేదిక మంగళవారం లేఖ రాసింది. లేఖలోని వివరాలను విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో వేదిక నాయకులు ఎబి వెంకటేశ్వరరావు.. మీడియాకు వివరించారు. పోలవరం-బనకచర్ల ఎత్తిపోతల పథకం, గత ప్రభుత్వం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల కరువు పీడిత రాయలసీమకు ఎటువంటి ప్రయోజనం లేదని, ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేవలం రిజర్వాయర్స్‌లో నీటిని నింపడం ద్వారా ప్రయోజనం ఉండదని, ఆయా ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరా వరకు నీటిని అందించినప్పుడే పూర్తి స్థాయిలో ప్రయోజనం కలుగుతుందని వ్యాఖ్యానించారు. రాయలసీమ ప్రాంతంలోని ప్రాజెక్టులకు రూ.10.15 వేల కోట్లు ఖర్చు చేస్తే 10 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని, 10 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని, వేల కోట్ల సంపద ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అక్కినేని భవానీ ప్రసాద్, టి లక్ష్మీనారాయణ, జొన్నలగడ్డ రామారావు తదితరులు పాల్గొన్నారు.

బలమైన శక్తిగా నావికాదళం

తూర్పు తీరం నుంచి ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి జలప్రవేశం

- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

బలమైన శక్తిగా నావికాదళం రూపుదిద్దుకుందని, అరేబియా సముద్రం నుంచి మధ్యప్రాచ్యం, తూర్పు ఆఫ్రికా సముద్ర తీరం వరకూ నావికాదళ కార్యకలాపాలు జరుగుతున్నాయని దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడుతూ నావికాదళం ముందుకెళ్తోందన్నారు. మన ఆర్థిక అభివృద్ధిని సైతం ప్రత్యక్షంగా ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇంధన అవసరాలు, చమురు, సహజ వాయువు భద్రతను నిత్యం పర్యవేక్షిస్తుందని వివరించారు. బహుళ ప్రయోజనాలతో కూడిన స్టెల్త్ ఫ్రిగేట్లు ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి నౌకలను విశాఖ తూర్పు నావికాదళం వేదికగా మంగళవారం ఆయన జాతికి అంకితం చేశారు. వాటి జలప్రవేశం సందర్భంగా విశాఖలోని ఐఎన్ఎస్ సర్కార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... ఈ నౌకలు ప్రభుత్వ స్వావలంబన సంకల్పానికి ఉదాహరణలని కొనియాడారు. భవిష్యత్ దృక్పథంలో సాయుధ దళాలను బలోపేతం చేస్తున్నామన్నారు. దేశంలో పెరుగుతున్న నౌకా నిర్మాణ పరాక్రమానికి, స్వావలంబన వైపు దాని పయనానికి నిదర్శనంగా ప్రాజెక్ట్ 17ఎ కింద పై రెండు నౌకలూ సిద్ధమయ్యాయని తెలిపారు. ఉదయగిరి నౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్, హిమగిరిని కలకత్తాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్ నిర్మించాయని తెలిపారు. దేశీయంగా నిర్మించిన ఈ రెండు ఉపరితల పోరాట నౌకలను ఒకేసారి ప్రవేశపెట్టడం ఇదే మొదటిశారని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌకలు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం, సముద్ర ప్రయోజనాలను కాపాడటమే కాకుండా మానవతా సహాయం కోసమూ తోడ్పడతాయన్నారు. పైరసీ, స్మగ్లింగ్, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడడం, సముద్ర ఉగ్రవాదాన్ని అరికట్టడంలో ఈ నౌకలు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తాయని చెప్పారు. భారతదేశం తన సముద్ర సరిహద్దులను రక్షించుకోగల పూర్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా వెంటనే స్పందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి మాట్లాడుతూ.. 75 శాతం కంటే ఎక్కువ స్వదేశీ పరిజ్ఞానంతో హిమగిరి, ఉదయగిరి రూపుదిద్దుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో తూర్పు నావికాదళ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్, నేవీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకలో రాజ్‌నాథ్‌సింగ్ తదితరులు

తిరుమలదేవికి లోకేష్ అభినందనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన మాదాబత్తుల తిరుమలదేవికి ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. బెస్ట్ టీచర్‌గా జాతీయ అవార్డు రావడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం పండిట్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీదేవి 'కమ్ టు లెర్న్ - గో టు సర్వ్ ది నేషన్' నినాదంతో వినూత్న బోధనా పద్ధతిలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు ఉపాధ్యాయ లోకానికి స్ఫూర్తిగా నిలుస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

దస్తగిరిని బెదిరించిన కేసులో విచారణ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరిని 2023 నవంబర్ 28న కడప జైలులో బెదిరించిన ఘటనపై ప్రభుత్వం నియమించిన కమిటీ విచారణ ప్రారంభించింది. మెడికల్ క్యాంపుల పేరుతో ఖైదీలను బెదిరించిన ఘటనలకు బాధ్యులైన వారిపై విచారణకు కమిటీని నియమిస్తూ ప్రభుత్వం జిఒ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కర్నూలు ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కడప జిల్లా వైద్య అధికారి నాగరాజు, ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, విజయవాడ జైలు అధికారి ఇర్ఫాన్ సభ్యులుగా ఉన్న కమిటీ మంగళవారం ఉదయం కడప జైలుకు చేరుకుని విచారణ చేపట్టింది. దస్తగిరిని బెదిరించిన సమయంలో ఆ బ్యారక్‌లో సిబ్బందిగా ఉన్న జైలు వార్డర్లు, జైలు అధికారులను పిలిపించి విచారించారు.

అప్పటి జైలు సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఐఎన్ఎస్ ప్రకాష్‌ను కూడా ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో నిందితుడుగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి జైల్లో వైద్య శిబిరం పేరిట వెళ్లి దస్తగిరిని ప్రలోభ పెట్టి బెదిరించినట్లు రిమ్స్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. వివేకా కేసులో తమకు అనుకూలంగా సాక్ష్యం చెబితే రూ.20 కోట్లు ఇస్తానని, మాట వినకపోతే బయటకు వచ్చిన తర్వాత చంపేస్తానని చైతన్యరెడ్డి బెదిరించినట్లు కేసు నమోదైంది. ఈ ఘటనపైన లోతుగా విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విచారణ జరిగింది. నాలుగైదు రోజులపాటు విచారణ కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కడప సెంట్రల్ జైలు పూర్వ అధికారులు ప్రకాష్, జవహర్ బాబు, డాక్టర్ పుష్పలతలపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆదివాసీలు

హైడ్రో ప్రాజెక్టును రద్దు చేయాల్సిందే

- తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆదివాసీలు

ప్రజాశక్తి- హుకుంపేట (అల్లూరి జిల్లా)

తమ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ ప్రజలు తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. ప్రాజెక్టు కోసం ఈ నెల 28న జరిగే గ్రామ సభకు రావాలంటూ తహశీల్దార్ కార్యాలయం నుంచి ఇచ్చిన నోటీసులను వ్యతిరేకిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ముందుగా తమ సమస్యలు విన్నవించేందుకు ఆదివాసీలు తరలివచ్చారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు మాట్లాడుతూ పంచాయతీలోని 14 గ్రామాల ప్రజలకు నోటీసులు ఇచ్చారన్నారు. ప్రజల అభిప్రాయాన్ని కాదని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు పూనుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని, గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సర్వే దిమ్మలను తొలగిస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టు కోసం గ్రామాలను ఖాళీ చేయాలనడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు డూరు కృష్ణమూర్తి, బూర్జ ఎంపిటిసి సభ్యులు మజ్జి హరి పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

రెండు, మూడు రోజుల్లో ఐఎఎస్, ఐపిఎస్‌ల బదిలీలు !

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రెండు, మూడు రోజుల్లో భారీగా ఐఎఎస్, ఐపిఎస్‌ల బదిలీలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ నడుస్తోంది. రెండు, మూడు దఫాలుగా పెద్దయెత్తున ఐఎఎస్, ఐపిఎస్‌ల బదిలీలు జరుగుతాయని ప్రచారం జరిగినప్పటికీ ఆచరణలో ఏదో ఒక కారణంతో ఆ ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా జరగనున్న బదిలీలు భారీగా ఉండొచ్చని తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైనా బ్యూరోక్రసీలో పాలకవర్గం పట్టు సాధించకపోవడంతో పాటు పలు కీలక స్థానాల్లో వైసిపి హయాంలో అప్పటి సిఎం కోటరీకి అన్నీ తానై వ్యవహరించిన ఐఎఎస్, ఐపిఎస్‌లు నేటికీ కీ రోల్ పోస్టుల్లో కొనసాగుతుండటం పట్ల కూటమి పార్టీల్లోని కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పలు సందర్భాల్లో కూటమి పార్టీల నేతలు ఈ విషయంపై వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే బదిలీల ప్రక్రియ ముగింపు దశకు రావడంతో కీలక పోస్టింగులు దక్కించుకునేందుకు బ్యూరోక్రసీ ప్రజా ప్రతినిధుల మద్దతు కూడగట్టుకునే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. ఆదాయార్జన ఉండే పోస్టింగులకు ఐఎఎస్, ఐపిఎస్‌లలో పోటీ ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

మీడియాతో మాట్లాడుతున్న రామకృష్ణ, చిత్రంలో ఎంఎల్ నారాయణ

ప్రజాసమస్యలపై పోరాటం

- జాతీయ మహాసభ అనంతరం రాష్ట్ర కార్యదర్శివర్గం, కార్యదర్శి ఎన్నిక : రామకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజా ప్రయోజనాల కోసం రానున్న కాలంలో కార్మికులు, పేదలు, రైతుల సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేపడతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సోమవారంతో ముగిసిన సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలలో 62 తీర్మానాలను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారని వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ముస్లిం మైనార్టీలపై జరుగుతున్న దాడులు, వివక్షను ఖండిస్తూ, చేనేత రక్షణ, చేతివృత్తిదారుల సమస్యల పరిష్కరించాలని, ఉపాధి హామీ చట్టంపై కేంద్రం విధిస్తున్న పరిమితిని వ్యతిరేకిస్తూ, వెనుకబడిన జిల్లాల (కర్నూలు, సత్యసాయి, చిత్తూరు) సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 60, 60 నుంచి 62 పెంచడం వల్ల నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, దానిని 58 సంవత్సరాలకు తగ్గించాలని, విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను నిరోధించేందుకు లౌకిక పార్టీల విశాల ఐక్యత కూడగడతామన్నారు. పట్టణంలో రెండు సెంట్లు, గ్రామంలో మూడు సెంట్లు స్థలం, ఇల్లు నిర్మించేందుకు రూ. ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

28న ప్రతిజ్ఞా దినం

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల జ్ఞాపకాలు స్మరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28న మరో విద్యుత్ పోరాటం కోసం వామపక్ష పార్టీలు కలసి.. ప్రతిజ్ఞా దినం పాటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 28న అన్ని రాజకీయ పార్టీలతో కలిసి భారీ ప్రజా ఉద్యమం చేపడతామన్నారు. రైతులకు, పేదలకు సంబంధించిన అంశాలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర కార్యదర్శివర్గం ఎన్నిక వాయిదా

ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర మహా సభలో రాష్ట్ర కార్యదర్శివర్గం ఎన్నిక వాయిదా పడింది. 101 మందితో రాష్ట్ర కౌన్సిల్‌ను, పది మంది కాండెట్ సభ్యులను ఎన్నుకున్నారు. 31 మందితో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గం ఎన్నిక, రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక అనివార్య కారణాల వల్ల వాయిదా వేశామని తెలిపారు. జాతీయ మహాసభల అనంతరం విజయవాడలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జాతీయ నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరుగుతుందని, అప్పటి వరకు ప్రస్తుత సెక్రటేరియట్ యథాతథంగా కొనసాగుతుందని రామకృష్ణ తెలిపారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం చేపట్టిన గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం జిఓ ఆర్‌టి నెంబరు 1565ను విడుదల చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులుగా గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణను ప్రభుత్వం నియమించింది. ముగ్గురు మంత్రుల కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటించి గృహ నిర్మాణాల వాస్తవ పరిస్థితిపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని జిఓలో పేర్కొంది.

ఆటో కార్మికుల భిక్షాటన

- రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు యంత్రాంగం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న తమను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ ఆటో కార్మికులు ఏలూరు జిల్లాలో భిక్షాటనలు, ఆందోళనలు నిర్వహించారు. పోలవరంలో శ్రీ చైతన్య ఆటో యూనియన్ కార్మికులు ఏటిగట్టు సెంటర్‌లో భిక్షాటన, వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కైకలూరులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జె గోపి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్ వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

పోలవరంలో భిక్షాటన చేస్తున్న ఆటో కార్మికులు

మారుతి ఇ-విటారా ఆవిష్కరణ

హాజరైన పిఎం మోడీ

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లోని మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ లాంచనంగా ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలి గ్లోబల్ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం (బిఇవి) అయిన ఈ-విటారాను ఆయన జెండా ఊపి ఆవిష్కరించారు. అదే విధంగా హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో, సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకీలు పాల్గొన్నారు. మేడ్-ఇన్-ఇండియా బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం ఇ-విటారా 100కి పైగా దేశాలకు ఎగుమతి కానుందని మోడీ తెలిపారు.

యూరప్, జపాన్ వంటి అధునాతన మార్కెట్లకు కూడా వెళ్తుందని తెలిపారు.

భారత్‌లో తదుపరి 5-6 సంవత్సరాల్లో రూ.70,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకీ ప్రకటించారు. ఈ పెట్టుబడి ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, కొత్త మోడళ్ల పరిచయం, గ్రీన్ మొబిలిటీ, బ్యాటరీ తయారీ వంటి రంగాల్లో ఉపయోగ పడుతుం దన్నారు.. సుజుకీ గ్రూప్ ఇప్పటికే భారత్‌లో రూ.1 లక్ష కోట్ల పైగా పెట్టుబడి పెట్టి, 11 లక్షల ఉద్యోగాలు సృష్టించిందన్నారు.

దలాల్ స్ట్రీట్‌పై టారిఫ్ బాంబు

సెన్సెక్స్ 850 పాయింట్లు ఫట్

ముంబయి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మోపిన 50 శాతం అధిక టారిఫ్‌లు దలాల్ స్ట్రీట్‌కు సెగ చూపించాయి. అధిక టారిఫ్‌లతో భారత జిడిపిపై తీవ్ర ప్రభావం పడనుందనే అంచనాల్లో మంగళవారం అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు కుప్పకూలాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ ఏకంగా 849.37 శాతం లేదా 1.04 శాతం క్షీణించి 80,786.54కు పడిపోయింది. ఎన్ఎస్‌ఇ నిఫ్టీ 255.7 పాయింట్లు లేదా 1.02 శాతం కోల్పోయి 24,712 వద్ద ముగిసింది. టారిఫ్‌ల ఆందోళనలతో ఉదయం నుంచే సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్ 81,377.39 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించగా.. ఆద్యంతం నష్టాల్లోనే సాగింది. ఒక దశలో 80,685.98 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్న చవి చూసింది. బిఎస్‌ఇలో సన్ ఫార్మా, టాటా స్టీల్, ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధికంగా నష్టపోగా.. మరోవైపు హెచ్‌యుఎల్, మారుతి సుజుకి, ఐటిసి, టిసిఎస్ షేర్లు లాభపడిన వాటిలో ఉన్నాయి. ఎఫ్ఎంసిజి మినహా అన్ని రంగాల సూచీలు పతనమయ్యాయి. లోహ, బ్యాంకింగ్, ఫార్మా, టెలికాం సూచీలు 1-2 శాతం వరకు నష్టపోయాయి.

ప్రధాన కారణాలు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే యుఎస్ నోటీసులు జారీ చేసింది. దీంతో టారిఫ్‌ల ప్రభావం అధికంగా ఉండే రంగాల్లో ఆందోళన నెలకొంది. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, జ్యువెలరీ, ష్రింప్, ఫర్నిచర్ వంటి రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వరుస రిపోర్టులు వస్తోన్న విషయం తెలిసిందే. ఇది జిడిపిని 6 శాతం దిగువకు నెట్టవచ్చని.. దీంతో భారీగా ఉద్యోగాలు తగ్గొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఫెడ్ గవర్నర్‌ను ట్రంప్ తొలగించడంతో అమెరికా మార్కెట్లు పతనమయ్యాయి. అటు ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా నష్టాల్లో నమోదయ్యాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపైనా పడింది. ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను ట్రంప్ తొలగించడం చరిత్రలో మొదటిసారి జరిగిన సంఘటన. ఇది ఫెడ్ స్వతంత్రతకు ముప్పు కలిగించి, అమెరికా మార్కెట్లలో అనిశ్చితిని పెంచింది. దీంతో డౌజోన్స్, ఎస్అండ్‌పి 500, నాస్‌డాక్ సూచీలు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2,466.24 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది.

బజాజ్ పల్సర్‌పై హ్యాట్రిక్ ఆఫర్

పూణె : బజాజ్ ఆటో లిమిటెడ్ తన పల్సర్ శ్రేణీపై పరిమిత కాల పండుగ హ్యాట్రిక్ ఆఫర్‌ను అందిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లోని కొనుగోలుదారులకు రూ.10,000 విలువైన మూడు ప్రయోజనాలను అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇందులో క్యాష్‌బ్యాక్, బీమా పొదుపు ఇవ్వడంతో పాటుగా ఫైనాన్సింగ్‌కు ప్రాసెసింగ్ ఫీజును రద్దు చేస్తున్నట్లు పేర్కొంది.

విద్యా బాలన్‌తో వెల్‌స్పన్ కొత్త క్యాంపెయిన్

ముంబయి : ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీ వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ నటీ విద్యాబాలన్‌తో నూతన ప్రచార క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ముఖ్యంగా మహిళలు తెలివిగా ఎంపికలు చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుందని ఆ సంస్థ ఎండి, సిఇఒ దీపాలి గోయంక పేర్కొన్నారు.

అభాండాలు వేస్తే సహించబోం

- టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, అభాండాలు వేస్తే సహించబోమని, తిరుపతిలో ఉండటానికి భూమన కరుణాకర్‌రెడ్డి అనర్హుడని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వ్యాఖ్యానించారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయల టిటిడి నిధులను వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మింగేశారని ఆరోపించారు. ఏడుకొండలను ఆనుకొని ఉన్న ప్రాంతాన్ని ముంతాజ్ హోటల్‌కు కేటాయించడం వైసిపి చేసిన పెద్ద తప్పని, 25 ఎకరాలు మరోచోట ఇచ్చేందుకు యాజమాన్యాన్ని ఒప్పించి చంద్రబాబు ఒప్పించారని చెప్పారు.

టిటిడి భూములను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ అంశంలో సిబిఐ విచారణ జరిపించాలని వైసిపి నేతలు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి నేతలు డబ్బు వెదజల్లి అందరినీ కొనేందుకు అలవాటుపడ్డారని ఆరోపించారు. తాము బోర్డులోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తున్నామని చెప్పారు. ముంతాజ్ హోటల్‌కు భూములు ఇచ్చేందుకు అజయ్ అనే వ్యక్తిని బెదిరించారని, సాక్షాత్తూ జగనే.. అజయ్‌కు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీ పెట్టి బెదిరించారని ఆరోపించారు. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

- బాలికపై లైంగిక దాడి కేసులో 51 ఏళ్ల శిక్ష
- రూ.80 వేల జరిమానా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. బాలికపై లైంగిక దాడి కేసులో తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యూంను దోషిగా నిర్ధారించి కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి 51 ఏళ్ల జైలు శిక్ష విధించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. 2021లో తిప్పర్తి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక ఇంటికి వస్తుండగా షేక్ మహమ్మద్ ఖయ్యూం బలవంతంగా తన బండిపై ఎక్కించుకొని ఓ పాడుబడ్డ ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. అప్పట్లో బాధితురాలి కుటుంబ సభ్యులు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. మూడున్నరేళ్లపాటు సాగిన విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు కావడంతో కోర్టు మంగళవారం తుది తీర్పును వెల్లడించింది. లైంగిక దాడి కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో పదేళ్లు, సెక్షన్ 506 (బాలికపై బెదిరింపులు) కేసులో మరో ఏడాది.. మొత్తం 51 ఏళ్ల శిక్ష, రూ.80వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధితురాలికి రూ. ఏడు లక్షలు పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని ఆదేశించారు. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ సమర్పించి, నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్ అభినందించారు.

పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లును రద్దు చేయాలి

- సిఐటియు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పెన్షనర్లకు నష్టం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లును రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

పెన్షన్ వ్యాలిడేషన్ రద్దుకై కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు చేపట్టే దేశవ్యాప్త ఆందోళనలకు, మార్చ్ టు పార్లమెంట్‌కు సిఐటియు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. పే రివిజన్‌కు ముందు రిటైరైన పెన్షనర్లకు, పే రివిజన్‌తర్వాత రిటైరైన పెన్షనర్లతో సమానంగా పెన్షన్ రివిజన్‌ను నిరాకరించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఫైనాన్స్‌చట్టం-2025లోని పార్ట్ 4 (సెక్షన్ 149,150)ను తెచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల ఉన్న హక్కుపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దాడి చేస్తోందన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్14 ఉల్లంఘనేనన్నారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుకు భిన్నంగా దాడి చేస్తోందని, 30,40 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ మార్పు వల్ల వారి జీవిత కాలం అదే పెన్షన్‌తో బతకాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం హక్కుగా ఉన్న పెన్షన్ హక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తోందనిసిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. ఈనెల 26న విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కూడా మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

OFFICE OF THE COMMISSIONER OF CENTRAL TAX
GUNTUR CENTRAL GST AUDIT COMMISSIONERATE,
GST Bhavan, Port Area, Visakhapatnam-530035
Phone No.0891-2853142

NOTICE TO INVITE E-TENDERS FOR VEHICLES HIRING

The Commissioner of Central Tax, Guntur Audit Commissionerate, visakhapatnam invites e-tenders from reputed Service Providers through GeM Portal (www.gem.gov.in) for hiring of 01 Staff Car Mid Sized (GEM/2025/B/6579639), 01 mid-Sized(GEM/2025/B/6580059) & 7 Small Sized Vehicles (GEM/2025/B/6581216) (commercial vehicles only) along with Drivers (in Uniform) for a period of 12 Months from 01.10.2025 to 30.09.2026 Last date for submission of Online Bids is 08.09.2025 at 15.00 hrs.
For any query/ clarifications, Superintendent (Admin) may be contacted over telephone Nos. 0891-2853142 through e-mail: sup.admn-gntaudit@gov.in and also in person at Room No.411, Visakhapatnam CGST Commissionerate, GST Bhavan, Port Area, Visakhapatnam-35

G Venkataramana
(Assistant Commissioner)

సంపాదకీయం

రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు

ఇండియా వేదికతోపాటు ఇతర ప్రతిపక్షాలు ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి బరిలో దింపిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే దుష్ప్రచారం చేయడం అర్ధరహితం, అసంబద్ధం, రాజ్యాంగ విరుద్ధం. ఇది న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రవిఘాతం కలిగించడంతోపాటు న్యాయమూర్తుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేది. ఎన్‌డిఎ అభ్యర్థిగా ప్రకటించిన సిపి రాధాకృష్ణన్ పక్కా ఆర్‌ఎస్‌ఎస్ వాది. 15 ఏళ్లకే ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరి, రెండుసార్లు ఎంపీగా, గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనతో పోలిస్తే ప్రతిపక్షాలు బరిలో నిలిపిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య వాది. హైకోర్టు న్యాయమూర్తిగా, ప్రధాన న్యాయమూర్తిగా, సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా రాజ్యాంగ బద్ధంగా తీర్పులిచ్చి అందరి మన్ననలూ పొందినవారు.

రాజ్యాంగ సంస్థలను, వ్యవస్థలను తమ కనుసన్నల్లో వుంచుకునేందుకు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఒక పథకం ప్రకారం పనిచేస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ అపఖ్యాతి మూటగట్టుకుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన నెలలోపే జస్టిస్ రంజన్ గొగోయ్‌కు రాజ్యసభ సభ్యత్వాన్ని మోడీ సర్కారు కట్టబెట్టింది. ఇటువంటి ధోరణులకు భిన్నంగా, ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహించిన విశిష్ట వ్యక్తిత్వం కలిగిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని అభ్యర్థిగా నిలపడంతోనే ఇండియా వేదిక, ప్రతిపక్షాలు పైచేయి సాధించాయి. రాజ్యాంగపరంగా, మేధోపరంగా అత్యున్నతంగా ఉన్న సుదర్శన్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు స్వయంగా కేంద్ర హోం మంత్రి ప్రయత్నిస్తున్నారు. సిపి రాధాకృష్ణన్ పక్కా ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నేపథ్యాన్ని ప్రచారం చేసుకోవడం కన్నా... ఆయన ప్రత్యర్థిపై దాడి చేయడమే ఎన్నికల ప్రచారంగా అమిత్‌షా తలకెత్తుకున్నారు. కొన ఊపిరితో ఉన్న నక్సలిజం మరో 20 ఏళ్లపాటు మనగలగడానికి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన తీర్పే కారణమని, సల్వాజుడుం వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని, దాన్ని రద్దు చేయాలని ఆదేశించడం ద్వారా గిరిజనులకు ఉన్న స్వీయ రక్షణ వ్యవస్థను కాలరాశారని హోం మంత్రి వింత సూత్రీకరణ చేస్తున్నారు. కోర్టుల తీర్పులను ఎవరైనా విభేదించవచ్చు. కానీ, ఆ తీర్పులు ఇచ్చిన వారికి ఉద్దేశాలను ఆపాదించడం, వక్రీకరించడం కోర్టు ధిక్కారం. ఐదో తరగతి చదువుకున్న గిరిజన యువకులను స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించి, తుపాకులిచ్చి మావోయిస్టులపైకి పంపి, వారి జీవితాలకే ముప్పు తీసుకొచ్చే వ్యవస్థే సల్వాజుడుం. ఈ వ్యవస్థ రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధమని, దాన్ని రద్దు చేయాలని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, జస్టిస్ ఎస్‌ఎస్ నిజర్వర్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం 2011 జులైలో తీర్పిచ్చింది. అంతర్గత భద్రత ప్రభుత్వాల బాధ్యతని, ఆ బాధ్యతను అవుట్‌సోర్సింగ్ చేయకూడదని స్పష్టంగా చెప్పింది. 40 పేజీల తీర్పులో ఎక్కడా మావోయిస్టుల హింసను సమర్థించలేదు. ఈ తీర్పుపై అప్పీలు చేస్తే జస్టిస్ నాగరత్న ధర్మాసనం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. దాన్ని న్యాయమూర్తులకు అంటగట్టడం, వక్రీకరించడం కోర్టు ధిక్కారం. న్యాయమూర్తులను బెదిరింపులకు గురిచేయడమే. ఇప్పటివరకూ కొందరు అధికారులపై ముద్ర వేస్తున్నట్టే న్యాయమూర్తులపైనా ముద్ర వేయడం, పదవీ విరమణ అనంతరం కూడా వెంటాడటం అప్రజాస్వామికం, అనాగరికం. తమను వ్యతిరేకించిన వారు దేశ వ్యతిరేకులని, అర్బన్ నక్సలైట్లని, చైనా, పాక్ సమర్థకులని ముద్ర వేయడం ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల ఆవిర్భావం నుంచీ ఉన్న జాడ్యమే. తమ కార్యాచరణ ద్వారా దేశవ్యాప్త, ప్రపంచ వ్యాప్త గుర్తింపు, మన్ననలు పొందిన న్యాయమూర్తులు, మేధావులపైనా అటువంటి ముద్ర వేయడం... ఏమాత్రం వాంఛనీయం కాదు. ప్రజాస్వామ్యం అంతకన్నా కాదు. అందుకే పేరెన్నిక గన్న జస్టిస్ జాస్తి చలమేశ్వర్, కురియన్ జోసెఫ్, మదన్ బి లోకుర్ సహా 18 మంది సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా నిరసించారు. ఉప రాష్ట్రపతి పదవి కోసం చేసే ప్రచారం సైద్ధాంతిక పరమైనదే అయినా, దానిని నాగరికంగా, గౌరవ ప్రదంగా నిర్వహించాలన్న వారి అభ్యర్థన సముచితమైనది. ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన ఇరు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ఇప్పటికైనా తమ వైఖరిపై పునరాలోచన చేసుకోవడం, అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా, అడ్డగోలుగా పెత్తనం చేస్తున్న ఢిల్లీ పాలకులకు బుద్ధి చెప్పేందుకు సరైన సందర్భంగా గుర్తించడం అవసరం.

మహనీయుల మాట

విద్య అసలు లక్ష్యం సమాధానాలను అందించడం మాత్రమే కాదు. మరిన్ని ప్రశ్నలను సంధించడం.
- హెలెన్ కెల్లర్
అమెరికన్ రచయిత్రి, ఉపాధ్యాయురాలు.

Helen Keller

సందర్భం

అమరుల స్ఫూర్తితో

విద్యుత్ భారాలపై మరో ఉద్యమం

కూటమి ప్రభుత్వం విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి మోసం చేసింది. 14 నెలల కాలంలోనే సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై రూ.15,485 కోట్ల అదనపు భారం వేసింది. ఇదికాక 2019-24 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్‌పై మరో రూ.12,717 కోట్ల ట్రూఅప్ చార్జీలు వేయటానికి రంగం సిద్ధం చేసింది. విద్యుత్ సుంకాన్ని యూనిట్‌కి ఆరు పైసల నుండి రూపాయికి పెంచుతూ చట్టబద్ధత కల్పించింది. స్మార్ట్ మీటర్లతో స్మార్ట్‌గా దోపిడీకి పూనుకుంటున్నారు. ప్రీపెయిడ్ పద్ధతిలో ముందుగానే బిల్లులు వసూలు చేయటం, మీటర్‌కు అయ్యే ఖర్చు ప్రజల నుండే దశలవారీగా వసూలు చేయటం, సమయాన్ని బట్టి అధిక చార్జీలు వసూలు చేయటం ద్వారా కొత్త రకం దోపిడీ మొదలెడుతున్నారు. ఈ భారాలతో పరిశ్రమలు, వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయి. అభివృద్ధి మందగిస్తున్నది. ఎందరో ఉపాధి కోల్పోతున్నారు. విద్యుత్ ఉద్యోగుల ఉపాధి, భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతున్నది. ఈ నేపథ్యంలో సంస్కరణల ప్రమాదకర విధానాలపై, భారాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయవలసిన అవసరం ఏర్పడింది.

ఆగస్టు 28 విద్యుత్ ఉద్యమ అమరుల సంస్మరణ దినం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను కదిలించిన విద్యుత్ ఉద్యమానికి రేపటికి పాతికేళ్లు. అది ఆగస్టు 28, 2000 సంవత్సరం. బారికేడ్లు, ఫెన్సింగ్‌ను ఛేదించుకుంటూ ముందుకురుకుతున్న ఉద్యమకారులపై లాఠీలతో చెలరేగిన అశ్విక దళం ఒకపక్క, దూసుకొస్తున్న బాష్పవాయు గోళాలు, తూటాలకు నేలరాలుతున్న ఉద్యమకారులు మరోపక్క. యుద్ధ వాతావరణాన్ని తలపించిన బషీర్‌బాగ్ సాక్షిగా వామపక్ష కార్యకర్తలైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాములను నాటి చంద్రబాబు ప్రభుత్వం పొట్టన పెట్టుకుంది. ఎందరికో బుల్లెట్ గాయాలయ్యాయి. మరెందరో క్షతగాత్రులయ్యారు. సంస్కరణల మోజులో రాష్ట్రాన్ని ప్రమాదకరమైన ప్రయోగశాలగా మార్చిన పాలకులను ఒక అడుగు వెనక్కి వేయించిన ఆ ఉద్యమ స్ఫూర్తి రెండున్నర దశాబ్దాల తరువాత నేటికీ కొనసాగుతూనే ఉంది. అమరవీరుల జీవితం ఆదర్శప్రాయంగా నిలిచే ఉంది. అదే స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలు, ప్రజలపై భారాలు, ప్రభుత్వ ప్రమాదకర విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాల్సి ఉంది.

ఏం నేర్పింది ఆ ఉద్యమం?

సరిగ్గా పాతికేళ్ల క్రితం విద్యుత్ రంగ సంస్కరణల పేరుతో ప్రపంచ బ్యాంకు విధానాల అమలుకు టిడిపి ప్రభుత్వం పూనుకుంది. ప్రమాదకరమైన ఆ సంస్కరణల అమలుకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రయోగశాలగా మార్చింది. చౌకైన, నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తామని నమ్మబలికి, విద్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసింది. విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రైవేటు కంపెనీలను దించింది. అక్రమ ఒప్పందాలు చేసుకుంది. ఆ విధానాల్లో భాగంగా



సిహెచ్. బాబూరావు

రూ వెయ్యి కోట్ల విద్యుత్ భారాలను ప్రజలపై మోపింది. ఈ సంస్కరణలను అధ్యయనం చేసిన వామపక్షాలు, ప్రజా సంఘాలు ముంచుకొస్తున్న ముప్పుపై ప్రజలను చైతన్యవంతులను చేశాయి. దశలవారీగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించాయి. అంతులేని నిర్బంధకాండను ఎదుర్కొంటూనే ఉద్యమం ఉధృతమైంది. 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. పాలకులు ఇనుప కంచెలు వేసి, లాఠీలు, తూటాలతో నిర్బంధాన్ని ప్రయోగించారు. ముగ్గురిని పొట్టన పెట్టుకున్నారు. ఎందరినో తీవ్రంగా గాయపరిచారు. అయినా ఉద్యమం ఆగలేదు. అమరుల త్యాగాలతో అది మరింత ముందుకే సాగింది. ఫలితంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం పెంచాలనుకున్న విద్యుత్ చార్జీల విషయంలో వెనకడుగు వేయక తప్పలేదు. చార్జీల పెంపుదలను కొంత కాలం నిలిపివేసింది. విద్యుత్ సంస్కరణల బండారాన్ని బట్టబయలు చేసిన ఆ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేసింది. దీంతో సంస్కరణల వేగం కూడా తగ్గింది.

పాతిక సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో వచ్చిన కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాలు కూడా ఏదో ఒక రూపంలో ఇవే విధానాలను కొనసాగించాయి. నేడు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు విద్యుత్ సంస్కరణలు మూడోదశ అమలు చేస్తున్నామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. పవర్ (విద్యుత్) జోలికెళ్తే పవర్ (అధికారం) పోయిందని చెప్పుకుంటూనే, అయినా మరింత ముందుకే పోతామని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు.

సంస్కరణలు విఫలం

పాతిక సంవత్సరాల కాలంలో ఈ సంస్కరణలు విఫలమయ్యాయి. చౌక విద్యుత్ బూటకమని రుజువయ్యింది. ప్రజలపై విద్యుత్ భారాలు మరింత పెరిగాయి. పేదలు, సామాన్యులు మరింత దోపిడీకి గురవుతున్నారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారులు, పరిశ్రమలవారు ఈ భారాలకు గురికాక తప్పటం లేదు. వాస్తవానికి పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ చార్జీలు తగ్గాలి. కానీ కార్పొరేట్ల దోపిడీ, అవినీతి, పాలకుల దుష్ట విధానాలతో భారాలు మరింత పెరిగాయి. నిరంతరాయంగా విద్యుత్ అందిస్తామని మాటల్లో చెప్పినా, అనధికారికంగా, అడ్డగోలుగా కోతలు సాగుతూనే ఉన్నాయి. గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు ఈ కోతల వెతలు మరింత ఎక్కువయ్యాయి.

నాణ్యమైన విద్యుత్ ఎక్కడ?

వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ అరకొరగానే సాగుతున్నది. ఇక నాణ్యమైన విద్యుత్ అనేది కాగితాలపై అక్షరాలుగానే మిగిలింది. రాష్ట్రంలో విద్యుత్ ప్రమాదాలకు బలవుతున్న వారెందరో. కాస్త గాలి వీచినా విద్యుత్ తీగలు తెగిపోవడం సర్వసాధారణమైంది. అనేక ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యతో గృహోపకరణాలు దెబ్బతింటున్నాయి. రైతులు వ్యవసాయానికి నూతన విద్యుత్ కనెక్షన్లు పొందటమే గగనంగా మారిపోయింది. విద్యుత్ ఉద్యోగులకు భద్రత కరువైంది. కాంట్రాక్టు వ్యవస్థతో దోపిడీ మరింత తీవ్రమైంది.

సర్వం కార్పొరేట్ల చేతిలోకి..సామాన్యులు అగాధంలోకి...

విద్యుత్ రంగం మొత్తం కార్పొరేట్ల పరమవుతోంది. దేశంలోని ప్రజలందరినీ, ప్రతిరోజూ ప్రతి గంటా దోపిడీ చేసే అవకాశమున్నందున అదాని, ఇతర కార్పొరేట్ల చూపు విద్యుత్ రంగంపై పడింది. రాష్ట్రంలో విద్యుత్ రంగంలో కీలకమైన బొగ్గు మొదలు పోర్టులు, రవాణా వరకు అన్నీ అదానీ చేతిలో ఉన్నాయి. ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందం అదానీతో చేసుకున్నారు. నేడు స్మార్ట్ మీటర్ల పేరుతో అదాని, కార్పొరేట్ల దోపిడీ ప్రతి ఇంటినీ తాకేలా అంతా సిద్ధం చేసేశారు. సోలార్, విండ్, హైడ్రో పంప్డ్, ఇతర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పేరుతో లక్షలాది ఎకరాల భూములను వారికే కట్టబెడుతూ, ఏకంగా రాష్ట్ర భవిష్యత్తునే కార్పొరేట్ల చేతిలో పెడుతున్నారు. మొత్తంగా సంస్కరణల ముసుగులో కార్పొరేట్లు, పాలకులు, ఉన్నతాధికారుల కుమ్మక్కై, యథేచ్ఛగా అవినీతికి, దోపిడీకి మార్గం సుగమం చేసుకున్నారు. ఈ విధంగా పాతికేళ్ల విద్యుత్ సంస్కరణలు ఘోరంగా విఫలమై ప్రజలకు కష్టాలను మిగల్చగా, కార్పొరేట్లకు కాసులను కురిపిస్తున్నాయి.

మరింత పెరిగిన ప్రమాదం

ఈ సంస్కరణల ప్రమాదం మరింత పెరిగింది. కూటమి ప్రభుత్వం విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి మోసం చేసింది. 14 నెలల కాలంలోనే సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై రూ.15,485 కోట్ల అదనపు భారం వేసింది. ఇదికాక 2019-24 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్‌పై మరో రూ.12,717 కోట్ల ట్రూఅప్ చార్జీలు వేయటానికి రంగం సిద్ధం చేసింది. విద్యుత్ సుంకాన్ని యూనిట్‌కి ఆరు పైసల నుండి రూపాయికి పెంచుతూ చట్టబద్ధత కల్పించింది. స్మార్ట్ మీటర్లతో స్మార్ట్‌గా దోపిడీకి పూనుకుంటున్నారు. ప్రీపెయిడ్ పద్ధతిలో ముందుగానే బిల్లులు వసూలు చేయటం, మీటర్‌కు అయ్యే ఖర్చు ప్రజల నుండే దశలవారీగా వసూలు చేయటం, సమయాన్ని బట్టి అధిక చార్జీలు వసూలు చేయటం ద్వారా కొత్త రకం దోపిడీ మొదలెడుతున్నారు. ఈ భారాలతో పరిశ్రమలు, వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయి. అభివృద్ధి మందగిస్తున్నది. ఎందరో ఉపాధి కోల్పోతున్నారు. విద్యుత్ ఉద్యోగుల ఉపాధి, భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతున్నది. ఈ నేపథ్యంలో సంస్కరణల ప్రమాదకర విధానాలపై, భారాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయవలసిన అవసరం ఏర్పడింది.

కేంద్రం దూకుడు

మరో పక్క కేంద్రంలో 11 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన బిజెపి విద్యుత్ సంస్కరణలను మరింత అడ్డగోలుగా అమలు చేస్తోంది. కేంద్ర విద్యుత్ చట్ట సవరణలకు శతవిధాలా ప్రయత్నిస్తూ, రాష్ట్రాలపై పెత్తనం చేస్తున్నది. దీంతో సంస్కరణల ప్రమాదం మరింత పెరిగింది. విద్యుత్ చట్టానికి సవరణలు కాకముందే కేంద్రం ఢిల్లీ నుండి ఆదేశాలిస్తూ రాష్ట్రాలపై పెత్తనం చేస్తూ, అమలుకు పూనుకుంటోంది. ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ఒకపక్క విద్వేషాలను రెచ్చగొడుతూ, దేశమంతా అదాని, అంబానీ తదితర బడా కార్పొరేట్లు విద్యుత్ రంగాన్ని కబళించేందుకు రంగం సిద్ధం చేసింది.

అధికార, ప్రతిపక్షాలదీ అదే దారి

2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటంలో నాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ గొంతు కలిపింది. శాసనసభలోనూ కలిసి వచ్చింది. కానీ నేడు రాష్ట్రంలోని అధికారంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి, ప్రతిపక్ష వైసిపి అందరూ ఒకటే దారిలో నడుస్తున్నారు.

గత వైసిపి ప్రభుత్వం రూ.1750 కోట్ల లంచాలు తీసుకుని అదానీ సంస్థతో సోలార్ విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అమెరికా కోర్టులో కేసు నమోదైనా, రాష్ట్రంలో కనీస విచారణ చేయటానికి కూడా టిడిపి సర్కార్ ముందుకు రావటం లేదు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందం చేసుకోగా, దానిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రానికి, మోడీకి, అదానీకి లొంగిపోయి, ప్రజలను బలి చేస్తున్నాయి.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల చైతన్యాన్ని నీరుకార్చటానికి, ప్రజల కళ్ళు కప్పటానికి పాలకులు మోసపూరితంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యక్షంగా విద్యుత్ చార్జీలను పెంచకుండానే, పరోక్షంగా సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల నెత్తిన భారాలు వేస్తున్నారు. ముక్క, ముక్కలుగా, దశల వారీగా ఈ భారాలను కళ్ళకి కనపడకుండా వేయటానికి ప్రయత్నిస్తున్నారు. తాజాగా వినాయక చవితి పందిళ్లకు ఉచిత విద్యుత్ అంటూ మరో ఎరవేశారు. చేనేత, క్షౌర వృత్తిదారులకు ఉచిత విద్యుత్ ఏనాడో హామీ ఇచ్చి ఇప్పుడు కొత్తగా అమలు చేస్తున్నట్లు నమ్మిస్తున్నారు. చార్జీలు పెంచట్లేదు అంటూ ముఖ్యమంత్రి రోజూ ప్రకటనలు ఇస్తూనే భారాలు పెంచేస్తున్నారు. ట్రూడౌన్ పేరుతో చార్జీలు తగ్గిస్తున్నట్లు పచ్చి అబద్ధాలతో వంచిస్తున్నారు. గతంలో స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని పిలుపునిచ్చిన కూటమి నేతలే, నేడు చాప కింద నీరు లాగా మీటర్లు బిగించడానికి ఆదేశాలు ఇచ్చారు. ఇష్టం లేకపోతే మీటర్లు ఇళ్లకు బిగించబోమంటూనే, ఒప్పించి పెడతామంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. గతంలో స్మార్ట్ మీటర్లు, అదానీ, షిర్డీ సాయి సంస్థల దోపిడీ గురించి పుంఖాను పుంఖాలుగా వార్తలు రాసిన ప్రధాన మీడియా నేడు మౌనం వహిస్తోంది. ఈ పరిస్థితుల్లో పాలకుల కుట్రలు, మోసాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అభ్యుదయ శక్తులపై మరింత పెరిగింది.

ఐక్య ఉద్యమాలతో ముందుకు...

తొలి నుండి సిపిఎం, వామపక్షాలు, ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు ఈ విద్యుత్ సంస్కరణలపై ఐక్య ఉద్యమాలను సాగిస్తున్నాయి. సిపిఎం నిరంతరాయంగా విద్యుత్ నియంత్రణ మండలి ముందు పాలకుల విధానాలను ఎండగడుతూ, ప్రత్యామ్నాయ విధానాలు సూచిస్తోంది. మరోవైపు క్షేత్ర స్థాయిలో ప్రజలను సమీకరిస్తూ ఐక్య ఉద్యమాలను సాగిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఎవరున్నా, ప్రజలకు అండగా నిరంతర ఉద్యమాలు చేపడుతోంది. భారాలపైనే కాకుండా, ప్రమాదకర విధానాలు, సంస్కరణలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుత భారాలు, స్మార్ట్ మీటర్లపై వివిధ రూపాలలో ఉద్యమాలను సాగిస్తోంది.

అదే స్ఫూర్తితో...

పాతికేళ్ల నాటి విద్యుత్ ఉద్యమం పాలకులను ఒక అడుగు వెనక్కి వేయించడమే కాదు. పాలకులు ఎవరైనా, రాష్ట్రంలో విద్యుత్ అంశాన్ని ఎజెండాగా మార్చక తప్పని స్థితి. వివిధ ఎన్నికల్లోనూ ఇది కీలకాంశంగా మారింది. ప్రధాన పార్టీలు తర్వాత మాట తప్పుతున్నా, ఎన్నికల మ్యానిఫెస్టోలలో విద్యుత్ అంశాలను పెట్టక తప్పటం లేదు. 2000 సంవత్సరంలో సాగిన ఉద్యమం వలన సంస్కరణల వేగం తగ్గింది. ప్రతి సంవత్సరం పెంచాలనుకున్న భారాలు తాత్కాలికంగా ఆగాయి. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు చార్జీల జోలికి రావాలంటే భయపడ్డాయి. ఈ కాలంలో ప్రజలకు అనేక రాయితీలు వచ్చాయి. ఉచిత విద్యుత్తుకు ఎసరు పెట్టడానికి చేసిన ప్రయత్నాలకు అడ్డుకట్టపడ్డాయి. పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలపై ఢిల్లీలో రైతాంగం జరిపిన ఉద్యమం వలన పార్లమెంటు వాటిని ఆమోదించలేకపోయింది. పలు రాష్ట్రాల్లో ఉద్యోగులు, ప్రజలు జరిపిన ఉద్యమాల వలన స్మార్ట్ మీటర్లు కొన్నిచోట్ల నిలిపివేశారు. విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు బ్రేకులు పడ్డాయి. ఈ అనుభవాలతో విద్యుత్ సంస్కరణలపై సాగిస్తున్న పోరాటాన్ని, రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల రద్దు, స్మార్ట్ మీటర్ల నిలిపివేత, విద్యుత్ రంగ ప్రైవేటీకరణలకు వ్యతిరేకంగా సాగిస్తున్న ఉద్యమాన్ని ఉధృతం చేయాలి. ఈ నెల 28వ తేదీ (గురువారం) వామపక్షాల పిలుపు మేరకు అమరవీరుల స్ఫూర్తితో 'ప్రతిజ్ఞ దినం'తో పాటుగా, విద్యుత్ పోరాట వేదిక పిలుపులను జయప్రదం చేయాలి. సంస్కరణలపై పోరాటాన్ని ఉధృతం చేయటమే అమరవీరులకు అందించే నిజమైన నివాళి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

స్కెచ్

సుబ్రమణ్యం

మేలు జాతి ఒంటె కథ

"ఉండకేం నాయనా! మన ఊర్లోనే ఉన్నారు. అప్పుడేమో ఉక్కు ఫాక్టరీ కడితే ఊరంతా బాగుపడుతుందని చెప్పగానే తమ భూముల్ని మారు మాట్లాడకుండా అప్పజెప్పేశారు. ఉద్యోగాలిచ్చే బదులు ఆర్ కార్డులిస్తే అవే ఉద్యోగాలన్నంతగా సంబరపడిపోయారు. ఇప్పుడేమో స్టీల్ ప్లాంట్‌ను కాపాడతాం అని చెప్పగానే రికార్డు మెజారిటీతో గెలిపించారు. గెలిచినవాళ్ళు ఇప్పుడు ఆ ప్లాంటును అరబ్బీ వర్తకులలాంటి కాంట్రాక్టర్లకి అప్పజెప్పబోతున్నారు. వాళ్ళకి ఈ స్టీల్ ప్లాంట్ ఒంటె రక్తమే కదా రుచి. ఆ ఒంటె లాగానే ఈ ప్లాంట్ కూడా ప్రభుత్వానిదే. కాని దాని లాభాలు, సంపద అంతా మాత్రం ఆ కాంట్రాక్టర్లది. ఏమీ చేతకాని ఆ ఒంటెల కాపరిలాగా మిగిలిపోవాలని గెలిచిన నాయకులు కోరుకుంటున్నారు."



"తాతా! ఏదైనా ఓ కథ చెప్పు!" అంటూ మా మనవడు వచ్చేడు నా దగ్గరికి.

సరేనన్నాను. "ఆ కథ మాత్రం వెరైటీగా ఉండాలి సుమా" అంటూ వాడు ఓ వార్నింగిచ్చేడు.

"ఐతే, నీకు ఒక అరేబియా కథ చెప్తాను. వెరైటీగానే ఉంటుంది కాని నీకు నచ్చుతుందో లేదో మరి" అన్నాను.

"నచ్చకపోయినా సరే, వెరైటీగా మాత్రం ఉండాలి" అన్నాడు. ఇక కథ ప్రారంభించేను:

అనగా అనగా అరేబియా ఎడారి లోని ఒక గ్రామంలో ఒక ఒంటెల కాపరి ఉండేవాడు. అతడి దగ్గర ఉన్న ఒంటెల్లో ఒకటి మాత్రం అరుదైన జాతిది. దానికి రెండు మూపురాలు ఉన్నాయి. దానిని ప్రత్యేకంగా సాకి పెంచాడు. చుట్టుపక్కలవాళ్ళు దానిని బాగా మెచ్చుకునేవారు.

వాళ్ళల్లో ఒకడు ఒంటెల కాపరితో "ఇలాంటి మేలు జాతి ఒంటె నీవంటి వాడి దగ్గర ఉండిపోతే నీకు బాగుంటుందేమో కాని ఆ ఒంటెకు గుర్తింపు రాదు కదా, అందుచేత దానిని బాగా పోషించగల ధనవంతుడికి ఎవరికైనా అమ్మేయ్" అని సలహా ఇచ్చాడు.

మొదట ఆ సలహాను తోసిపారేసిన ఒంటెల కాపరికి పోను పోను ఆ సలహా బాగానే వున్నట్టు అనిపించింది. ఐతే దానిని అతగాడు అమ్మదలుచుకోలేదు. కన్నబిడ్డలా దానిని సాకిన అతడు దానితో వ్యాపారం చేయదలుచుకోలేదు. ఆ ఒంటెను బాగా సాకగలిగే ధనవంతుడైన ఆసామీ ఎవరైనా ముందుకొస్తే వాళ్ళకి దానిని ఏ ప్రతిఫలమూ తీసుకోకుండానే ఇచ్చేద్దామని అనుకున్నాడు. అతగాడి ఆలోచన తెలిశాక కొంతమంది డబ్బుగలవాళ్ళు అతడికి కబుర్లు పెట్టి ఆ ఒంటెను తమకు ఇచ్చేయమని కోరారు. కావాలంటే డబ్బు కూడా ఇస్తామన్నారు. కాని వాళ్ళల్లో ఎవరి వాలకమూ మన ఒంటెల కాపరికి నచ్చలేదు. వాళ్ళను ఎవరినీ అతడు నమ్మదలుచుకోలేదు.

ఈ లోపు ఈ ఒంటె గురించిన వార్త కర్ణాకర్ణిగా తెలుసుకున్న ఆ ప్రాంతపు రాజ ప్రతినిధి స్వయంగా వచ్చి ఒంటెల కాపరితో ముచ్చటించేడు.

"వాళ్ళకీ, వీళ్ళకీ ఎందుకు ఇంత మేలుజాతి ఒంటెను ఇచ్చేయడం? దీనిని ఏకంగా మన అరేబియా రాజు గారికే కానుకగా ఇచ్చుకో. అప్పుడు రాజుగారి దృష్టిలోనూ నువ్వు పడతావు. ఆ ఒంటెను జాగ్రత్తగా సాకగల మందీ మార్బలమూ కూడా రాజుగారి దగ్గర ఎటూ ఉండనే ఉంది కనుక నీ ఒంటెకు పూర్తి భరోసా ఉంటుంది" అని సలహా ఇచ్చేడు.

ఈ సలహా ఒంటెల కాపరికి నచ్చింది. తానే ఆ ఒంటెను స్వయంగా తోలుకుని పోయి రాజుగారిని సందర్శించి కానుకగా సమర్పించుకున్నాడు. రాజుగారు మెచ్చుకుని ఒంటెల కాపరిని ఘనంగా సన్మానించి మరీ పంపేడు. ఆ ఒంటె రాజుగారి దివాణంలోని ఒంటెల శాలకు చేరింది.

కొన్నాళ్ళు గడిచాయి. ఆ తర్వాత ఒకరోజు మన ఒంటెల కాపరికి తన ఒంటె ఎలా ఉందో చూద్దామనిపించింది. వెంటనే దివాణానికి బయలుదేరి వెళ్ళాడు. అక్కడ ఉన్న ఒంటెల్లో తన ఒంటెను గుర్తు పట్టడానికే కొంత ఇబ్బంది పడ్డాడు. తీరా గుర్తు పట్టేసరికి అతగాడి గుండె ఆగిపోయినంత పనైంది. ఆ ఒంటె వీపు మీద, పొట్టకు ఇరువైపులా కాల్చిన మచ్చలున్నాయి. ఈ మచ్చలేమిటని అక్కడి కాపలాదారుడిని అడిగాడు.

ఆ కావలివాడు తాపీగా "ఆ మచ్చలు కాల్చితే వస్తాయి" అన్నాడు.

ఎందుకు కాల్చారని అడిగితే, "ఆ మాత్రం తెలియదా? ఇక్కడి ఒంటెల్ని అరబ్బీ వర్తకులు తరచూ తమ సరుకులను రవాణా చేయడానికి రాజుగారి దగ్గర లీజుకి తీసుకుంటారు. దారి మధ్యలో నీరు దొరకనప్పుడు ఈ ఒంటెల శరీరాలనుండి రక్తనాళాల్ని కోసి వాటి నుండి కావలసిన రక్తాన్ని పీల్చుకుని ఆ తర్వాత మళ్ళీ వాటిని మూసేయడానికి అక్కడ కాల్చి వాత పెడతారు. కొన్నాళ్ళ తర్వాత ఇక తట్టుకోలేని పరిస్థితి వస్తే అప్పుడు ఆ ఒంటె చచ్చిపోతుంది. ఇది మామూలే. ఆ మాత్రం తెలియదా?" అన్నాడు.

ఠారెత్తిపోయిన మన ఒంటెల కాపరి తిన్నగా రాజుగారిని దర్శనం చేసుకున్నాడు. తాను కానుకగా ఇచ్చిన మేలుజాతి ఒంటెకు పట్టిన దుర్గతి గురించి మనవి చేసుకున్నాడు.

రాజుగారు అంతా విని "చూడు బాబూ! కానుక ఇవ్వడం వరకూ నీ వంతు. ఆ తర్వాత దానిని సాకడం ఎలా అన్నది నా ఇష్టం. ఏం? నీ ఒక్క ఒంటె రక్తాన్నే వాళ్ళు తాగుతున్నారా? ఏ ఒంటెకైనా అలాగే చేస్తారు. " అని బదులిచ్చాడు.

"మీరు ప్రభువు. మీకు అన్ని అధికారాలూ ఉన్నాయి. మీరు ఆ వర్తకులు చేసే దురాగతాన్ని ఆపలేరా?" అని ఒంటెల కాపరి దీనంగా అడిగాడు.

దానికి రాజు బిగ్గరగా నవ్వి "ఓరి వెర్రివాడా! నన్ను అధికారంలో కూర్చోబెట్టిందే ఆ వర్తకులు. వాళ్ళని కాదని నేను ఈ సింహాసనం మీద కొనసాగగలనా? అసాధ్యం." అన్నాడు.

"అటువంటప్పుడు ఆ వర్తకులనే స్వంతంగా ఒంటెల్ని కొనుక్కుని వాటిని తమ ఇష్టం వచ్చినట్టు చేసుకోమని తమరు చెప్పవచ్చు కదా?" అని రెట్టించేడు కాపరి.

"ఎంత అమాయకుడివయ్యా నువ్వు? ఎవరైనా స్వంత ఒంటె రక్తాన్ని తాగి దానిని తామే చంపుకుంటారా? ప్రభుత్వపు ఒంటె రక్తాన్ని తాగితే అది చచ్చినా వాళ్ళకి నష్టం ఉండదు. అందుకే నా దగ్గర వాటిని లీజుకి తీసుకుంటారు. అవి ఇంకా ప్రాణాలతో ఉన్నప్పుడే తిరిగి అప్పజెప్పేస్తారు. ఇక్కడికి వచ్చాకనే అవి చచ్చిపోతాయి. అదీ కథ" అన్నాడు రాజుగారు.

చేసేదేమీ లేక ఆ ఒంటెల కాపరి ఏడ్చుకుంటూ ఇంటిదారి పట్టేడు.

"కథ అయిపోయింది నాయనా" అన్నాను.

సీరియస్‌గా మొహం పెట్టి మా మనవడు "సరేలే" అని ముక్తసరిగా బదులిచ్చాడు.

"ఈ కథ నీకు నచ్చిందా?" అని అడిగాను.

"ఏవిఁటి నచ్చేది? ఆ ఒంటెల కాపరి అంత వెర్రిబాగులవాడు ఎవరైనా ఉంటారా? ఎవడో రాజప్రతినిధి వచ్చి చెప్పగానే నమ్మేసి మేలుజాతి ఒంటెను రాజుగారికి అప్పజెప్పేస్తాడా?"

"ఉండకేం నాయనా! మన ఊర్లోనే ఉన్నారు. అప్పుడేమో ఉక్కు ఫాక్టరీ కడితే ఊరంతా బాగుపడుతుందని చెప్పగానే తమ భూముల్ని మారు మాట్లాడకుండా అప్పజెప్పేశారు. ఉద్యోగాలిచ్చే బదులు ఆర్ కార్డులిస్తే అవే ఉద్యోగాలన్నంతగా సంబరపడిపోయారు. ఇప్పుడేమో స్టీల్ ప్లాంట్‌ను కాపాడతాం అని చెప్పగానే రికార్డు మెజారిటీతో గెలిపించారు. గెలిచినవాళ్ళు ఇప్పుడు ఆ ప్లాంటును అరబ్బీ వర్తకులలాంటి కాంట్రాక్టర్లకి అప్పజెప్పబోతున్నారు. వాళ్ళకి ఈ స్టీల్ ప్లాంట్ ఒంటె రక్తమే కదా రుచి. ఆ ఒంటె లాగానే ఈ ప్లాంట్ కూడా ప్రభుత్వానిదే. కాని దాని లాభాలు, సంపద అంతా మాత్రం ఆ కాంట్రాక్టర్లది. ఏమీ చేతకాని ఆ ఒంటెల కాపరిలాగా మిగిలిపోవాలని గెలిచిన నాయకులు కోరుకుంటున్నారు." అని నా సతీమణి తన భాష్యం చెప్పింది.

"ఇంత మోసం, అన్యాయం జరుగుతూంటే ఆ జనాలు ఊరుకుంటారా అత్తయ్యా?" అని అడిగింది మా కోడలు.

"ఏంటి తాతయ్యా! అన్ని కథల్లోనూ హీరో గెలుస్తాడు. మరి ఈ కథలో హీరో ఒంటెల కాపరి ఎందుకు గెలవలేదు?" అడిగాడు మనవడు.

"ఒరేయ్! కథ ఇంకా పూర్తి కాలేదు కదా, మన ఊరు వెళ్ళి చూద్దాం. ఒంటెల కాపరి మాటేమిటో గాని, స్టీల్ ప్లాంట్ కథలో హీరోలు మాత్రం ఖచ్చితంగా గెలుస్తారులే" అన్నాను నేను.

★

వృత్తిదారుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

- విశాల ఐక్యతే సమస్యలకు పరిష్కార మార్గం
- వృత్తిదారుల సంక్షేమ చట్టం చేయాలి
- ఎపి గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర మహాసభలో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

వృత్తిదారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు అన్నారు. విశాల ఐక్యతతో ఉద్యమించడం ద్వారానే గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర 7వ మహాసభ ఒంగోలులోని కాపు కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. వృత్తిదారుల సమస్యలు, ప్రభుత్వాల నిర్లక్ష్యం, సహకార రంగం ప్రాముఖ్యతపై చర్చ జరిగింది. ముఖ్యఅతిథి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రూ.వేల కోట్లు ఆదాయం తెచ్చే గొర్రెలు, మేకల పెంపక రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఏటా రూ.1,600 కోట్ల టర్నోవర్ ఉన్నప్పటికీ పెంపకదారుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.200 కోట్లు, రాష్ట్ర ఫెడరేషన్ వద్ద ఉన్న రూ.100 కోట్లు వృత్తిదారుల కోసం వినియోగించకపోవడాన్ని ప్రశ్నించారు. సహకార రంగం ద్వారానే అభివృద్ధి సాధ్యమని, కార్పొరేట్ కంపెనీలకు అనుమతిస్తే వృత్తిదారుల పరిస్థితి మరింత దుర్భరమవుతుందని హెచ్చరించారు. వృత్తిదారుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పార్టీలు ఆ తర్వాత వారిని విస్మరిస్తున్నాయని వివరించారు. సమస్యల పరిష్కారానికి రాజకీయాల కు అతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పూర్వం గ్రామాల్లో పశువుల మేతకు బీడు భూములు ఉండేవని, ఇప్పుడు ఇవి పెత్తందార్ల చేతుల్లోకి వెళ్లిపోయాయన్నారు. రియల్ ఎస్టేట్, సెజ్ పేరుతో ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకోవడం వల్ల పశువులకు మేత, నీరు లేని దుస్థితి ఏర్పడిందన్నారు. గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉడుతా రవీంద్ర మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణలో పోరాటం కొనసాగుతోందన్నారు. మేత, నీటి వనరుల ధ్వంసం వల్ల పెంపకదారులు వలసలు వెళ్లాల్సి వస్తోందని, ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు, దాడులు, పోలీసుల వేధింపులు, దొంగల దాడులు, హత్యలకు గురికావడం జరుగుతోందని తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకదారుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఎపి గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారు పెద్దబ్బాయి మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్, బలం మందులు అందుబాటులో లేవని తెలిపారు. నీలినాలుక, గాలికుంటు వంటి వ్యాధుల నివారణలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందన్నారు. పశుసంవర్ధక శాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడం, ఆరేడు శాఖలు చూసే వ్యవసాయ మంత్రికి బాధ్యత అప్పగించడం వల్ల సమస్యలు పరిష్కారం కాని స్థితి ఏర్పడిందని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా సహకార రంగ ఛైర్మన్ ఎవి.కష్టారావు మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకటై, సంఘానికి దక్కాల్సిన పదవులు, ప్రయోజనాలను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే తమ సమస్యల గురించి మాట్లాడలేదని, పెంపకదారులే సంఘటితమై ప్రభుత్వం మెడలు వంచి నిధులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.రవి మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకదారులకు సహకారం అందిస్తామన్నారు. గంటా శ్రీరామ్, పి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.భాస్కరయ్య, గొర్రెలు, మేకల పెంపకందారుల రాష్ట్ర నాయకులు పి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ జిఒలో మార్పులు చేయాలి

- ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి

ఐఅండ్‌పిఆర్ అడిషనల్ డైరెక్టర్ కె.స్వర్ణలతకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు తదితరులు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ జిఒలో మార్పులు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యాన మంగళవారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులకు పలువురు జర్నలిస్టులు వినతిపత్రాలు అందజేశారు. విజయవాడ బస్సు భవన్‌లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్‌లను ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు తదితర నేతలు కలిసి వినతి పత్రాలు అందించారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ నిమిత్తం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త జిఒ తీసుకురావడం, చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ జారీ నిమిత్తం ఇద్దరు జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఆ జిఒలోని కొన్ని అంశాలను సవరించాలని ప్రతిపాదించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ప్రభుత్వం నియమించే జర్నలిస్టు ప్రతినిధుల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అక్రిడిటేషన్ జారీ విషయంలో ఎంపానల్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారని, అయితే 2016 నుంచి ఆ ప్రక్రియ నిలిచిపోయిందని గుర్తుచేశారు. అందువల్ల ఎంపానల్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను వెంటనే పరిశీలిస్తే ఆ పత్రికల్లోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పొందే వీలుంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన ఆరునెలల్లోపు వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుమించి జాప్యం జరిగితే ఎంపానల్‌మెంట్ పూర్తయినట్లు పరిగణించి రేట్ కార్డు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్హత ప్రమాణం కంటే వారి నియామకాన్ని, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారుల దృష్టికి నేతలు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం

- నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపింది. యూనివర్సిటీలో మంగళవారం ఈగల్ బృందం తనిఖీలు చేసి డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకుంది. నలుగురిని అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి ఈగల్ బృందం తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారంలోని మహీంద్రా యూనివర్సిటీతోపాటు చుట్టుపక్కల మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో మంగళవారం క్యాంపస్‌లో దాడులు చేసింది. ఈ ఆపరేషన్‌లో విద్యార్థులు ఢిల్లీకి చెందిన మహ్మద్ అషార్ జావీద్‌ఖాన్, మణిపూర్‌కు చెందిన నెవీల్ టాంగ్‌బ్రామ్, జీడిమెట్లకు చెందిన అంబటి గణేష్, బుస్సా శివకుమార్‌ను అరెస్టు చేసింది. వారి నుంచి 1.15 కిలోల గంజాయి, 47 గ్రాముల 'ఓజీ' వీడ్, ప్యాకింగ్ పౌచ్‌లు, డిజిటల్ వెయింగ్ మెషిన్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది. ఢిల్లీ నుంచి కొరియర్ ద్వారా డ్రగ్స్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి గంజాయి కొనుగోలు చేసి యూనివర్సిటీలోని విద్యార్థులకు, సూరారంతో పాటు స్నేహితులకు, కావాల్సిన వారికి డ్రగ్స్ విక్రయించేవారు. 'ఓజీ' వీడ్ పిల్స్‌ను సిగరేట్‌లో పెట్టి విక్రయించేవారు. యూనివర్సిటీకి చెందిన 50 మంది విద్యార్థులను ఈగల్ టీమ్ విచారించింది. వారికి డ్రగ్స్ పాజిటివ్ రావడంతో సైబరాబాద్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

ఇండియాలోనే అత్యధిక 'సెల్ఫీ' మరణాలు

న్యూఢిల్లీ : ప్రమాదకర ప్రదేశాల్లో సెల్ఫీలు తీసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్న, గాయపడిన వారు ఎక్కువగా ఉన్న దేశాల్లో ఇండియా మొదటి స్థానంలో ఉంది. సెల్ఫీ సంబంధిత మరణాలు, గాయాలు ఏ దేశంలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయన్న విషయంపై ఇటీవల ఓ సంస్థ అధ్యయనం నిర్వహించింది. దీని ప్రకారం భారత్ మొదటి స్థానంలోనూ, అమెరికా రెండో స్థానంలోనూ ఉంది. 2014 మార్చి నుంచి ఈ ఏడాది మే వరకూ సెల్ఫీ సంబంధింత విషాద ఘటనలపై బార్బర్ లా సంస్థ అధ్యయనం జరిపింది. గూగుల్ న్యూస్‌లో ప్రచురితమైన నివేదికలను ఈ అధ్యయనం ఉపయోగించుకుంది. ఈ అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జరిగిన సెల్ఫీ సంబంధిత ఘటనల్లో భారత్ వాటా 42.1 శాతం. మన దేశంలో 271 సెల్ఫీ సంబంధమైన సంఘటనలు జరగగా వాటిలో 214 మంది చనిపోయారు. 57 మంది గాయాల పాలయ్యారు. రైల్వే పట్టాలు, ఎత్తయిన శిఖరాల వంటి ప్రమాదకరమైన ప్రదేశాలలో సెల్ఫీ ఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి.

అమెరికా విషయానికి వస్తే అక్కడ 45 ఘటనలు జరిగాయి. వాటిలో 37 మంది మరణిస్తే ఎనిమిది మంది గాయపడ్డారు. కాగా 18 మరణాలతో రష్యా మూడో స్థానంలో నిలిచింది. సెల్ఫీ సంబంధమైన 16 మరణాలతో పాకిస్తాన్ నాలుగో స్థానంలోనూ, 13 మరణాలతో ఆస్ట్రేలియా ఐదో స్థానంలోనూ ఉన్నాయి. ఇండోనేషియా, కెన్యా, బ్రిటన్, స్పెయిన్, బ్రెజిల్ దేశాలలోని ప్రమాదకరమైన సెల్ఫీ పాయింట్ల కారణంగా కూడా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

రైతులను మోసగిస్తున్న పాలకులను ఎండగట్టాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రైతులను వివిధ రూపాలలో యూరియా, గిట్టుబాటు ధర, పత్తి దిగుమతి లాంటి విషయాలలో అన్ని కోణాలలో మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఢిల్లీ ఎర్రకోట నుండి ఆగస్టు 15న దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాటల శబ్దం ఆగక ముందే కేంద్ర ఆర్థిక శాఖ రైతులపై భారాలు వేసే ప్రయత్నం చేసిందన్నారు. ఈ మేరకు పత్తిపై దిగుమతి సుంకం తగ్గిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో బాగా పత్తి పండించే జిల్లా కర్నూలు జిల్లా అని, దానివల్ల బాగానష్టపోయే జిల్లా కూడా కర్నూలని అన్నారు. విదేశాల నుండి దిగుమతయ్యే పత్తిమీద ఉన్న 11శాతం సుంకాన్ని రద్దు చేయడం ద్వారా ఇబ్బడి ముబ్బడిగా పత్తి దిగుమతి అయి, దేశంలో ఉన్న పత్తి రైతులను నాశనం చేస్తుందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర పాలకులే కారణమన్నారు. కేంద్రం బడ్జెట్లో ఎరువుల ధరల మీద సబ్సిడీ తగ్గించిందని, దీనివల్ల సబ్సిడీ మీద పెట్టే నిధులు తగ్గిపోతాయన్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్‌కు ఆశపడి రాష్ట్రం ప్రకృతి వ్యవసాయం పేరుతో ఎరువులు వాడకండి అంటుందన్నారు. వాడకండి అంటే వినరు కాబట్టి ఎరువులే లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులే యూరియాను దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అనేకచోట్ల రైతుల చేతుల్లో ఉన్న వందల ఎకరాల సాగు భూమిని వివిధ కారణాలు చెప్పి, పరిశ్రమల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేస్తుందన్నారు. నెల్లూరు జిల్లా కరేడులో 16 వేల జనాభా, 18 గ్రామాలు, 11 వేల ఎకరాల భూమి ఉంటే భూమి నంత ఒక్క శిరిడి సాయి కంపెనీకి అప్పజెప్పారన్నారు. రైతులంతా భూములు కాపాడుకోవడం కోసం పోరాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. రైతులందరికీ యూరియా సరఫరా కోసం, గిట్టుబాటు, దిగుమతి సుంకాల ఎత్తివేత, రైతుల భూములు లాక్కోవడానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.

7న శ్రీవారి ఆలయం మూత

ప్రజాశక్తి - తిరుమల

చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7 మధ్యాహ్నం 3.30 గంటల నుండి సెప్టెంబర్ 8 ఉదయం 3 గంటల వరకు దాదాపు 12గంటల పాటు తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు టిటిడి పేర్కొంది. సెప్టెంబర్ 7న ఆదివారం రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై సెప్టెంబర్ 8న సోమవారం వేకువజామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి ఆరు గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం పున్నప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 7న ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. అన్నప్రసాద వితరణ కేంద్రాలు మూతబడనున్నాయి. సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణీ పున్నప్రారభమవుతుంది. భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా టీటీడీ అన్నప్రసాదం విభాగం ఆధ్వర్యంలో 30 వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబర్ 7 సాయంత్రం 4.30 గంటల నుండి పంపిణి చేయనున్నారు.

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఏ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HHLVJW00205667 1. ధనిరెడ్డి వెంకటపద్మావతమ్మ 2. యట్లావు లక్ష్మీ నారాయణ రెడ్డి	ఫ్లాట్ నం. ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, సాయి నరసింహ నిలయం, డి. బ్లాక్, డోర్ నం. 12-8 దగ్గర, ఆర్.ఎస్.నం. 89/2, యనమలకుదురు గ్రామం మరియు గ్రామ పంచాయత్, పెనమలూరు మండలం, కృష్ణా- 521137, ఆంధ్రప్రదేశ్.	04.07.2025	22.07.2025 నాటికి రూ. 21,19,050.59/- (ఇరవై ఒక్క లక్షల పందొమ్మిది వేల యాభై రూపాయలు మరియు యాభై తొమ్మిది పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీ కరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్నీ చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ కోసం
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
స్థలం : కృష్ణా
అధీకృత అధికారి

AUTHUM
ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 707, రహేజా సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్, నారిమన్ పాయింట్, ముంబయి-400021,
Ph.: (022) 6747 2117 Fax: (022) 6747 2118 E-mail: info@authum.com
డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL") (10.05.2024 నాటి ఎన్‌సిఎల్‌టి ఆర్డర్ ప్రకారం AIILకు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("RCFL") నుండి రుణ వ్యాపారాన్ని డిమర్జర్ అనుసరించి రిజల్టింగ్ కంపెనీ) నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము, తెలియజేయునది ఏమనగా ఆర్థిక సహాయం పొందినప్పటికీ, బకాయి తేదీల ప్రకారం వడ్డీ మరియు ఆసలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు వివిధ డిఫాల్ట్ చెందియున్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం AIIL పుస్తకాల్లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీలలో ఖాతాను నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినది. పరిణామంగా, AIIL యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసుల స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసుల్లో పేర్కొన్న మొత్తం కాంట్రాక్చువల్ రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు చెల్లించు తేదినాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతోసహా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీతలు/ హామీదారులను తాకట్టుదారులను కోరుతూ సర్ఫేసి చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదీలపై డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. నోటీసులు వారి చివరగా తెలిసిన చిరునామాలకు జారీచేబయడినవి మరియు అవి చేరకుండానే వెనుదిరిగినవి మరియు కాబట్టి, వారికి దీని గురించి బహిరంగ ప్రకటన రూపంలో తెలియజేస్తున్నాం.

క్ర. సం.	లోన్ నెం./ రుణగ్రహీత పేరు / చిరునామా	సహ-రుణగ్రహీత మరియు హామీదారుపేరు, డైరెక్టర్ పేరు	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	రుణ మొత్తం
1	RLLRVIJ000302638 రవి ఏజెన్సీస్, డోర్ నెం.19-6, డాక్టర్ కృష్ణారావు హాస్పిటల్ రోడ్, ఇబ్రహీంపట్నం గ్రామం మరియు మండలం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.	ఎఎన్‌ఆర్ రెస్టారెంట్ & బార్, అద్దేపల్లి జనార్ధనరావు, అద్దేపల్లి జగన్ మోహన్ రావు, సంకా జయప్రద, అద్దేపల్లి విజయలక్ష్మి, కపలవాయి శుభ భారతి	23.12.2022	21.08.2025	13.08.2025 నాటికి రూ.2,86,56,186/- (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల యాభై ఆరు వేల వందల ఎనభై ఆరు మాత్రమే)	రూ. 1,25,00,000/- (రూపాయిలు ఒక కోటి ఇరవై ఐదు లక్షలు మాత్రమే).

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఆస్తి చిరునామా: 1) ఇబ్రహీంపట్నం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం.195/5ఏ లోని విస్తీర్ణం 162 చ.గ.లు, అసెస్‌మెంట్ నెం. 4741, 4742, డోర్ నెం.19-6తో ఆర్‌సిసి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం భాగం, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీలో, విజయవాడ, కృష్ణా జిల్లా పరిధిలో కలదు. ఈ క్రింది సరిహద్దులతో: తూర్పు: 33 అ.ల పంచాయతీ రోడ్డు, దక్షిణం: నడకుదిటి అప్పారావు, పూర్ణచంద్రరావు ఆస్తి, పడమర: 33 అ.ల పంచాయతీ రోడ్డు, ఉత్తరం: లింగమనేని లక్ష్మీ నారాయణ ఆస్తి. **2)** డోర్ నెం.5-68 తో కూడిన 338.8 చ.గ.ల విస్తీర్ణంలోని బిల్డింగ్ మరియు స్థలం మొత్తం భాగం, అసెస్‌మెంట్ నెం.438, ఆర్‌సిఎం స్కూల్ బజార్, ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన గ్రామకంఠం, సబ్-రిజిస్ట్రీ ఇబ్రహీంపట్నం పరిధిలోని, విజయవాడ, కృష్ణా జిల్లా పరిధిలో కలదు సరిహద్దులు: తూర్పు: అద్దేపల్లి జగదీష్ ఆస్తి-100 లింకులు, దక్షిణం: పంచాయతీ పెద్ద బజార్-70 లింకులు, పడమర: పంచాయతీ గల్లీ బజార్-100 లింకులు, ఉత్తరం: పంచాయతీ గల్లీ బజార్-70 లింకులు.

పై పేర్కొన్న పరిస్థితుల్లో, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు తదుపరి మరియు వర్తించు చార్జీలతో పైన పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించమనీ పై పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడుతున్నది విఫలం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) మరియు అందులోని వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనం తీసుకొనుటతోపాటుగా సెక్యూర్డు ఆసెట్స్ పై ఈ నోటీసు 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డు క్రెడిటార్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా నోటీసులో సూచించిన అతని సెక్యూర్డు అసెట్స్‌లో బదిలీ, లీజు లేదా ఇతరత్రా రూపంలో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 26-08-025,
ప్రదేశం: ఇబ్రహీంపట్నం
అధీకృత అధికారి,
ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

భౌతిక స్వాధీనత నోటీసు
ICICI Bank
శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10 మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068

దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	వసీం అక్రం ఎమ్‌డి/ సయ్యద్ రాబియా LBHYD00006977039/ LBHYD00006980894/ LBHYD00006982530/ TBHYD00006748651	'ఏ' షెడ్యూల్ : కృష్ణాజిల్లా, మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామం తాలూక, పునాదిపాడు గ్రామ పంచాయతీ ఏరియా, పైన పేర్కొన్న విధంగా ఆస్తి నాకు బదిలీ చేయబడింది మరియు ఆ తేది నుండి నేటి వరకు యాజమాన్యం యొక్క అన్ని సంపూర్ణ హక్కులు నాకు బదిలీ చేయబడ్డాయి, మరియు ఈ రోజు మీకు అమ్మబడిన ఆస్తితో స్వాధీనం, పునాదిపాడు గ్రామం రీ సర్వే నం.312/6, మొత్తం ఏరియా 1554.73 చ.గ.లు. పడమర వైపు 1445.83 చ.గ.లు. ఆస్తి మరియు దీని సరిహద్దులు : తూర్పు : కెనాల్ గట్టు కొంత మేరకు మరియు మద్దుల శివరామకృష్ణ ప్రసాద్ ఆస్తి కొంత మేరకు, దక్షిణం : విజయవాడ- మచిలీపట్నం రోడ్డు, పడమర : చలపతి రాఘవయ్య ఆస్తి, ఉత్తరం : చలావధి రాఘవయ్య ఆస్తి, ఉత్తరం : చలావధి లక్ష్మీ నరసమ్మ ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల స్థలం మధ్య 1445.83 చ.గ.లు. స్థలం యొక్క పేర్కొనబడని మరియు అవిభక్త ఉమ్మడి హక్కు 36.14 చ.గ.లు. కు సమానమైన చ.మీ.లు.'బి' షెడ్యూల్ : పై షెడ్యూల్ 'ఏ' ఆస్తి లో నిర్మించబడిన "శివరామ్ టవర్స్" అపార్టుమెంట్ భవనం మరియు రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-4, ఈ ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : మెట్లుమరియు కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ నాలుగు సరిహద్దుల ఫ్లాట్ మధ్య 717 చ.అ.లు. ప్లింత్ ఏరియా 120 చ.అ.లు. సాధారణ ఏరియా, డో.నం.5-138, మూల్యాంకనం నం.938 కరెంటు సర్వీస్ నం.6521119003713/ భౌతిక స్వాధీనతా తేది : 22.08.2025	29/11/2024 Rs. 32,51,911.22/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 26 అగస్టు, 2025
ప్రదేశం : కృష్ణ
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఐఎన్ : U65923K12010PIC039179
యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.
డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567 మా నమోదిత కార్యాలయం ఉంది మరియు వివిధ ప్రదేశాలలో దీని శాఖా కార్యాలయాలు ఉన్నాయి, కంపెనీల యాక్ట్ 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై యాక్ట్ గా సూచించబడుతుంది) యొక్క సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1) యొక్క క్లాజ్ (ఎమ్) యొక్క సబ్ క్లాజ్ (4) అర్థం ఆర్థిక సంస్థ నం.ఎస్.ఓ.3466 (ఇ)తో చదువుతూ నిర్మాణం మరియు / లేదా నివాస యూనిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది మరియు దిగువ కాలమ్ నం.2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీతలు ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ నుండి రుణం పొందినట్లు పేర్కొన్న చార్ట్ తేది 18 డిసెంబర్, 2015న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ద్వారా జారీ చేయబడింది మరియు ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ గా ఉన్న ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సర్ఫేసి యాక్ట్ క్రింద, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 2తో చదువుతూ సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తంతో పాటు దానిపై తదుపరి వడ్డీతో చెల్లించమని రుణగ్రహీత/సహ రుణగ్రహీతలను పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే వివిధ కారణాల వల్ల కొందరికి నోటీసులు అందజేయలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కొరకు ఈ పబ్లిక్ నోటీసు ద్వారా పేర్కొన్న రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీతల పేరు/ ఎల్ఎఎన్/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం
1	పోతర్లంక గాయత్రి, పోతర్లంక ప్రసన్న కుమార్, పోతర్లంక శాంతయ్య/ / MHL00310013303/ విజయవాడ	ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521211, ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, ఆగిరిపల్లి మండలం, సగ్గూరు గ్రామ పంచాయతీ ఏరియా, సగ్గూరు గ్రామం, ఆర్.ఎస్.నం.136, డో.నం.1-129 మూల్యాంకనం నం.122 రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 242 చ.గ.లు. కలిగి ఉన్న ఆర్.సి.సి. రూఫ్డ్ భవనం. తూర్పు : పంచాయతీ రోడ్డు, పడమర : చిట్టిపోతులం 'వెంకట సుబ్బయ్య' ఆస్తి, దక్షిణం : మల్లంపల్లి ఆదం ఆస్తి, ఉత్తరం : పంచాయతీ రోడ్డు.	10-08-2025	11-08-2025 & Rs.561685/-

గమనిక, ఈ నోటీసును ప్రచురించిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు వ్యతిరేకంగా ఇక్కడ చూపిన మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని పిలుస్తూ పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా చట్టం మరియు ఇక్కడ రూపొందించిన నియమాల క్రింద సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు ఆస్తులపై సెక్యూరిటీ ఇంట్రస్ట్ అమలు చేయడం కోసం ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సెక్షన్ 13(4) ని తీసుకోవలసి ఉంటుంది. సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8) లో వివరించిన విధంగా విక్రయం, పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోగలరు.

తేది : 27.08.2025 ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

భౌతిక స్వాధీనత నోటీసు
ICICI Bank
శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10 మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068

దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కృష్ణ తేజ గానుగపతి/ స్వాతి గానుగపతి/ LBVJW00005946069/ LBVJW00005949264	షెడ్యూల్ : కృష్ణాజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెనుమలూరు మండలం, పెనుమలూరు గ్రామ పంచాయతీ, పెనుమలూరు గ్రామం, ఉన్న అసలైన హక్కులు, మీకు అమ్మబడిన ఈ ఆస్తితో స్వాధీనం, ఆస్తి వివరాలు : 1వ అంశం : పెనుమలూరు గ్రామ రీ సర్వే నం.221, 209 చ.గ.లు. ఓపెన్ స్థలంతో ఆర్‌సిసి షెడ్ మరియు దీని సరిహద్దులు : తూర్పు : నిమ్మగడ్డ రంగారావు మిగిలిన స్థలం 22.3 చ.అ.లు., 2వ అంశం స్థలం 10 అ.లు. మొత్తం= 32.3 చ.అ.లు. దక్షిణం: కిలారు వెంకట సత్యనారాయణ స్థలం 58.3 చ.అ.లు., పడమర : కిలారు వెంకట సత్యనారాయణ స్థలం 32.3 చ.అ.లు., ఉత్తరం : కిలారు ఉమా మహేశ్వరరావు స్థలం 58.3 చ.అ.లు. ఈ సరిహద్దుల ఓపెన్ స్థలం మధ్య 209.6 చ.గ.లు. కు సమానమైన 175.24 చ.మీ.లు. 2వ అంశం : పెనుమలూరు గ్రామం రీ సర్వే నం.221, ఉన్న హక్కులు 55.88 చ.గ.లు. స్థలం మరియు దీని సరిహద్దులు : తూర్పు : చోడవరం నుండి జెడ్‌పి రోడ్డు 10 అ.లు., దక్షిణం : నిమ్మగడ్డ రంగారావు మిగిలిన స్థలం 50.3 అ.లు., పడమర : 1వ అంశం స్థలం 10 అ.లు., ఉత్తరం : కిలారు ఉమా మహేశ్వరరావు స్థలం 50.3 అ.లు. ఈ సరిహద్దుల ఓపెన్ స్థలం మధ్య 265.48 చ.గ.లు. కు సమానమైన 221.96 చ.మీ.లు. ఈ మొత్తం స్థలం డో.నం.3-83/1 ఎసిసి షెడ్ తో మూల్యాంకనం నం.856 కరెంటు సర్వీస్ నం.6521354007380/ భౌతిక స్వాధీనతా తేది : 22.08.2025	08.10.2024 Rs. 60,27,652.02/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 26 అగస్టు, 2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

SBFC
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీస్: యూనిట్ నెం.103, మొదటి అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, విలేజ్ చాకల, అంధేరి-కూర్లా రోడ్, అంధేరి(ఈస్ట్), ముంబయి-400059.
డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము, తెలియజేయునది ఏమనగా ఆర్థిక సహాయం పొందినప్పటికీ, బకాయి తేదీల ప్రకారం వడ్డీ మరియు ఆసలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీతలు/తాకట్టుదారులు వివిధ డిఫాల్ట్ చెందియున్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం **ఎస్‌బిఎఫ్‌సి** పుస్తకాల్లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీలలో ఖాతాను నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినది. పరిణామంగా, **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("సర్ఫేసి చట్టం") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసుల్లో పేర్కొన్న మొత్తం కాంట్రాక్చువల్ రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు చెల్లించు తేదినాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతో సహా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీతలు/ తాకట్టుదారులను కోరుతూ దిగువ పేర్కొన్న తేదీలపై డిమాండ్ నోటీసు జారీచేయబడినవి.
నోటీసులు వారి చివరగా తెలిసిన చిరునామాలకు జారీచేబయడినవి మరియు అవి చేరకుండానే వెనుదిరిగినవి మరియు కాబట్టి, వారికి దీని గురించి బహిరంగ ప్రకటన రూపంలో తెలియజేస్తున్నాం.

క్ర సం.	రుణగ్రహీత పేరు/ చిరునామా& ట్రస్ట్ పేరు	నోటీసు & ఎన్‌పిఏ తేది	రుణం మరియు బాకీపడిన మొత్తం	సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరణ
3	1) శ్రీ రావుల వెంకట కృష్ణ నారాయణ, 2) శ్రీమతి కోటేశ్వరి రావుల, 3) శ్రీమతి దాక్షాయిణి రావుల, చిరునామా: ఆర్ఎస్ నెం.157/5, డోర్ నెం.6-189/1, అసెస్‌మెంట్ నెం.2127, గంపలగూడెం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521403.	డిమాండ్ నోటీసు తేదీ: 11 ఏప్రిల్, 2025 ఎన్‌పిఏ తేదీ: 03 ఫిబ్రవరి, 2025	రుణ ఖాతా నెం: SSBFCLAP0000149875 (PR01698680)& '0000103727 (PR01634010) రుణ మొత్తం: రూ. 2102780/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల రెండు వేల ఏడు వందల ఎనభై మాత్రమే) దీనిలో ఫెసిలిటీ అగ్రిమెంట్ నెం.SBFCLAP0000149875 (PR01698680) ఆధారంగా రూ.595780/- & ఫెసిలిటీ అగ్రిమెంట్ నెం.0000103727 (PR01634010 ఆధారంగా రూ.1507000/- (రూపాయలు పదిహేను లక్షల ఏడు వేలు మాత్రమే) రుణ బకాయి మొత్తం: 27 జూన్, 2025 నాటికి రూ.2359865/- (రూపాయలు ఇరవై మూడు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల అరవై ఐదు మాత్రమే) ప్లస్ 28 జూన్, 2025 తేదీ నుండి వర్తించని వడ్డీ.	గంపలగూడెం, రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతీ, గంపలగూడెం మండలం, తిరువూరు ఎస్‌ఆర్‌ఓ పరిధిలో, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521 40 పరిధిలోని సర్వే నెం.157/5లోని షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎక 0.04 సెంట్లు లేదా 193.6 చ.మీ.ల విస్తీర్ణపు స్థలం మరియు ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం.6-189/1 (అసెస్‌మెంట్ నెం.2127) మొత్తం భాగం మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: గోపిశెట్టి సర్వేశ్వర రావు మరియు గోపిశెట్టి పూర్ణ చంద్ర రావు స్థలం, దక్షిణం: గోపిశెట్టి సర్వేశ్వర రావు మరియు గోపిశెట్టి పూర్ణ చంద్ర రావు స్థలం, తూర్పు: 9'-00" అ.ల వెడల్పు రోడ్డు, పడమర: కరారు సత్యనారాయణ స్థలం మరియు ఇల్లు.
7	1) మెసర్స్ హోసన్న బైక్ జోన్, 2) నరేష్ కుమార్ ఉప్పుతల, 3) ఉప్పుతల శివ పార్వతి, ఇంటి నెం.32-26-52, ఆంధ్ర బ్యాంక్ ఏటిఎం ఎదురుగా, ఏలూరు రోడ్, మాచవరం, విజయవాడ- 520004. ఇక్కడ కుడా: 1ఎ) మెసర్స్ హోసన్నా బైక్ జోన్, డోర్ నం.32-26-52, బ్లాక్ నెం.23, ఎన్‌టిఎస్ నెం.4, పాత అసెట్ నెం.24753, కొత్త అసెట్ నెం.203782, ఎం.వార్డ్ 27/సి, ఆర్‌వార్డ్ నెం.16, ఆంజనేయస్వామి ఆలయం పక్కన, ఏలూరు రోడ్, మాచవరం, ఎఎంసి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.	డిమాండ్ నోటీసు తేదీ: 28 మే, 2025 ఎన్‌పిఏ తేదీ: 6 మే, 2025	రుణ ఖాతా నెం: 4021060000030580 (PR00728143) తేది.28 నవంబర్, 2019 & 4021060000015120 (PR00621378) తేది.31 అక్టోబర్, 2018 రుణ మొత్తం: రుణ ఖాతా నెం: 4021060000030580 (PR00728143) కొరకు రూ 7,00,000.00/- (రూపాలయు ఏడు లక్షలు మాత్రమే) & రుణ ఖాతా నెం. 4021060000015120 (PR00621378) కొరకు రూ.40,00,000.00/- (రుపాయలు నలభై లక్షలు మాత్రమే) రుణం బకాయి మొత్తం: 28 మే 2025 నాటికి రూ.53,42,679/- (రూపాయలు యాభై మూడు లక్షలు(లు) నలభై రెండు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే)	మొత్తం ఆస్తి భాగం 1) మొత్తం 728 చ.గ.ల విస్తీర్ణపు స్థలంలోని 30.435 చదరపు మీటర్లకు సమానమైన 36.40 చదరపు గజాల ఆస్తిని కలిగి ఉన్న విభజించబడని పేర్కొనబడని ఉమ్మడి విస్తీర్ణం, వార్డు నెం.23, విజయవాడ పట్టణంలోని మాచవరం జాగిర్‌లోని అన్‌సర్వే డ్రె బ్లాక్ నెం.14 మరియు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు విజయవాడ కృష్ణా జిల్లాలోని గుణదల ఎస్‌ఆర్‌ఓ పరిధిలో ఉంది మరియు సరిహద్దులో ఉంది. ఈ క్రింది సరిహద్దులు: ఉత్తరం వైపు: ఏలూరు రోడ్డు/కార్ల్‌మాక్స్ రోడ్డు, దక్షిణం వైపు: ఆస్తి సిహెచ్.వెంకటేశ్వరరావుకు చెందినది, తూర్పు వైపు: సాంబశివరావుకు చెందిన ఆస్తి, పడమర వైపు: హుస్సేన్ స్ట్రీట్ అనే మున్సిపల్ రోడ్డు. 2) డోర్ నెం.32-26-52తో 30 చ.గ.లు లేదా 25.08 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో నిర్మించిన స్థలంతోపాటుగా గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తు కలిగిన ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్, ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర, కార్ల్ మార్క్స్ రోడ్డు (ఏలూరు రోడ్డు, అసెస్‌మెంట్ నెం: 4753(పాతది), 24753(కొత్తది), పాత వార్డ్ నెం: 31లో, కొత్త వార్డ్ నెం: 27/సి, రెవెన్యూ వార్డ్ నెం: 16, బ్లాక్ నెం: 23, ఎన్‌టిఎస్ నెం: 4, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ మరియు జిల్లా రిజిస్ట్రార్ (తూర్పు), విజయవాడ, కృష్ణా జిల్లా పరిధిలో కలదు మరియు ఈ క్రింది సరిహద్దుల ద్వారా సరిహద్దులుగా: ఉత్తరం వైపు: కార్ల్ మార్క్స్ రోడ్డు/ఏలూరు రోడ్డు, దక్షిణం వైపు: లోకిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి చెందిన ఆస్తి, తూర్పు వైపు: లోకిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి చెందిన ఆస్తి, పడమర వైపు: పులపర్తి మాలకొండయ్యకు చెందిన ఆస్తి.

పై పేర్కొన్న పరిస్థితుల్లో, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు తదుపరి మరియు వర్తించు చార్జీలతో పైన పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించమనీ పై పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడుతున్నది విఫలం చెందినచో, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు అందులోని వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనం తీసుకొనుటతోపాటుగా సెక్యూర్డు ఆసెట్స్ పై ఈ నోటీసు 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడును.
సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డు క్రెడిటార్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా నోటీసులో సూచించిన అతని సెక్యూర్డు అసెట్స్‌లో బదిలీ, లీజు లేదా ఇతరత్రా రూపంలో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.
తేది: 27-08-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి,
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

23 ఏళ్ల తర్వాత భారత్‌లో చెస్ వరల్డ్ కప్

- అక్టోబర్ 30 నుంచి గోవాలో ప్రారంభం

న్యూఢిల్లీ: భారత్‌లో 23ఏళ్ల తర్వాత మరోసారి ప్రతిష్టాత్మక చెస్ వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమివ్వనుంది. గోవా వేదికగా అక్టోబర్ 30 నుంచి ప్రపంచ చదరంగం పోటీలు జరగనున్నాయి. భారత్‌కు చెస్ వరల్డ్ కప్-2025 హక్కులు దక్కినట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. చివరిసారిగా 2002లో తొలిసారి వరల్డ్ కప్ హైదరాబాద్ వేదికగా జరిగాయి. టైటిల్ విజేతగా విశ్వనాథన్ ఆనంద్ నిలిచాడు. ఈ ఏడాది భారత్ వేదికగా జరుగబోయే చెస్ వరల్డ్ పోటీల్లో ప్రపంచ నలుమూలల నుంచి 206 మంది పోటీపడనున్నారు. ఎనిమిది రౌండ్లలో గెలుపొందిన వారు నాకౌట్‌కు అర్హత సాధిస్తారు. అయితే.. ఆనావాయితీ ప్రకారం టాప్-50లో ఉన్న క్రీడాకారులు నేరుగా రెండో రౌండ్ ఆడతారు. ప్రతి రౌండ్‌లో రెండు ఫార్మాట్లలో గేమ్ నిర్వహించనున్నారు. స్కోర్లు సమం అయినప్పుడు టై బ్రేకర్ జరగనుంది. విజేతకు రూ.17కోట్ల ప్రైజ్‌మనీ దక్కనుంది. ఈ వరల్డ్ కప్‌లో అదరగొట్టిన వాళ్లు వచ్చే ఏడాది క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తారు. 'జార్జియాలో ఫిడే వరల్డ్ కప్ విజయవంతంగా పూర్తి అయినందున.. అదే ఉత్సాహంతో ఫిడే వరల్డ్ కప్‌ను గోవాలో నిర్వహించనున్నాం. ఇది నిజంగా చదరంగం ఆటకు సంబంధించిన పండుగ. సుమారు 90 దేశాలకు చెందిన గ్రాండ్‌మాస్టర్లు పోటీ పడనున్నారు. చెస్ చరిత్రలోనే ఇది గొప్ప వేడుకగా నిలిచిపోతుంది' అని ఫిడే అధ్యక్షుడు అర్కాడి వార్కోవిచ్ తెలిపాడు.

రెండోరౌండ్‌కు సింధు, ప్రణయ్

- బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

పారిస్: బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పివి సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలిరౌండ్ పోటీలో 15వ సీడ్ సింధు 23-21, 21-6తో నల్బంటోవా (బల్గేరియా)ను చిత్తుచేసింది. తొలి సెట్ హోరాహోరీగా సాగినా.. రెండో సెట్‌లో ప్రత్యర్థి తేలిపోయింది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-18, 21-15తో ఓల్డరాఫ్(ఫిన్లాండ్)ను ఓడించాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆర్.కపూర్-ఆర్‌ఎస్ గద్దె జంట మూడుసెట్ల హోరాహోరీ పోరులో విజయం సాధించారు. ఈ మ్యాచ్ సుమారు 47నిమిషాలసేపు సాగింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో కపూర్-గద్దె జంట 18-21, 21-16, 21-18తో మకావు(చైనా) జంటను ఓడించారు.

దేశవాళీ సీజన్‌లో త్రిపురకు ఆడనున్న విహారి

'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' మంజూరు

విశాఖపట్నం: టీమిండియా మాజీ ఆటగాడు హనుమ విహారి దేశవాళీ సీజన్‌లో త్రిపురకు ఆడనున్నాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఎసిఎ) అతనికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' మంజూరు చేసింది. దీంతో 2025-26 సీజన్‌లో త్రిపుర తరఫున ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హనుమ విహారి ఆదివారం ఎన్‌ఒసికి దరఖాస్తు చేసుకోగా.. 24గంటల్లోనే అతనికి ఎన్‌ఓసి మంజూరు చేయడం విశేషం. దీంతో విహారి ఎసిఎతో రాజీపడేందుకు సుముఖంగా లేనట్లు సమాచారం.

2023-24 సీజన్ ప్రారంభంలో కెప్టెన్ పదవి నుంచి వైదొలిగిన విహారి.. క్రీడల్లో 'రాజకీయ జోక్యం' కుదురదంటూ ఆరోపించాడు. ఆంధ్ర ప్రిమియర్ లీగ్(ఎపిఎల్)లో అమరావతి రాయల్స్‌కు ఆడిన విహారి.. ఆ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించడంతోపాటు, ఫైనల్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించాడు. ఏడు మ్యాచ్‌ల్లో 299 పరుగులు చేసి, 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపికయ్యాడు. 2018 మరియు 2022 మధ్య 16 టెస్టుల్లో టీమిండియా ప్రాతినిధ్యం వహించిన 31ఏళ్ల విహారి.. 84 దేశీయ మ్యాచుల్లో (ఆంధ్ర తరపున 44, హైదరాబాద్ తరపున 40) ఆడి 14 సెంచరీలు, 32 అర్ధసెంచరీలతో సహా 6168 పరుగులు చేశాడు.

బుడమేరు ముంపు నివారణ శాశ్వత చర్యలకు ఉమ్మడి ఉద్యమం

- ముంపు బాధితుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం
- రూ.10 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్

ప్రజాశక్తి- విజయవాడ

బుడమేరు వరద ముంపు బారి నుంచి శాశ్వతంగా కాపాడుకునేందుకు విజయవాడ నగర ప్రజలు రాజకీయాలకతీతంగా ఉమ్మడిగా ఉద్యమించాలని కోరుతూ ముంపు బాధితుల ఐక్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. బుడమేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అజిత్‌సింగ్ నగర్ షాదీఖానా ఫంక్షన్ హాలులో బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎంవి.ఆంజనేయులు అధ్యక్షత వహించారు. పలు ప్రజా, పౌరసంక్షేమ సంఘాల నేతలు, వివిధ కాలనీల వాసులు, అపార్టుమెంట్స్ అసోసియేషన్లు, ప్రింటింగ్ ప్రెస్‌ల అసోసియేషన్లు, చిన్న పరిశ్రమల అసోసియేషన్లు, చేతివృత్తులు, షాపుల యజమానులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. బుడమేరు ముంపు నివారణకు తక్షణమే శాశ్వత చర్యలు చేపట్టాలని, వెలగలేరు రెగ్యులేటర్‌కు ఎగువన రిజర్వాయర్లు నిర్మించాలని, బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం పెంచి కనీసం 35 వేల క్యూసెక్కుల నీరు కృష్ణా నదిలో కలిసేవిధంగా చూడాలని సమావేశం డిమాండ్ చేసింది. నగరానికి ముంపు లేకుండా వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా మరో అదనపు కాల్వ నిర్మించాలని, బుడమేరు నీటి ప్రవాహ సామర్థ్యం పెంచాలని, దానికి రెండు వైపులా కృష్ణా నదికి నిర్మించిన విధంగా రిటైనింగ్ వాల్ నిర్మించాలని, బుడుమేరులో పూడిక తీయించి రివిటింగ్ చేయించాలని సమావేశం కోరింది. దిగువన ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు నీటి ప్రవాహ సామర్థ్యం పెంచాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగా కేంద్రం రూ.6,880 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసింది. బుడమేరు సమస్యలపై ఈ నెల 30న డాబాకొట్లు సెంటర్లో సిపిఎం నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన కలెక్టరేట్లో జరిగే పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఆయా అసోసియేషన్ల తరఫున వినతిపత్రాలు అందజేయాలని నిర్ణయించింది. ఈ సమావేశంలో పట్టణ పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు, రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, పలు పౌర, ప్రజా సంఘాలు, అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు

నేను తీసుకోను..

- మొన్న తమిళనాడు గవర్నర్, ఇప్పుడు బిజెపి నేత అన్నామలై
- వీరి చేతులమీదుగా మెడల్ అందుకోవడానికి పలువురి నిరాకరణ

చెన్నై : తమిళనాడులో గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకోవడానికి ఓ యువతి నిరాకరించిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. తాజాగా బిజెపి నేత అన్నామలై చేతుల మీదుగా మెడల్ అందుకోవడానికి ఓ ఆటగాడు నిరాకరించాడు.

ఈ నెల 13న తిరునల్వేలిలో మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం 32వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి చాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్ ఆర్ ఎన్ రవి.. ఒక్కో విద్యార్థికి డిగ్రీ పట్టా అందజేశారు. ఎంబిఎ విద్యార్థిని జీన్ రాజన్ గవర్నర్ నుంచి పట్టా తీసుకోవడానికి నిరాకరించింది. పక్కన ఉన్న వర్సిటీ విసి నుంచి సర్టిఫికెట్ స్వీకరించిన విషయం తెలిసిందే.

ఇటీవల 51వ రాష్ట్రస్థాయి షూటింగ్ గేమ్స్ జరిగాయి. ఇందులో తమిళనాడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజన్ కుమారుడు సూర్య రాజ బాలు పతకం గెలుపొందారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు మెడల్స్ బహూకరించారు. ఆటగాడు సూర్య మెడలో అన్నామలై పతకం వేయబోతుండగా ఆయన పక్కకు తప్పుకున్నాడు. చేతితో దానిని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

మమ్మల్ని దొంగలని పిలుస్తారా.?

- మోడీపై మమత ఆగ్రహం

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్ ప్రజలను దొంగలు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంబోధిస్తున్నారంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ఆ విధంగా పిలిచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పదవిని, యావత్తు రాష్ట్ర ప్రజలను అగౌరవపరుస్తారని ఊహించలేదని అన్నారు. ఈ నెల 22న కొల్‌కతాలో జరిగిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ..'అవినీతి, నేరం టిఎంసికి పర్యాయపదాలు' అని, పశ్చిమ బెంగాల్‌కు ప్రభుత్వానికి పంపే నిధులను టిఎంసి కార్యకర్తలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై మమతా బెనర్జీ స్పందించారు. మంగళవారం బర్ధమాన్ పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ వ్యాఖ్యలు పశ్చిమ బెంగాల్ ప్రజలకు 'అవమానం'గా వర్ణించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిన నిధులను వెనక్కి తీసుకోవడంతో రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందని తెలిపారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ 'వలస పక్షిలాగా' మోడీ పశ్చిమ బెంగాల్‌కు వస్తారని విమర్శించారు. 'కేంద్రం ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చాము. అయినప్పటికీ రాష్ట్రానికి నిధుల చెల్లింపును నిలిపివేసి పశ్చిమ బెంగాల్‌ను 'దొంగ' అని పిలుస్తున్నారు. అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి కేంద్రం 186 బృందాలను పశ్చిమ బెంగాల్‌కు పంపారు. అయినా ఏమీ కనుగొనలేదు. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ఒక విద్యార్థి సున్నా మార్కులు రావడాన్ని ఎలా అంగీకరిస్తాడు? ఈ అవమానాన్ని మేము సహించం' అని మమత పేర్కొన్నారు.

ఓటు వేసే హక్కు కోల్పోతే, రాజ్యాంగాన్ని రక్షించుకోలేం

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

పాట్నా: గతంలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాటి తేదీని ఎన్నికల కమిషన్ (ఇసిఐ)కు బదులు బిజెపినే నిర్ణయిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి జరుగుతున్న యత్నాలపై ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. 'ఓటరు అధికార యాత్ర'లో భాగంగా బీహార్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌డిఎ ప్రభుత్వం మరో 40 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లయినా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేళ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బిజెపి విజయం సాధించిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా బ్లాక్ ఎంత దూరమైనా వెళ్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదని, అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే.. రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు.

"నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బిజెపి నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ నిశబ్ధంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది" అని రాహుల్ అన్నారు.

బీహార్‌లో ఓటరు అధికార యాత్రలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, ప్రియాంకా గాంధీ

రాహుల్ యాత్రలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి..

బీహార్‌లో మంగళవారం జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు.

అమెరికా ఆంక్షలతో... అడియాసలైన ట్రక్ డ్రైవర్ల ఆశలు

న్యూఢిల్లీ : విదేశీ ట్రక్ డ్రైవర్లకు వర్క్ వీసాలు, వాణిజ్య డ్రైవింగ్ లైసెన్సుల (సిడిఎల్) జారీని అమెరికా నిషేధించడంతో మన దేశంలో వేలాది యువకుల ఆశలు, ఆకాంక్షలకు విఘాతం ఏర్పడే పరిస్థితి తలెత్తింది. ముఖ్యంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోని ట్రక్ డ్రైవర్లకు అమెరికా నిషేధం శరాఘాతమే. ఎందుకంటే అమెరికాలో ట్రక్కులు నడుపుతూ ఆదాయాన్ని పెంచుకోవాలని, గౌరవాన్ని పొందాలని వారు భావిస్తారు. అమెరికా ట్రక్ పరిశ్రమ ఎంతోమంది విదేశీయులను ఆకర్షిస్తోంది. అక్కడ జీతాలు ఎక్కువగా ఉంటాయి. జీవన శైలి సురక్షితంగా ఉంటుంది. ఓపెన్ రోడ్డుపై ప్రయాణంలో వారికి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ కారణాలతో అమెరికా ట్రక్ పరిశ్రమ విదేశీయులను... ముఖ్యంగా భారతీయులను ఆకర్షిస్తోంది. ఇప్పుడు వారి కలలన్నీ కల్లలయ్యాయి. విదేశీ డ్రైవర్లకు వర్క్ వీసాలు, సిడిఎల్‌లు జారీ చేయడంపై ట్రంప్ ప్రభుత్వం తక్షణమే నిషేధం విధించింది. ఈ నిర్ణయం భారతీయ డ్రైవర్లపైన, వలస వెళతామని అనుకుంటున్న వారిపైన ప్రభావం చూపబోతోంది. అమెరికాలో ట్రక్ డ్రైవర్లకు మైలుకు సగటున 0.60-0.70 డాలర్లు ఇస్తారు. రోజుకు ఐదారువందల మైళ్ల ప్రయాణం ఉంటుంది. అంటే ఒక ట్రక్కు డ్రైవరు సగటున నెలకు రూ.4.2 లక్షల నుంచి రూ.6.7 లక్షలు సంపాదిస్తాడు. కొందరు యజమానులు గంటకు రూ.1,680-రూ.2,520 చెల్లిస్తారు. ఇది అనుభవం, ప్రదేశం, యజమానిపై ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా సగటున ఏడాదికి రూ.40 లక్షల జీతం లభిస్తుంది. వాల్‌మార్ట్, అమెజాన్ వంటి కంపెనీలైతే సీజనల్ డ్రైవర్లకు రూ.92 లక్షల వరకూ ఇస్తున్నాయి. పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన ట్రక్కు డ్రైవర్లు... ముఖ్యంగా సిక్కులు అమెరికాలో అధిక సంఖ్యలో పనిచేస్తున్నారు. చట్టబద్ధంగా పనిచేస్తున్న వారిని తక్షణం కలిగే ముప్పు ఏమీ లేనప్పటికీ వీసాల రెన్యువల్ కష్టమవుతుంది. నిషేధం కొనసాగిన పక్షంలో వేలాది మంది భారతీయ ట్రక్ డ్రైవర్లు ఉద్యోగాలనో లేదా భవిష్యత్ అవకాశాలనో కోల్పోతారు.

డెంగీతో చిన్నారి మృతి

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి పట్టణంలోని ఆరవ వార్డుల నివాసం ఉంటున్న కృష్ణ, సునీత దంపతుల చిన్నకుమార్తె మోక్షిత(7)డెంగీ జ్వరానికి గురై కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. గత వారం జ్వరానికి గురైన చిన్నారిని తల్లిదండ్రులు ముందుగా వెల్దుర్తి స్థానిక సిహెచ్‌సిలో వైద్యం చేయించారు. డెంగ్యూ లక్షణాలు తేలడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ కోలుకోలేక సోమవారం రాత్రి చిన్నారి మృతి చెందారు. ఒక్కగానొక్క కుమార్తె డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

29 నుంచి నాలుగు రోజుల పాటు జపాన్, చైనాల్లో మోడీ పర్యటన

న్యూఢిల్లీ : ఈ నెల 29 నుంచి నాలుగు రోజుల పాటు జపాన్, చైనాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో జపాన్‌లో మోడీ పర్యటిస్తారు. అక్కడ 15వ భారత్ - జపాన్ వార్షిక సమావేశంలో మోడీ పాల్గొంటారు. జపాన్ ప్రధాని షిగెరు ఐషిబాతో సమావేశంలో పాల్గొంటారు. ప్రధాని మోడీకి ఇది ఎనిమిదో జపాన్ పర్యటన. ఈ పర్యటనలో జపాన్‌తో రక్షణ, భద్రత, వాణిజ్య, ఆర్థిక, సాంకేతిక, పరిశోధన రంగాల్లో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంపై మోడీ చర్చించే అవకాశం ఉంది. జపాన్ నుంచి మోడీ నేరుగా చైనా పర్యటనలో పాల్గొంటారు. ఈ నెల 31, సెప్టెంబరు 1 తేదీల్లో చైనాలో మోడీ పర్యటన ఉంటుంది. అక్కడ జరిగే షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఓ) సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో పాల్గొనే వివిధ దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాల్లోనూ మోడీ పాల్గొనే అవకాశం ఉంది. మోడీ పర్యటనల గురించి కేంద విదేశాంగ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ మంగళవారం విలేకరులకు వివరించారు.

RBL BANK apno ka bank
ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001, నేషనల్ ఆపెరేటింగ్ సెంటర్, 9వ అంతస్తు, టెక్నిప్లెక్స్, ఆఫ్ వీర్ సవార్కర్ ఫ్లైఓవర్, గోరెగాం (వెస్ట్), ముంబయి-4000062.

బంగారు వేలం & ఆహ్వానపు ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ నుండి వారిచేత పొందిన బంగారు ఆభరణాలు ("సదుపాయం") పై రుణ సదుపాయంకుగాను బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసులతో తెలియజేయబడుచున్నది. సదుపారం క్రింద బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందినప్పటి నుండి, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలును మేము **09 సెప్టెంబర్ 2025న వేలం వేస్తాము.** ఈ వేలం నుండి రియలైజ్‌చేసిన ఏవేని సర్‌ప్లస్ మొత్తాలు, దానిని సంబంధిత రుణగ్రహీతలుకు తిరిగి ఇచ్చివేయబడుతుంది మరియు వేలంలో డిఫిసైట్ పోస్ట్ ఉన్నా, మిగతా మొత్తాలను సరైన చట్టపరమైన చర్యల ద్వారా రుణగ్రహీత నుండి రికవరీచేయబడుతుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏదేని ముందస్తు సమాచారం ఇవ్వకుండానే దిగువ ఖాతాను తొలగించుకు అధికారం కలిగియుంటుంది. తదుపరి, ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏదేని ముందస్తు నోటీసు ఇవ్వకుండానే వేలం తేదీని మార్చు అధికారాలు కలిగియుంటుంది.

క్ర. సం.	ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు	బంగారు ఆభరణాల వివరాలు (గ్రాముల్లో)	
1	809008223967	షేక్ అబ్దుల్ రబ్బాని	పూర్తి స్థూల బరువు	46.9
			పూర్తి ఇంప్యూరిటీ	1.3
			పూర్తి స్టోన్ బరువు	9.3
			పూర్తి నికర బరువు	36.3

ఆన్‌లైన్ వేలం అనునది, 09 సెప్టెంబర్ 2025న మ॥ 02:00గం.ల నుండి సా॥ 04:00గం.లు (భా.కా.ప్ర) వరకు https://egold.auctiontiger.net పై నిర్వహించబడుతుంది.
ఆసక్తిగల బిడ్డరుదారులు 6351896640 / 7984129853 వద్ద మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (యాక్షన్ టైగర్) సంప్రదించవచ్చును.
వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి వేలం పోర్టల్‌ను దర్శించండి.
ప్రదేశం: విజయవాడ, తేది: 27.08.2025.
అధీకృత అధికారి, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया यూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఉయ్యూరు బ్రాంచి (63960) కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఏపి-521165.
E-mail: ubin0563960@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఉయ్యూరు బ్రాంచి (63960)** కు తనఖా/చార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తం **రూ. 8,09,859/-** (అక్షరాలా ఎనిమిది లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు **దీ. 23.11.2022** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా డిమాండ్ నోటీసు ప్రకారం **దీ.11-09-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఇ వేలం తేది మరియు సమయం : 11-09-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: **1. మెస్సర్స్ శ్రీ లక్ష్మి గోవిందం డెయిరీ,** ప్రొ. శ్రీమతి చింతలపాటి శ్రీ లక్ష్మి పద్మావతి, భర్త: చింతలపాటి హనుమంత రావు, బొడ్డు రాయి దగ్గర, శివాలయం వీధి, పెనమకూరు, తోట్లవల్లూరు (మండలం), ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్ కోడ్: 521165. **2. శ్రీమతి చింతలపాటి శ్రీ లక్ష్మి పద్మావతి,** భర్త: చింతలపాటి హనుమంత రావు, బొడ్డు రాయి దగ్గర, శివాలయం వీధి, పెనమకూరు, తోట్లవల్లూరు (మండలం), ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్ కోడ్: 521165. **హామీదారు: 3. శ్రీ చింతలపాటి ఈశ్వర నాగ వెంకట సాయి కృష్ణ,** తండ్రి: చింతలపాటి హనుమంత రావు, డి.నెం. 3-86, బొడ్డు రాయి దగ్గర, శివాలయం వీధి, పెనమకూరు, తోట్లవల్లూరు (మండలం), ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్ కోడ్: 521165.

స్థిరాస్తి వివరములు
[illegible]

రిజర్వు ధర: రూ. 3,90,000/-, ధరావత్తు ధర (ఇఎండి): రూ. 39,000/-, బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/-
[illegible] https://baanknet.com [illegible] https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx [illegible] 9912340464, మెయిల్ ఐడి: ubin0563960@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
తేదీ: 20-08-2025 ప్రదేశము: ఉయ్యూరు
అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
నరసరావుపేట బ్రాంచి, డి.నెం.9-9-25, [illegible], నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. ఫోన్: 08647-220576.
Mail : narasa@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయబడినది.
[illegible]

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
గవర్నర్‌పేట బ్రాంచి (01451)
డి.నెం.27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీ అంజనివేలి రతీష్ కుమార్, డి.నెం.29-27-40/1, సూర్యనారాయణ వీధి, సూర్యారావుపేట, [illegible]

తేదీ: 22-08-2025 ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాశ్మీర్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు

- కొండచరియలు కూలి ఏడుగురు 'వైష్ణోదేవి' యాత్రికులు మృతి,
- డోడా జిల్లాలో క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు బలి
- రంగంలోకి దిగిన సైన్యం

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌ని భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు కుదిపేస్తున్నాయి. జమ్మూ ప్రాంతంలో కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు 11మంది మరణించారు. వీరిలో రియాసీ జిల్లాలో వైష్ణో దేవీ ఆలయానికి వెళ్ళే మార్గంలో మంగళవారం మధ్యాహ్నం కొండచరియలు విరిగిపడడంతో ఏడుగురు యాత్రికులు మరణించగా, 14మంది గాయపడ్డారు. మరికొంతమంది శిధిలాల కింద చిక్కుకుని వుంటారని భయపడుతున్నారు. దాదాపు మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కొండ ప్రాంతం ఒక్కసారిగా కుంగినట్లు అయి, పెద్ద ఎత్తున రాళ్ళు, బండరాళ్లు పెద్ద మొత్తంలో మట్టి ఒక్కసారిగా పడ్డాయి. దీంతో యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. అద్కావరి వద్ద ఇంద్రప్రస్థ భోజనాలయకు సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆలయ బోర్డు ఎక్స్ పోస్టులో పేర్కొంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో అనేక ఆస్తులు కూడా ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు.

జమ్మూ ప్రాంతంలోని డోడా జిల్లాలో కూడా క్లౌడ్ బరస్ట్ సంభవించి నలుగురు మరణించారు. ఇల్లు కూలిన ఘటనలో ఇద్దరు మరణించగా, ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయి మరో ఇద్దరు మృతి చెందారు. నదీ తీర ప్రాంతాల్లో అప్రమత్తంగా వుండాల్సిందిగా జిల్లా యంత్రాంగం ప్రజలను కోరింది. భారీ వర్షాలు, కూలిన కొండచరియలు, పై నుండి రాళ్ల పడడం వంటి కారణాలతో దోడా, కిష్టావర్‌లను కలుపుతున్న 244వ నెంబరు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. జమ్మూ ప్రాంతంలో పాఠశాలలు, కార్యాలయాలు మూతపడ్డాయి. వంతెనలు, మొబైల్ టవర్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో మౌలిక సదుపాయాలు బాగా దెబ్బతిన్నాయి. చాలాచోట్ల సమాచార వ్యవస్థ స్తంభించింది. దీంతో సమస్యలు మరింత పెరిగాయని అధికారులు తెలిపారు.

వైష్ణో దేవీ ఆలయానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో సహాయక చర్యలు నిర్వహిస్తున్న దృశ్యం

పొంగి పొర్లుతున్న మూడు నదులు

మరోవైపు మూడు ప్రధాన నదులైన తావి, రావి, చీనాబ్‌లు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. కథువాలో రావి నది అనేకచోట్ల పొంగిపొర్లుతోంది. దాంతో పల్లపు ప్రాంతాల్లో వరదలు వచ్చాయి. కిష్టావర్ జిల్లాతో కాశ్మీరు లోయను కలిపే సింథాన్ టాప్ పాస్‌ను మూసివేశారు. రంబాన్ జిల్లాలో శ్రీనగర్ - జమ్మూ జాతీయ రహదారి కూడా మూతపడింది. భారీగా మంచు కురుస్తుండడంతో శ్రీనగర్ - లేహ్ జాతీయ రహదారి కూడా మూతబడింది. రాగల 40గంటల్లో జమ్మూలో భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో స్థానిక అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల్లోనూ హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేశారు.

సిఎం పర్యవేక్షణ

జమ్మూ ప్రావిన్స్‌లో పలు ప్రాంతాల్లో పరిస్థితి చాలా తీవ్రంగా వుందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించడానికి శ్రీనగర్ నుండి ఆయన బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈలోగా అక్కడ అత్యవసర సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఆకస్మిక వరదలు సంభవించిన నేపథ్యంలో ఉన్నత స్థాయి సమావేశంలో అధికార యంత్రాంగంతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, జమ్మూ కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హాతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

రంగంలోకి దిగిన సైన్యం

జమ్మూ సెక్టార్‌లో నాలుగు కాలమ్‌ల సైన్యం రంగంలోకి దిగి వేర్వేరు చోట్ల సహాయక చర్యలు చేపట్టింది. ఆర్‌ఎస్ పురా సెక్టార్‌లో ఒక భవనంలో దాదాపు 12మంది చిక్కుకుపోగా, వారిని సురక్షితంగా కాపాడారు. షేర్ కాశ్మీర్ యూనివర్శిటీ భవనంలో చిక్కుకుపోయిన విద్యార్థులను తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. మకురా గ్రామంలో వరద నీటిలో చిక్కుకుపోయిన దాదాపు 70మందిని బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఛత్తీస్‌గఢ్‌లో వాగులో కొట్టుకుపోయి నలుగురు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మరణించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ వ్యక్తి ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు 40 మందితో కూడిన ఓ కుటుంబం స్థానికంగా ఓ ఆలయ సందర్శనకు వచ్చింది. తిరుగుప్రయాణంలో వారు నడుచుకుంటూ వాగు దాటుతుండగా.. భారీ వర్షం కురిసింది. వాగులో అకస్మాత్తుగా వరద ప్రవాహం పెరగడంతో నలుగురు కొట్టుకుపోయారు. సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. వారి మృతదేహాలను వెలికితీశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కులుమనాలి, గంగానది పరివాహక ప్రాంతాల్లో ప్రమాదహెచ్చరికలు దాటి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రకృతి విలయతాండవం చేస్తున్నా..ఆయా రాష్ట్రాల పాలకులు మాత్రం నామ్‌కే వాస్తేలా చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లక్నోలో అఖిలేష్ యాదవ్, అజయ్ మాకెన్‌లతో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

ఇండియా బ్లాక్‌లో లేనివారూ నాకు మద్దతిస్తున్నారు

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యలు

లక్నో : ఇండియా బ్లాక్‌లో లేనివారు కూడా తనకు మద్దతునివ్వడానికి వస్తున్నారని, అందుకు తాను కృతజ్ఞుడినని ప్రతిపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీలకు అతీతంగా ఆలోచించి, "యోగ్యత" ప్రాతిపదికన తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా అన్ని రాజకీయ పార్టీల సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. లక్నోలోని సమాజ్‌వాదీ పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రతిపక్షాలు నన్ను విశ్వసించాయని, ఒక అభ్యర్థిగా ఎంపిక చేశాయని మీ అందరికీ తెలుసు. ఇండియా అలయన్స్‌కి చెందిన వారు మాత్రమే కాకుండా, ఆ కూటమికి వెలుపల వున్న వారు కూడా నాకు మద్దతిచ్చేందుకు ముందుకు వస్తున్నందుకు కృతజ్ఞుడిని. నా స్నేహితుడు అఖిలేష్ యాదవ్ లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదు." అని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఇటీవల తాను ఢిల్లీలో ఆప్ నేత అరవింద్ కేజ్రివాల్‌ను, చెన్నైలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిశానని చెప్పారు. మావోయిజానికి తాను మద్దతిస్తున్నానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన ఆరోపణలపై చర్చ పెట్టాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. 'వారు దీనిపై కథనం అల్లడానికి ప్రయత్నిస్తున్నారు, నేను ఏదైతే సమాధానం చెప్పాలనుకున్నానో అది చెప్పాను. ఇక చెప్పాల్సిందేమీ లేదు' అని అన్నారు. ఉపరాష్ట్రపతి కార్యాలయం రాజకీయ కార్యాలయం కానందున తాను రాజకీయ అంశాలు మాట్లాడబోనని చెప్పారు. ఉప రాష్ట్రపతి పదవికి పోటీ పడుతున్న ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్, ప్రతిపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి దక్షిణాధివారే. ఇద్దరి మధ్య ప్రత్యక్ష పోటీకి రంగం సిద్ధమైంది. సెప్టెంబరు 9న ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నేత కాగా, జస్టిస్ రెడ్డి తెలంగాణాకు చెందిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి. ఇటీవలనే జగ్‌దీప్ ధన్‌కర్ ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది.

మహిళా దినోత్సవానికి లక్షమంది పారిశ్రామికవేత్తలు

(మొదటిపేజీ తరువాయి)

మారిందని, ఈ నేపథ్యంలో క్వాంటం వ్యాలీ సేవలు ఉపకరిస్తాయని అన్నారు. అమరావతిలో ఐకానిక్ భవనాలు నిర్మించాలని, అవసరమైన భూమిని కేటాయిస్తామని పేర్కొన్నారు. రెండేళ్లలో అమరావతిలో బ్యాంకులు తమ కార్యాలయాలను నిర్మించాల్సి ఉందని వివరించారు. బ్యాంకుల బ్యాక్ ఎండ్ సర్వీసులను ఇక్కడ నుండే అందించాలని కోరారు. అమరావతిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావాలని, వాటిని ఎలాంటి ఇబ్బందులూ పెట్టొద్దని అన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలి

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని, బిసి, ఎస్‌సి కార్పొరేషన్ల ద్వారా వచ్చే దరఖాస్తులను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని కోరారు. పిఎం సూర్యఘర్ వంటి పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు..

'మొత్తం ప్రణాళికలో రూ.2,47,919 కోట్ల మేరకు బ్యాంకర్లు రుణాలు ఇచ్చాయి. వీటిల్లో వ్యవసాయ రంగానికి రూ.94,666 కోట్లు, ఎంఎస్‌ఎంఈకి రూ.49,831 కోట్లు, ఇతర రంగాలకు రూ.1,00278 కోట్లు ఇచ్చారు. అలాగే కౌలు రైతులకు రూ.985 కోట్లు ఇచ్చారు. ఆర్థిక ప్రమాణాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎపి బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయి' అని కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి నాగరాజు వివరించారు. సేద్యానికి ముందే రుణాలు ఇవ్వాలన్న సిఎం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు పేర్కొన్నారు. మచిలీపట్నంలో ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభిసీతారామయ్య పేరుతో పార్కు, మెమోరియల్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో సిఎస్ విజయానంద్, ఎస్-ఎల్‌బిసి ఛైర్మన్ నితీష్ రంజన్, సిడ్బీ సిఎండి మనోజ్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

అనంత్ అంబానీ ప్రైవేటు జూ పై విచారణ

- సుప్రీం కోర్టు ఆదేశం చట్టవిరుద్ధమని ఫిర్యాదు చేసిన వన్యప్రాణి హక్కుల సంస్థలు

న్యూఢిల్లీ : రిలయెన్స్ సంస్థల అధినేత ముఖేష్ అంబాని కుమారుడు అనంత్ అంబానీ నిర్వహిస్తున్న ప్రైవేటు జూ పై విచారణకు సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. చట్టవిరుద్ధంగా జంతు జాతులను సమీకరిస్తున్నారని, ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నారని వన్యప్రాణి హక్కుల సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. ఫిర్యాదును స్వీకరించి విచారించిన ధర్మాసనం మాజీ న్యాయమూర్తులతో కమిటీ వేసి దర్యాప్తు చేయాలని, సెప్టెంబర్ 12 లోపు నివేదికను సమర్పించాలని ఆదేశాలు జారీచేసింది. పశ్చిమ గుజరాత్ జామ్‌నగర్‌లో అనంత అంబాని నేతృత్వంలో రిలయెన్స్ ఫౌడేషన్ జూ (వంతారా)ను నిర్వహిస్తుంది. 998 ఎకరాల విస్తీర్ణంలో సుమారుగా లక్షా 50 వేలకు పైగా జంతువులున్నాయని, ఇది ప్రపంచంలోనే అతి పెద్ద ఏనుగుల సంరక్షణ కేంద్రమని వంతారా ప్రచారం చేస్తుంది. ఈ జూలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, చట్ట విరుద్ధంగా అంతరించిపోతున్న జంతు జాతులను సమీకరిస్తున్నారని వన్య ప్రాణి సంరక్షణ, జంతు హక్కుల సంస్థలు ఆరోపిస్తున్నాయి. జంతువుల రక్షణ, పునరావాసం, వాటి సంరక్షణపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెంట్రల్ జూ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, డబ్బుతో అన్నీ కొనలేరని ఆ సంస్థలు తెలిపాయి. దీనిపై వంతారా జూ అధికారులు స్పందిస్తూ ఎటువంటి పొరపాట్లు జరగలేదని, విచారణకు సహకరిస్తామని అన్నారు. గత సంవత్సరం వేల కోట్లు ఖర్చు చేసి 7 రోజుల పాటు అనంత అంబాని పెళ్లి వేడుకలు జరిపిన విషయం తెలిసిందే. ఆ పెళ్లి సందర్భంగా ప్రపంచ ప్రముఖులు వంతారా (జూ)ను సందర్శించారు. అతిథులకు విలాస కేంద్రంగా జంతు సంరక్షణ కేంద్రాన్ని మార్చేశారని పలువురు విమర్శిస్తున్నారు. మార్చిలో భారత ప్రధాని నరేంద్ర మోడి జూ ను సందర్శించి ప్రశంసించడం గమనార్హం.

3,030 ఆకలి చావులు

- కొనసాగుతున్న ఇజ్రాయిల్ దారుణాలు
- గాజాలో ఆహారం కోసం వెళ్లిన 17మందితో సహా 75మంది మృతి
- జర్నలిస్టుల హత్యపై ప్రపంచ దేశాల ఖండన
- జెరూసలేంలో నిరసనలు

గాజాపై దాడులను ఆపాలని ఇజ్రాయిల్‌లోని మోదిన్ వద్ద జాతీయ రహదారిని దిగ్బంధించి ఆందోళన చేస్తున్న ప్రజలు

గాజా, జెరూసలేం : ఇజ్రాయిల్ దారుణ మారణహోమం, ఆకలితో చంపే కుట్రలు కొనసాగుతూనే ఉన్నాయి. గాజాలో సోమవారం నాజర్ ఆస్పత్రి లక్ష్యంగా జరిగిన దాడుల్లో ఐదుగురు జర్నలిస్టులు మృతి చెందడంపై ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఇజ్రాయిల్ వైఖరిని ఖండించాయి. పాశవికమైన యుద్ధ నేరం ఇదని ఇరాన్, కెనడా, ఈజిప్ట్, సౌదీ అరేబియా సహా పలు దేశాలు తీవ్రంగా విమర్శించాయి. గత 24గంటల్లో ఆకలితో మరో ముగ్గురు పాలస్తీనియన్లు మరణించారు. దీంతో కరువు బారిన పడి మరణించినవారి సంఖ్య 3,030కి చేరింది. వీరిలో 117మంది అభం శుభం తెలియని చిన్నారులే కావడం విచారకరం. మరోవైపు ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో 75మంది మరణించారు. వీరిలో 17మంది ఆహారం కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్నవారేనని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని రమల్లా, ఎల్ బీరేహ్‌లో ఇజ్రాయిల్ మిలటరీ సాగించిన దాడుల్లో 58మంది పాలస్తీనియన్లు గాయపడ్డారు.

గాజాలోని ప్రజానీకానికి అవసరమైన ఆహారంలో కనీసం 15శాతం కూడా అందడం లేదని గాజా మీడియా కార్యాలయం తెలిపింది. నెల రోజుల కాలంలో కేవలం 2,654 ట్రక్కులు వచ్చాయని అంటే సగటున రోజుకు 88 ట్రక్కుల ఆహారం వస్తోందని, ఇది ప్రజల అవసరాలను ఏమాత్రమూ తీర్చడం లేదని పేర్కొంది. పైగా గర్భవతులు, పిల్లలకు అవసరమైన పోషకాలేవీ అందకుండా చేసి, వారిని మాడ్చి చంపే లక్ష్యంతో చికెన్, మటన్, చేపలు, గుడ్లు, పళ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు సహా పలు ఆహార పదార్థాలపై ఇజ్రాయిల్ నిషేధాన్ని అమలు చేస్తోందని పేర్కొంది.

జెరూసలేంలో నిరసనలు

బందీలందరినీ విడిపించాలని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని డిమాండ్ చేస్తూ జెరూసలేంలో ప్రధానమంత్రి కార్యాలయం వద్ద మంగళవారం నిరసనలు జరిగాయి. ప్రధాని కార్యాలయంలో గాజాపై ఇజ్రాయిల్ భద్రతా కేబినెట్ సమావేశమై చర్చిస్తుండగా, వెలుపల ప్రజలు తమ నిరసన గళం వినిపించారు. హైవేపై వందలాదిగా టైర్లను దగ్ధం చేశారు. వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు.

శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రమసింఘెకు బెయిల్

కొలంబో : శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెకు మంగళవారం బెయిల్ మంజూరైంది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న విక్రమ సింఘెను ఈ నెల 22న అరెస్టు చేశారు. ఆయన అనారోగ్య పరిస్థితులను దృష్టిలో వుంచుకుని మంగళవారం కొలంబో ఫోర్ట్ మేజిస్ట్రేట్ బెయిల్ ఉత్తర్వులను జారీ చేసింది. గత శుక్రవారం ఆయనను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్న వెంటనే జైలు ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కొలంబో నేషనల్ ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు మార్చారు. అక్కడే చికిత్స తీసుకుంటున్నారు. అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధితో ఆయన బాధపడుతున్నారని, పూర్తిగా పర్యవేక్షణ అవసరమని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. ఐసియు నుండి జూమ్ ద్వారా ఆయన కోర్టు విచారణలో పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ గీతం పాడినందుకు డికె శివకుమార్ క్షమాపణలు

బెంగళూరు : ఇటీవల అసెంబ్లీలో ఆర్‌ఎస్‌ఎస్ గీతం పాడినందుకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కెపిసిసి అధ్యక్షులు డికె శివకుమార్ క్షమాపణలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి విధేయుడనని అన్నారు. గతవారం అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనపై చర్చ జరిగింది. ఈ చర్చల్లో శివకుమార్ ఆర్‌ఎస్‌ఎస్ గీతమైన నమస్తే సదా వత్సలే మాతృభూమిలో కొంతభాగాన్ని పాడారు. దీనిపై వివాదం చెలరేగుతోంది. దీంతో మంగళవారం విలేకరులతో శివకుమార్ మాట్లాడుతూ తన చర్యతో కాంగ్రెస్, ఇండియా బ్లాక్‌లో ఎవరికైనా బాధ కలిగితే క్షమాపణలు అని చెప్పారు. 'పార్టీ హైకమాండ్ ఎవరూ తనను క్షమాపణలు చెప్పమని అడగలేదని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ గీతం పాడటంలో తన ఉద్దేశం ఆ సంస్థను ప్రశంసించడం కాదని, దీనిపై కొంతమంది ప్రజలను గందరగోళ పరిచేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

వివాదం రేపిన 70 : 30 ఫార్ములా!

(మొదటిపేజీ తరువాయి)

యూరియాను సరఫరా చేస్తున్నాయి. డీలర్లు కూడా తమ వ్యాపారం కోసం కంపెనీల ఒత్తిడికి తలొగ్గుతున్నాయి. మరీ లింక్ ఎక్కువైన సందర్భాల్లో మాత్రం వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం 70 శాతం యూరియాను తన ఖాతాలో వేసుకోవడంతో కంపెనీలు తమ లాభాలు పోతాయని రాష్ట్రానికి మొత్తానికే యూరియా సరఫరాను నిలిపేశాయని తెలిసింది. డీలర్లు కూడా తమకు యూరియా వద్దని తిరస్కరిస్తున్నాయని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతానికి మించి తీసుకోవడానికి వీల్లేదంటూ గతంలో న్యాయస్థానాలు ఇచ్చిన ఉత్తర్వులను కంపెనీలు, డీలర్లు బయటికి తీసినట్లు తెలిసింది. దీని ఆధారంగా రాష్ట్ర నిర్ణయంపై కంపెనీలు కేంద్రానికి ఫిర్యాదు చేయాలని, అవసరమైతే కోర్టులను ఆశ్రయించాలని యోచిస్తున్నాయని తెలిసింది.

తప్పుదారి

ఎరువులకు కొరత లేదని, త్వరలోనే యూరియా వచ్చేస్తుందని సర్కారు చెబుతుండగా పరిస్థితి అంత ఆశాజనకంగా ఏమీ లేదు. గత ఖరీఫ్‌లో రాష్ట్రంలో 6.32 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2025 ఖరీఫ్‌లో కేంద్రం 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గించింది. ప్రభుత్వ గణాంకాల మేరకు... నెల వారీ అవసరాల మేరకు ఆగస్టుకు 4.67 లక్షల టన్నులు కావాలి. ఇప్పటికి 3.37 లక్షల టన్నులు వచ్చాయంటోంది. ప్రారంభ నిల్వలతో కలిపి 4.82 లక్షల టన్నులు అమ్ముడయ్యాయి. ఇంకా 1.52 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నాయి. విజయనగరం, మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆగస్టుకు అవసరమైన యూరియాలో భారీ లోటు నెలకొంది. మార్క్‌ఫెడ్ తీసుకున్న 70 శాతం యూరియాను తమ గోదాములలో నిల్వపెట్టి బాగా ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్), రైతు సేవా కేంద్రాలకు (ఆర్‌ఎస్‌కె) పంపుతామంటోంది. ఆ విధంగా పంపిన యూరియాలో అధిక భాగం స్థానిక అధికార కూటమి నాయకుల నియంత్రణలోకి వెళుతోంది. ఒక వైపు మార్కెట్‌లో యూరియా కనిపించకపోవడం మరోవైపు సహకార సంస్థలకు చేరిన ఎరువు సక్రమ పద్ధతిలో పంపిణీ జరగకపోవడంతో రైతులకు యూరియా అగచాట్లు మరింత పెరిగాయి.

ఉత్తరాంధ్రలో ఏకధాటిగా భారీ వర్షాలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- అల్పపీడనం మరింత బలపడే అవకాశం
- అప్రమత్తంగా ఉండండి : రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి- యంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంగళవారం విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. కొన్నిచోట్ల ఏకధాటిగా భారీ వర్షాలు కురిశాయి. దీంతో, లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఉత్తర కోస్తా జిల్లాల అధికారులతో ఆమె ఫోన్లో మాట్లాడారు. కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని, సహాయ చర్యలకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని, ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

శ్రీకాకుళం జిల్లాలో 12.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా శ్రీకాకుళంలో 52.4 మిల్లీమీటర్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. శ్రీకాకుళం నగరంలో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎడతెరిపిలేని వర్షం కురవడంతో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆర్‌టిసి కాంప్లెక్‌లోకి భారీగా వరద నీరు చేరింది. నాన్‌స్టాప్ కౌంటర్‌లోకి సైతం నీరు చొరబడింది. కాంపెక్స్ ప్రాంగణంలో మోకాలు లోతు నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శ్రీకాకుళంలోని ప్రధాన రోడ్లు, వీధులు జలమయమయ్యాయి. శ్రీకాకుళం మండలం చాపురంలో ఇళ్లలోకి వరద నీరు చేరింది. గార మండలం తోణంగి వద్ద పంట కాలువ నుంచి నీరు

శ్రీకాకుళం ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో చేరిన వర్షపు నీరు

ఉప్పొంగడంతో పొలాలు ముంపునకు గురయ్యాయి. నరసన్నపేట మండలం జమ్ము, గొట్టిపల్లి, ఉర్లాం, నడగాం, చిక్కాలవలస, మామిడి వలస, సుందరాపురం, శ్రీకాకుళం మండలం పెద్దపాడు సమీపంలో జాతీయ రహదారిపై మూడడుగుల మేర వరద నీరు చేరడంతో కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వాహనాలను సర్వీస్ రోడ్డు నుంచి మళ్లించారు. విజయనగరం జిల్లాలో 17.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. కొత్తవలస, గంట్యాడ, నెల్లిమర్లలో భారీ వర్షాలు పడ్డాయి.

విశాఖ నగరంలోని ఎంవిపి కాలనీ ప్రాంతంలో చెట్లు కూలాయి. వన్‌టౌన్ ప్రాంతంలోని రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. గాజువాక నియోజకవర్గంలోని 65వ వార్డు పరిధి వాంబే కాలనీలో వెంకటేశ్వర గుడికి ఆనుకొని ఉన్న గృహాల ప్రహరీ కూలింది. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనంపై పెద్ద చెట్టు పడిపోయింది. ఆ సమయంలో పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ఆంధ్రా, ఒడిశా సరిహద్దు సీలేరు పరిసర ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. సీలేరు జలవిద్యుత్తు కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలోనూ, ఎర్రదిబ్బల ప్రధాన రహదారిపైనా భారీ వృక్షాలు కూలిపోయాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తేలికపాటి జల్లులు పడుతూనే ఉన్నాయి. కాకినాడ జిల్లా సామర్లకోట, పెదాపురం, పిఠాపురం, యు.కొత్తపల్లి, జగ్గంపేట మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. యు.కొత్తపల్లి, తొండంగి, కోటనందూరు, కాజులూరు మండలాల్లో గంటపాటు భారీ వర్షం కురిసింది. యు.కొత్తపల్లిలో సముద్రం అల్లకల్లోలంగా మారడంతో సముద్రంలో చేపల వేటను అధికారులు నిషేధించారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై చిరు జల్లులు పడ్డాయి.

మరో రెండు రోజులు భారీ వర్షాలు

ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే, తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు.

'నో' చెప్పేందుకు అధికారాలు వున్నాయి!

- రాష్ట్రపతి ప్రస్తావనపై ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల వాదనలు

న్యూఢిల్లీ : రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల విషయంలో రాష్ట్రపతికి, గవర్నర్లకు నిర్దిష్ట కాలపరిమితులు విధించవచ్చా? లేదా? అనే అంశమై స్పష్టత నివ్వాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అత్యున్నత న్యాయస్థానానికి పంపిన ప్రశ్నలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం కూడా తన విచారణను కొనసాగించింది. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ నెల 21నే తన వాదనలు ముగించారు.

మహారాష్ట్ర, గోవా, హర్యానా, చత్తీస్‌ఘడ్, పుదుచ్చేరి సహా ఎన్‌డిఎ పాలనలో వున్న రాష్ట్రాల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, ఇలా కాలపరిమితిని విధించడం రాజ్యాంగ సంస్థకు ఇచ్చిన విచక్షణా అధికారాల స్ఫూర్తికి వ్యతిరేకమని వాదించారు. తిరిగి ఈ కేసుపై విచారణను 28వ తేదీకి వాయిదా వేశారు. ఆ రోజున ప్రతిపక్ష పార్టీలు తమ వాదనలు వినిపిస్తాయని భావిస్తున్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది వినయ్ నవరె వాదనలు వినిపిస్తూ... రాష్ట్రపతికి, గవర్నర్లకు 'నో' చెప్పడానికి అధికారాలు వున్నాయన్నారు. ఆలస్యమవడం వల్ల ఉద్రిక్త పరిస్థితులను నివారించవచ్చని అన్నారు. చత్తీస్‌ఘడ్ తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది మహేష్ జెత్మలానీ మాట్లాడుతూ, బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టారంటేనే ఆ బిల్లును తిరస్కరిస్తున్నారని అర్థమని చెప్పారు. ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌ల తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ మాట్లాడుతూ రాష్ట్రపతి, గవర్నర్లకు స్వయం ప్రతిపత్తి వుండాలన్నారు. రాజ్యాంగబద్ధత అనేది న్యాయమూర్తులు కోరుకునే విధంగా వుండకూడదని వ్యాఖ్యానించారు. నిర్ణయాలు తీసుకునే అత్యున్నత శిఖరంపై గవర్నర్ కూర్చుని వుంటారని అందువల్ల గవర్నర్లకు కాల పరిమితులు విధించరాదని మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వ్యాఖ్యానించారు.

నేటి నుంచి మరింతగా ట్రంప్ బాదుడు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా తగ్గనుందని విశ్లేషిస్తున్నారు. టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు 20-30 శాతం తగ్గొచ్చని నిపుణులు, ఏజెన్సీలు అంచనా వేశాయి. ఈ పరిణామాలు కార్పొరేట్ ఆదాయాలు, బ్యాంకులు, ఐటి కంపెనీలపై ఒత్తిడి పెంచనున్నాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో విత్త లోటు పెరగనుంది. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఇ)లకు శరఘాతంగా మారనున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌ఐఇఒ) ఇటీవల పేర్కొంది. యుఎస్ మార్కెట్‌కు వెళుతున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఎంఎస్‌ఎంఇలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారీఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదని ఆ వర్గాల్లో కలవరం నెలకొంది. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. యుఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్‌ఎంఇలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రమాదంలో జీవనోపాధి

అధిక టారీఫ్‌లు టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు, లెదర్ రంగాల్లోని లక్షలాది మంది ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. టెక్స్‌టైల్ తయారీలో 40 లక్షల మంది, దుస్తుల ఉత్పత్తిలో 1.11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని అంచనా. ఈ సుంకాల వల్ల ఆర్డర్లు నిలిచిపోవడానికి తోడు టారిఫ్‌లు పెరగడం వల్ల ఎంఎస్‌ఎంఇలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటాయి. ఆయా రంగాల్లో యుఎస్ చర్యలతో భారత్‌లోని లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మీకోసం

పాలతాలికలు చేసేపిండిలో రెండు స్పూన్ల మైదాపిండి కలిపితే తాలికలు విరిగిపోకుండా వస్తాయి.

జీవన సౌరభం

మనం ఎంచుకున్న మంచి మార్గంలో జంకు లేకుండా ముందుకు సాగిపోవాలి.

చీమల సాయం

ఓ అందమైన గులాబీ తోటలో అన్ని చెట్లు పూలతో అందంగా కనపడుతుంటే ఒక చెట్టు మాత్రం పూలు లేక అందవిహీనంగా ఉంది. మిగతా చెట్లు దాని మీద సానుభూతి చూపించటం తప్ప ఏం చెయ్యలేకపోయాయి. ఆ తోటలో పూలు పూయని చెట్టు అదొక్కటే. ఆ తోట యజమాని మిగతా చెట్లపై చూపించే ప్రేమలో కాస్తంత కూడా దానిపై చూపించే వాడు కాదు. పైగా దానిని అసలు పట్టించుకునే వాడు కాదు. ఆ గులాబీ చెట్టు పూలు పూయక.. యజమాని ప్రేమకు నోచుకోక బాధపడేది.

ఒకరోజు గులాబీ తోటలోకి చీమలు వచ్చాయి. అవి తోటలో గులాబీలను చూస్తూ ఆనందంగా విహరించసాగాయి. ఇంతలో వాటికి గులాబీలు లేని చెట్టు కనపడింది. అవన్నీ అక్కడకు వెళ్లాయి. చీమలను చూసి ఆ చెట్టు మరింత దుఃఖించింది. అవి కారణం అడిగాయి. అది చెప్పలేని బాధతో తలను కిందకు వాల్చింది. చీమలు కూడా కిందకు చూశాయి. వాటికి అసలు విషయం అర్థమైంది. చెట్టును ఉద్దేశించి 'నాలుగు రోజుల్లో నువ్వు కూడా పూలు పూస్తావు' అన్నాయి.

చెట్టు ఆనందంతో 'ఎలా' అంది?

'నీ మొదల్లో మట్టి ఎత్తుగా ఉండటంతో వేళ్లకు నీరు అందటం లేదు. అందువల్ల నువ్వు పుష్పించలేక పోతున్నావు.' అన్నాయి చీమలు.

'ఆ మట్టిని ఎలా తొలగించాలి? అని ప్రశ్నించింది గులాబీ చెట్టు.

'మట్టిలో పుట్టలు పెట్టే మాకు ఆ మట్టిని తొలగించటం సులువు. ఆ పని మాకు వదిలెయ్' అన్నాయి చీమలు. అవన్నీ సంఘటితంగా చెట్టు మొదలుకు వెళ్లి ఎత్తుగా ఉన్న మట్టిని చిన్నచిన్న రేణువులుగా చేసి పక్కకు తొలగించాయి. ఇంతలో తోట యజమాని గులాబీ చెట్లకు నీరు వదిలాడు. దాంతో పూలు పూయని చెట్టుకు కూడా నీరు అందింది. అది ఆనందంతో చీమలకు కృతజ్ఞతలు చెప్పింది. నాలుగు రోజుల తర్వాత ఆ చెట్టుకు కూడా గులాబీలు పూసాయి. ఆ చెట్టుగా నిండుగా నవ్వుతూ కనిపించింది అందరికీ.

– తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర, ఖమ్మం, 94923 09100.

నేను గీసిన బొమ్మ

దత్తేష్, 5వ తరగతి, సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీషు స్కూలు, ఎన్ఆర్ పేట, కర్నూలు.

టైం చెప్పండి



పిల్లలూ, కింద ఇచ్చిన గడియారాల్లో టైం ఎంత అయ్యిందో లెక్కేసి బాక్సుల్లో రాయండి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రశాంతంగా .. పర్యావరణ హితంగా ...

పండుగ నాడు ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరుస్తాయి. వినాయక చవితి గురించి అయితే ప్రత్యేకంగా చెప్పకోనవసరం లేదు. చెరువులో దొరికే బంకమట్టితో బొమ్మని చేయడం, పెరట్లో దొరికే పూలు, కాయలు, పత్రితో అలంకరించడం ఒకప్పటి పండుగ ఆనవాయితీ. పిల్లాపెద్దా అంతా ఏకమై పిండివంటలు చేసుకోవడం, కొత్త బట్టలు ధరించడం.. సందళ్లు, సరదాలతో హాయిగా సాగిపోయే వాతావరణం పండుగ శోభని మరింత ప్రజ్వరిల్లించేది. పాల తాలికల ఘుమఘుమలతో వీధులన్నీ తియ్యని వేడుక చేసుకునేవి. ఇప్పుడు ఆ వాతావరణం లేదు. ఇప్పుడూ పండుగ జరుగుతోంది.. గతం కంటే భిన్నంగా.. అట్టహాసంగా.. హంగూ, ఆర్భాటాలతో..

ఇప్పుడు ఏ వీధి చూసినా చవితి పందిళ్లతో నిండిపోయింది. మిరుమిట్లు గొలిపే రంగురంగుల కాగితాలు, పూలు అలంకరించిన పందిరి హోదాకి ప్రతీకగా నిలుస్తోంది. నవరాత్రుళ్లు పేరుతో చేసే ఉత్సవాలు, వేడుకలతో ఊరూవాడ ఏకమవుతున్నాయి. అయితే 'ఏ పందిట్లో ఎంత అట్టహాసంగా చేశారు' అన్నది కొన్నిచోట్ల ప్రధానమవుతోంది. చందాలు వసూలు చేయడం, కొండంత పత్రితో వినాయకుణ్ణి అలంకరించడం, అందరూ ఆశ్చర్యపోయేంత పెద్ద ప్రతిమని ప్రతిష్టించడం, లడ్డూ వేలం పాట పేరుతో హోదా చూపించడం ట్రెండ్‌గా మారిపోయి చాలా కాలం అయ్యింది. రకరకాల వేషాల్లో, అలంకరణల్లో గణేష్‌ని ముస్తాబు చేయడం కూడా ఎప్పటినుండో వచ్చేసింది.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో..

కొంతకాలం క్రితం వరకు ఎవరికివారే ఇంట్లో నిర్వహించుకుంటున్న ఈ పండుగ వీధుల్లోకి మారడం వెనుక ఓ బృహత్తర లక్ష్యం ఉంది. బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి ఈ పండుగలో దాగుందని చరిత్ర చెబుతోంది. ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం సామాజిక, రాజకీయ సమావేశాలపై నిషేధం విధించింది. ప్రజలను సంఘటితం చేసి, వారిలో స్వాతంత్ర్య స్ఫూర్తి నింపేందుకు నాయకులు మల్లగుల్లాలు పడ్డారు. ఆ సందర్భంలో ప్రజల మధ్య సామరస్యానికి పెంపొందించేందుకు పండుగను వేదికగా చేసుకోవాలని సంఘసంస్కర్త లోకమాన్య బాలగంగాధర్ తిలక్ భావించారు. ఆ క్రమంలోనే వీధుల్లో మండపాలు వెలిశాయి. 1894లో మహారాష్ట్ర పుణె కేంద్రంగా గణేష్ ఉత్సవాలకు బీజం పడింది. ఈ ఉత్సవాల పేరుతో ప్రజలందరినీ సంఘటితపరిచారు. ఆ రోజు మొదలైన ఈ వేడుకల్లో కులమతాలకు అతీతంగా ప్రజలంతా పాల్గొన్నారు.

ఇప్పుడు పండుగ తీరుతెన్నులు బాగా మారిపోయాయి. ఏ లక్ష్యం కోసం నిర్వహించుకోవడం మొదలుపెట్టారో ఆ ఆశయం కనుమరుగైపోతోంది. అన్యమతాలను రెచ్చగొట్టేలా గణేష్ నవరాత్రులను జరపడం కొందరు చాలా పకడ్బందీగా చేస్తున్నారు. లౌడ్‌స్పీకర్లు పెట్టి మరీ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఇది ఎక్కడి సంస్కృతి? పండుగ స్ఫూర్తి ఇది కాదు. అన్ని మతాలను కలుపుకోవడం, అందరిలోనూ దైవాన్ని చూడడం పండుగ నేర్పిన పాఠం. కొందరి వల్ల ఆ స్ఫూర్తికి దెబ్బ తగిలే ప్రమాదం ఏర్పడుతోంది.

పర్యావరణం హితంగా పిల్లల్లో చైతన్యం..

దశాబ్దకాలం వరకు రకరకాల హానికర రసాయనాలతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి చేసిన హాని అంతాఇంతా కాదు. అయితే ఎంతోమంది పర్యావరణవేత్తలు అవిశ్రాంతంగా చేసిన కృషి వల్ల ఇప్పుడు కొంత మార్పు వచ్చింది. ప్రజల్లో అవగాహన వచ్చింది. మట్టి విగ్రహాల కొనుగోళ్ల వైపు ఎక్కువశాతం మంది మొగ్గు చూపుతున్నారు. చిన్న చిన్న విగ్రహాల నుండి నీళ్లతో కరిగిపోయే బాహుబలి గణేష్ బొమ్మల వరకు ఎకోఫ్రెండ్లీ సంస్కృతి కనిపిస్తోంది. పిల్లల్లో ఈ చైతన్యం చాలా స్పష్టంగా వచ్చింది. మట్టి విగ్రహాలతోనే పూజ చేసుకుందామని తల్లిదండ్రులకు కూడా నచ్చజెబుతున్నారు. ఇది అభినందనీయమైన మార్పు.

నయా ట్రెండ్..

నవరాత్రుల నిర్వహణతో ఒక వర్గం ప్రజలను మరింత ఆకట్టుకునేలా చేస్తున్నారు. పూజలు, అభిషేకాలు, హోమాలు, అర్చనలు అంటూ రకరకాల పేర్లతో పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. తెల్లవార్లూ జాగారం,

రాత్రంతా నృత్యాలు, నాటకాలు.. ఇదే ఇప్పుడు దేశంలో నడుస్తున్న నయా ట్రెండ్. సాధారణ జీవనానికి ఇబ్బందికలిగేలా పెద్ద పెద్ద పందిళ్లు వేయడం డాబు చూపించుకోవడంలా మారిపోయింది. ఇక నిమజ్జనం రోజున చేసే హడావిడి అంతా ఇంతా కాదు. 'దేవుని ఉత్సవమా? డిజే డ్యాన్స్ షోనా?' అన్నట్లు ఆ రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

పోటీలు, పోలికలూ వద్దు

పండుగ పేరుతో ఎక్కువ హంగామా, అధిక వ్యయం చేయడం తగదని పెద్ద తరం వారు నేటి యువతకు బోధిస్తున్నారు. "ప్రకృతిలో సహజంగా దొరికే ఆకులు, పూలు, కాయలతో కూడా పందిరిని అలంకరించుకోవచ్చు. నవరాత్రుళ్ల తరువాత ఎండిపోయిన వాటన్నింటితో ఎకోఫ్రెండ్లీ వస్తువులు తయారు చేసుకోవచ్చు. అన్న సంతర్పణల పేరుతో పోటీలు వద్దు. నిమజ్జనం పేరుతో పంతాలకు పోవద్దు. వీధుల్లో వెలిసిన చిన్నాపెద్దా పందిళ్లన్నీ ఏకమై ఊరంతా భోజనాలు పెట్టాలి. లడ్డూ వేలం దర్జాకి, డాబు చూపించడానికి కాదు. గతంలో ఇలాంటి వేలంపాటలు లేవు." అని వారు చెబుతున్నారు.

ఏ పండగ అయినా మనుషులను కలగలిపే సందడిగా ఉండాలి. ఒక వీధికి మరొక వీధి పోటీ కాదు. ఒక మండపానికి మరొక మండపంతో పోలిక అక్కర్లేదు. పండుగ పేరుతో ప్రజల్లో నెలకొన్న ఐక్యమత్యాన్ని చెదరగొట్టే ప్రయత్నాలు ఎవరు చేసినా, యువతీ యువకులు నివారించాలి. పండుగ అంటే ఒక చైతన్యం.. ఎన్నో ఆలోచనల కదలిక.. ఆ ఆలోచనలన్నీ మంచి మార్గంలో నడిచినప్పుడే పండుగకు పరమార్థం.

అల్లు అర్జున్ సినిమాకు హాలీవుడ్ గ్రాఫిక్స్

అల్లు అర్జున్ కథానాయకుడిగా తమిళ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న సినిమా 'ఎఎ22ఎక్స్ఎ6' షూటింగ్ ముంబైలో జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్‌ను హాలీవుడ్‌కి చెందిన స్పెక్ట్రల్ మోషన్ సంస్థ అందిస్తోంది. పలువురు సీనియర్ సాంకేతిక నిపుణులు, 'కనెక్ట్ మాబ్ సీన్' మార్కెటింగ్ సంస్థ కూడా పనిచేస్తోంది. ఈ ఏజెన్సీకి చెందిన ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ క్రియేటివ్ కంటెంట్ 'అలెగ్జాండ్రా ఈ. విస్కోంటి' ఇప్పటికే ముంబై వచ్చి అల్లు అర్జున్, అట్లీని కలుసుకుని వెళ్లారు. అవతార్, డ్యూన్, ఫాస్ట్ ఫ్యూరిఎస్, జురాసిక్ వరల్డ్, బార్బీ వంటి దిగ్గజ చిత్రాల కోసం ఆమె పనిచేశారు.

'బాహుబలి ది ఎపిక్' టీజర్ వచ్చేసింది

'బాహుబలి' విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి. బాహుబలి ది బిగినింగ్, బాహుబలి-2 రెండు భాగాలను కలిపి 'బాహుబలి ది ఎపిక్' పేరుతో విడుదల చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా డైరెక్టర్ రాజమౌళి టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం ఈ ఏడాది అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. త్వరలోనే ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రారంభించనున్నామని నిర్మాతలు తెలిపారు. ప్రభాస్; అనుష్క, రానా, రాజమౌళి సైతం ప్రమోషన్లలో పాల్గొననున్నట్లుగా సమాచారం.

రజనీతో నాగ్ అశ్విన్ సినిమా



మహానటి, కల్కి 2898 ఏడీ తదితర విజయవంతమైన చిత్రాలను నిర్మించిన నాగ్ అశ్విన్ మరో కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబోతున్నారు 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్ కూడా రానుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర చిత్రాలతో బిజీగా ఉండడంతో ఇది ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ఈలోగా బాలీవుడ్ నటి ఆలియాభట్‌తో మహిళా ప్రధాన ఇతివృత్తంతో చిత్రాన్ని తెరకెక్కించే ప్రయత్నంలో నాగ్ అశ్విన్ ఉన్నారు. రజనీకాంత్‌తో కొత్త ప్రాజెక్టు కోసం కూడా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ఆయన్ను కలిసి కథను కూడా వివరించగా, అంగీకరించి పూర్తి స్క్రిప్ట్‌తో రావాల్సిందిగా సూచించారని సమాచారం.

'గర్ల్ ఫ్రెండ్'లో మెలోడీ సాంగ్ రిలీజ్

రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'గర్ల్ ఫ్రెండ్'. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేమ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో 'దసరా' ఫేమ్ దీక్షిత్‌శెట్టి-రష్మిక సరసన నటిస్తున్నారు. గతంలో మొదటి పాట విడుదల చేయగా ట్రెండింగ్‌లో ఉంది. మరో మెలోడీ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.

మానవత్వవు విలువలే ముఖ్యం...

'చరాచర జగత్తులో మిగతా జీవుల కంటే మనిషి జీవితమే ఉన్నతమైంది. సమాజంలో మనుషులతోపాటుగా జంతుజీవులూ ఉంటాయి. వాటికి లేని బేధాలు మనకెందుకు. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎవ్వరికి వారు విభజించుకుంటూ పోతే దీనికి అంతం ఎక్కడుంటుంది? కులం కూడు పెట్టదు. మతం మనిషిని కృంగదీస్తుంది. అదే మానవత్వంతో ఉంటే సమాజంలోని అందరూ ఐక్యంగా ఎంతో సుఖ సంతోషాలతో ఉంటారు. ఇలాంటి ఇతివృత్తంతోనే సాగిన సినిమా 'చౌదరి గారి అమ్మాయి'. అహంకారంతో ఉన్న ఓ యువతి ఇతరుల పట్ల చూపే ద్వేషభావంతో వారు పడే ఇబ్బందులు, బాధలు, కష్టనష్టాలు. ఆమెలో మార్పునకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎలా కృషిచేశారనేది చాలా చక్కగా పట్టి చూపించాం' అని దర్శకుడు సిద్ధు వర్మ కాకాని తెలిపారు. కథానాయకుడు వినయ్ తేజ్, కథానాయికగా రిషిత తొలి పరిచయంగా తెరకెక్కుతున్న సినిమా 'చౌదరి గారి అమ్మాయి'. ఎడ్‌కాన్ ఫ్లస్ సంస్థ దీనిని నిర్మిస్తోంది. జి.కొండూరు మండలం వెలగలేరులో మంగళవారం జరిగిన చిత్రీకరణలతో సినిమా షూటింగ్ పూర్తయ్యింది. చౌదరి పాత్రలో వీరంకి వెంకట నరసింహారావు, ఆయన కుమారుడుగా రంగనాయకులు పోలుదాసు నటించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఆదిత్య ప్రదీప్, డిఒపి మహేష్‌రెడ్డి వ్యవహరించారు. సినిమాలో నటించిన క్యారెక్టర్ ఆర్టిస్టులంతా పాల్గొన్నారు.

సిఫ్ట్ కౌర్‌కు స్వర్ణం

- ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్



షైమ్‌కెంట్(కజకిస్తాన్): ఆసియా షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు మరో స్వర్ణ పతకం లభించింది. మంగళ వారం జరిగిన మహిళల 50మీ. రైఫిల్-3 పొజిషన్‌లో సిఫ్ట్ కౌర్ శర్మ బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే ఆషి చౌక్సే, అంజుమ్ మౌద్గిల్‌తో కలిసి టీమ్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోవడంలోనూ సిఫ్ట్ కౌర్ కీలకపాత్ర పోషించింది. వ్యక్తిగత విభాగంలో కౌర్ 459.2పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. చైనాకు చెందిన యుజీ యాంగ్ 458.8పాయింట్ల తో రెండోస్థానానికే పరిమితమై రజత పతకం గెలుచుకుంది. ఫైనల్ 2 షాట్స్‌కు ముందు సిఫ్ట్ కౌర్ 0.3పాయింట్లు సా్రమా యాంగ్ కంటే వెనుకబడి ఉంది. కానీ చివరి రెండు రౌండ్‌లలో 9.6, 10.0స్కోర్‌తో అగ్రస్థానంలోకి దూసు కొచ్చింది. మరోవైపు యాంగ్ చివరి షాట్‌కు ముందు 8.7పాయింట్లకే పరిమితం కాగా.. చివరి రౌండ్‌లో రాణించి 10.2పాయింట్లు సాధించినా.. సిఫ్ట్ కౌర్ 0.4పాయింట్ల ఆధిక్యతలో నిలిచి స్వర్ణ పతకాన్ని ఎగరేసుకుపోయింది. జపాన్‌కు చెందిన మిసాకి నోబాటా 448.2పాయింట్లతో కాంస్య పతకాన్ని సాధించింది. ఫైనల్‌కు చేరిన మరో భారత షూటర్ ఆషీ చౌక్సే 402.8పాయింట్లతో 7వ స్థానానికే పరిమితమైంది. టీమ్ విభాగంలో సిఫ్ట్, ఆషి, అంజుమ్‌లతో కూడిన 1753పాయింట్ల తో అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం చేజిక్కించుకోగా.. జపాన్ (1750పాయింట్లు), కొరియా(1745పాయింట్లు) రజత, కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాయి. దీంతో 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 50కు చేరింది. ఇందులో ఏకంగా 29 స్వర్ణ పతకాలు ఉండడం విశేషం.

సాదియాకు కాంస్యం

ప్రపంచ జూనియర్ పవర్ లిఫ్టింగ్

ప్రజాశక్తి – మంగళగిరి (గుంటూరు జిల్లా)

కోస్టారికా రాజధాని శాన్‌జోస్‌లో జరిగిన ప్రపంచ జూనియర్ పవర్ లిఫ్టింగ్ 57 కేజీల విభాగంలో భారతదేశం తరపున గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ మహిళా పవర్ లిఫ్టర్ షేక్ సాదియా ఆల్మస్ కాంస్య పతకం సాధించారు. ఈ విషయాన్ని మంగళవారం గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని మీడియాకు తెలిపారు. షేక్ సాదియా అల్మాస్‌కు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ సాదియా అల్మాస్‌కు మంత్రి లోకేష్ అండగా నిలిచారు.

ఆండ్రీవా, కసట్కినా శుభారంభం

- స్వీటోలినా ఔట్..
- యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

ఆండ్రీవా

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో 5వ సీడ్, రష్యాకు చెందిన ఆండ్రీవా, 15వ సీడ్, ఆస్ట్రేలియాకు చెందిన కసట్కినా శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో ఆండ్రీవా 6-0, 6-1తో వరుససెట్లలో ఎ. పార్క్స(అమెరికా)ను, కసట్కినా 7-5, 6-1తో రొమేనియాకు చెందిన రూస్‌ను ఓడించారు. ఇక 12వ సీడ్, ఉక్రెయిన్‌కు చెందిన స్వీటోలినా 2-6, 4-6తో అనూహ్యంగా తొలిరౌండ్‌లోనే ఓటమిపాలైంది. మరో పోటీలో 11వ సీడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన ముఛోవా 6-3, 2-6, 6-1తో వీనస్ విలియమ్స్‌ను ఓడించింది. ఈ టోర్నీలో వీనస్ విలియమ్స్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో ప్రవేశించిన సంగతి తెలిసిందే. ఇక అన్‌సీడెడ్ సక్కారి(గ్రీక్) 6-3, 6-2తో టి.మారియా(జర్మనీ)ని చిత్తుచేసింది.

పురుషుల సింగిల్స్‌లో సీడెడ్ల ముందంజ..

పురుషుల సింగిల్స్‌లో సీడెడ్ ఆటగాళ్లు అల్కరాజ్, రుబ్లేవ్, ఖచనోవ్ రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో అల్కరాజ్ 6-2, 7-5, 6-4తో ఆర్. ఒపెల్కా(అమెరికా)ను చిత్తు చేయగా.. 15వ సీడ్ రుబ్లేవ్(రష్యా) 6-4, 6-4, 6-4తో డినో ఫిజ్మిక్(క్రొయేషియా)ను ఓడించాడు. ఇక 9వ సీడ్ ఖచనోవ్ 6-7(5-7), 6-3, 7-5, 6-1తో నిషేష్ బసవరెడ్డి(అమెరికా)ను ఓడించాడు. ఇక 17వ సీడ్ టియాఫో(అమెరికా), 11వ సీడ్, హెచ్ రూనే (డెన్మార్క్) ప్రత్యర్థులను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరారు.

पावरग्रिड POWERGRID

పవర్‌గ్రిడ్ గ్రోత్ స్టోరీలో చేరండి

పవర్‌గ్రిడ్ కామన్ ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయీ (ఎఫ్‌టిఇ) వ్రాత పరీక్ష-2025 కాంట్రాక్ట్ ప్రాతిపదికన అనుభవజ్ఞులైన వ్యక్తుల నియామకం

భారత ప్రభుత్వం, విద్యుత్ మంత్రిత్వ శాఖపరిధిలోని ప్రముఖ మహారత్న PSU అయిన పవర్‌గ్రిడ్, దిగువ సూచించిన వివరాల ప్రకారం పవర్‌గ్రిడ్ కామన్ పిటిఇ వ్రాత పరీక్ష-2025 ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయడానికి ఆసక్తిగల నిపుణుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది:

పోస్టు(ల) పేరు	ఖాళీల తాత్కాలిక సంఖ్య #	ఎంపిక ప్రక్రియ
ఫీల్డ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్)	532	పవర్‌గ్రిడ్ కామన్ పిటిఇ వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ
ఫీల్డ్ ఇంజనీర్ (సివిల్)	198	
ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్)	535	పవర్‌గ్రిడ్ కామన్ పిటిఇ వ్రాత పరీక్ష మాత్రమే
ఫీల్డ్ సూపర్‌వైజర్ (సివిల్)	193	
ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్)	85	

* పవర్‌గ్రిడ్ యొక్క వివిధ ప్రాంతాలు/ప్రాజెక్ట్‌లలో కొనసాగుతున్న అలాగే ఊహించిన ప్రాజెక్టుల కోసం.
# ఖాళీలు అవసరాన్ని బట్టి మారవచ్చు.
పైన పేర్కొన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తిగల అభ్యర్థులు మా వెబ్‌సైట్ {https://www.powergrid.in} లో అందుబాటులో ఉన్న వివరణాత్మక ప్రకటనను పరిశీలించాలని సూచించారు (కెరీర్ విభాగం – ఉద్యోగ అవకాశాలు – ఖాళీలు – అఖిల భారత ప్రాతిపదికన ఎగ్జిక్యూటివ్ పోస్టులు– "ఫీల్డ్ ఇంజనీర్/ ఫీల్డ్ సూపర్‌వైజర్ పోస్టుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన అనుభవజ్ఞులైన సిబ్బంది నియామకం").

దరఖాస్తు సమర్పణ ప్రారంభ తేదీ	27.08.2025
దరఖాస్తు సమర్పణ చివరి తేదీ	17.09.2025

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
కార్పొరేట్ ఆఫీసు: 'సౌదామిని', ప్లాట్ నెం.2, సెక్టార్-29, గుర్గావ్, హర్యానా-122001
రిజిస్టర్డ్ ఆఫీసు: బి-9, కుతాబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సారాయ్, న్యూఢిల్లీ-110016
CIN : L40101DL1989GOI038121 | www.powergrid.in
మమ్మల్ని అనుసరించండి: 'మహారత్న' పిఎస్‌యు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68